తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 12 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT GUNTUR Ph: 8860086167.



శుక్రవారం విశాఖలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రిలయెన్స్ ప్రతినిధి

# ఎపిలో భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

## సిఎం చంద్రబాబుతో భేటీలో కీలక నిర్ణయం

విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. విశాఖ నగరంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రిలయెన్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావు ముఖ్యమంత్రితో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా 1 గిగావాట్ సామర్ధ్యంతో ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన జిపియులు, టిపియులు, ఎఐ ప్రాసెసర్‌లతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఈ సెంటర్ పనిచేస్తుంది. ఈ రెండు కేంద్రాలతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ అవతరించనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేకంగా 6 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయెన్స్ నిర్మించనుంది. దీంతో పాటు కర్నూలులో 170 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యాలతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంపై నమ్మకంతో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన రిలయెన్స్ అధినేత ముఖేశ్ అంబానీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

>> ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఎపిని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామీ ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదం అని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నా అని ఏపీ గవర్నర్ అన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఈ ప్రారంభోత్సవ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైందే. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్ధికంగా బలోపేతం అవుతుంది. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుంది. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నాం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నాం. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి భారతీయ భావన వసుధైక కుటుంబం అనే విషయాన్ని నిరూపించాం. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని మేం కోరుకుంటున్నాం. బీహార్ ఎన్నికల ఫలితాలు కూడా వచ్చాయి. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నా అని కేంద్ర మంత్రి పీయూష్ అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి వారు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని అన్నారు. గత కొన్ని నెలలుగా ఎపిలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని వివరించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని, ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఎపికి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇక మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను, కంపెనీలను చేరువ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని చెప్పారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ నమ్మకమైన భాగస్వామిగా ఉంటుందన్నారు. అగ్రికల్చర్ నుంచి ఏరో స్పేస్ వరకూ వివిధ రంగాల్లో పెట్టుబడులు, యూనిట్లు ఎపికి వస్తున్నాయని పెమ్మసాని చెప్పారు.

# పరిశ్రమలకు వేగంగా అనుమతులు

>> నగరం. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేవలం 17 నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. 20 లక్ష ఉద్యోగాలు కూడా దక్కుతాయి. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీపనిచేస్తుంది. వచ్చే పదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం మాకుంది. ప్రధాని మోదీపై ప్రజలు పూర్తిస్థాయిలో నమ్మకం ఉంచారు. బీహార్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. అందుకే ఎన్డీఏకు మళ్లీ అవకాశం ఇచ్చారు అని ముఖ్యమంత్రి

# రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం

>>వేస్తుందో, ప్రభుత్వాలు కూడా అంతే వేగంతో స్పందించాలని వారు కోరుకుంటున్నారు. భూమి కేటాయింపులు దగ్గరనుంచి అనుమతులు, ఆమోదాలు, ప్రోత్సహకాలు ఇవన్నీ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యేలోగా మంజూరు చేయాలి. మూడో కారణం.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వ్యాపారాన్ని విజయవంతం చేయడంతో పాటు అవసరమైన సంస్కరణలు, విధాన మార్పులను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిదుతామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

# విశాఖలో 21న శాసనసభ కమిటీ సమావేశం

**విజయవాడ, నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సమగ్ర భూసర్వే తదితరంశాలపై వచ్చిన పిటిషన్లపై శాసనసభ కమిటీ సమావేశం ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు విశాఖ పట్నంలో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కమిటీకి సమర్పించిన సమగ్ర భూసర్వే పిటిషన్‌పై చర్చ జరుగనుందని ఆయన తెలిపారు. సమగ్ర భూసర్వే గతంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు గత నెలల్లో జరిగిన శాసనసభా సమావేశంలోను ఆరోపించారు. ఆయా అంశాలపై ఫిర్యాదులను శాసనసభా కమిటీకి పిటిషన్ రూపంలో అందించాలని ఏపీ శాసనసభా స్పీకరు అయ్యన్న పాత్రుడు ఆదేశించారు. ఈ దశలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ పిటిషన్ దాఖలు చేసారు. దీంతో పాటు భూసర్వే అంశాలపై శాసనసభా కమిటీ చర్చ జరుపుతుంది. పలు ఇతరంశాలపైన విచారణ నిర్వహిస్తుంది.

**17న హౌస్ కమిటీ సమావేశం:** ఆప్కాబ్, డీసీసీబీ, పీఏసీఎస్ లో 2019-2024 మధ్య చోటు చేసుకున్నట్టుగా ఆరోపించబడుతున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తు చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక హౌస్ కమిటీ సమావేశం ఈ నెల 17 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటలకు వెలగపూడి అసెంబ్లీ భవనాల కమిటీ హాల్-1 లో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు.

# కీలక అధికారి అనుమానాస్పద మృతి

>> లకు వివరించారు. పెద్దఎత్తున పోలీ సులు మొహరించి జాగిలాలు, క్లూస్ టీమ్‌లతో సంఘటనా స్థలాన్ని జల్లెడపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిం చిన పరకామణి చోరీ కేసులో మృతుడు సతీష్ కీలక అధికారి కావ డంతో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించారు. సతీష్ మృతదేహం కింద పడిన చోట నుంచి 200అడుగుల దూరంలో పడిపోవడం, ప్రయాణీకులు ఎవ రూ చైను లాగి రైలు ఆపకపోవడం పట్ల కుటుంబ సభ్యులు అను మానాలు వ్యక్తం చేశారు. ప్రధాన కేసులో కీలక అధికారిగా ఉం డటంతో సతీష్‌కుమార్ మృతి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తుచేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

**ప్రయాణం..మరణం మధ్యలో ఏమి జరిగిందోనని విచారిస్తున్నాం: శ్రీనివాసులు ఆచారి, రైల్వే డీఎస్పీ, గుంతకల్లు:** తిరుపతిలో నేడు జరగనున్న సీఐడీ విచారణకు హాజరవడానికి గుంతకల్లులో టికెట్ తీసుకొని రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసిన సతీష్‌కుమార్ మధ్యలో మరణించడం వెనుక ఏమి జరిగిందోననే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. పలువిషయాలు విచారణలోనే ఉన్నాయి. పూర్తి విచారణ తర్వాత అన్ని విషయాలు నిర్ధారించుకొని వెల్లడిస్తాం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తాం. దర్యాప్తు కొనసాగుతున్నందున కూలంకుషంగా విచారించిన తర్వాతనే పూర్తి వివరాలు వెల్లడిస్తాం.

**ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యగానే భావిస్తున్నాం: హరి, ఎస్పై సోదరుడు, ప్యాపిలి:**

ఇలాంటి దారు ణమైన పరిస్థితి మా సోదరునికి ఎదురవు తుందని ఊహించలేదు. ఇలాంటి పరిస్థితి నిజాయితీగా పనిచేసే ఏ అధికారికి కూడా రాకూ డదు. మా ఏ అధికారి సమాచారం ఇవ్వలేదు. మీడియా ద్వారానే తెలుసుకుని ఇక్కడికి వచ్చాం. ఇది ఉద్దేవపూర్వకంగా చేసిన హత్యగానే మేము భావిస్తున్నాం. ఎవరికి ఎలాంటి హాని చేయని, చాలా వరకు సర్దుబాటు మనస్తత్వం ఉన్న వ్యక్తి మా సోదరుడు. పరకామణి చోరీ కేసుకు సంబంధించి అప్పట్లో అధికారులు ఒత్తిడి తెచ్చి లోక్‌అదాలత్‌లో రాజీచేయించి మా సోదరున్ని బలి తీసుకున్నారు. ఆ తర్వాత ఏ అధికారి కూడా మా సోదరుని పరిస్థితిని పట్టించుకోలేదు. పూర్తి విచారణ చేపట్టి మా సోదరునికి న్యాయం చేయాలి. మా సోదరుడు ఆత్మహత్య చేసుకునేం త పిరికివాడు కాదు. పోలీసులకే రక్షణ కరవైతే ఎలా..?

# సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?

**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా సమర్పించుకున్న కోట్ల రూపాయలు విలువైన విదేశీకరెన్సీని తిరుమల పరకామణి నుండి చోరీ చేసిన కేసు విచారణ వేగంగా జరుగుతున్న సమయంలో ఫిర్యాదిదారుడు ,మాజీ ఏవీఎస్ఓ వై.సతీశ్‌కుమార్ మృతి వెనుక అన్నీ అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. కీలక వ్యక్తిగా వున్న పోలీస్ అధికారి అనుమానాస్పదంగా అనంతపురంజిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వేట్రాక్ పక్కన విగతజీవిగా మారడం టిటిడిలో కలకలం రేపుతోంది. సతీశ్‌కుమార్ మృతి పెద్దలపాపపు ఆటలో ఓ ఘట్టంగా అభివర్ణిస్తున్నారు. ఏఆర్ పోలీసువిభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం గుత్తి ప్రభుత్వ రైల్వేపోలీస్‌శాఖలో (జీఆర్‌పి)సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. పరకామణి చోరీ కేసును హైకోర్టు ఆదేశాల మేరకు సిఐడి బృందం తిరుపతిలో విచారణ సాగిస్తోంది. తొలివిడతగా ఈనెల 6వతేదీ సతీశ్‌కుమార్ విచారణకు హాజరై చోరీ కేసుకు సంబంధించి, తదనంతరం లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చుకున్న పరిణామాలు వరకు విషయాలు వెల్లడించారు. దర్యాప్తు కీలకదశలో భాగంగా శుక్రవారం విచారణకు గుత్తినుండి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా ఆయన అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై ఇప్పటికే ఆయన కుటుంబసభ్యులు, బంధువులు కూడా హత్యచేశారనే ఆరోపణలు అనంతపురం జిల్లా పోలీసుఅధికారులకు వెల్లడించారు. దీనివెనుక కుట్ర ఉందనేది తెలిపారు. ఈ నేపధ్యంలో సతీశ్‌కుమార్ మృతితో పరకామణి చోరీ కేసు ఏ మలుపుతిరుగుతుందోననేది టిటిడిలో మరింత ఉత్కంఠరేపుతోంది.

**కీలక ఫిర్యాదిదారుడు మృతి వెనుక కుట్రేనా!?:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో రవికుమార్ అమెరికన్ డాలర్లను 920చోరీ చేశాడు. ఆ సమయంలో పరకామణి భవనంలో విదుల్లో ఉన్న విజిలెన్స్ విభాగం ఏవీఎస్ఓ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరా పుటేజీ ఆధారంగా అక్కడికక్కడే పట్టుకుని తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులతో వదలిపెట్టారు. ఈ కేసు ఆ తరువాత న్యాయస్థానం వరకు చేరింది. రెండునెలలకు అనూహ్యంగా లోక్‌అదాలత్‌లో ఈ కేసును సతీశ్‌కుమార్ రాజీచేసుకున్నాడు. అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరురాజకీయనాయకులు, టిటిడి ఉన్నతాధికారుల నుండి ,అప్పటి సివిఎస్ఓ నుండి వచ్చిన ఒత్తిడితోనే ఆయన రాజీచేసుకున్నారనేది ప్రధాన ఆరోపణలు. రవికుమార్ కూడగట్టిన ఆస్తులను 14కోట్లవిలువైనవి శ్రీవారికి కానుకగా సమర్పించడం వరకు జరిగిపోయింది. బహిరంగ మార్కెట్లో 80కోట్లు రూపాయలు విలువచేసేవని సిఐడి సమాచారం. రాజీ జరగడంతో భక్తుల కానుకలు, దేవుని సొమ్మును వాటాలుగా పంచుకున్నారనే ప్రధాన ఆరోపణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణకు రావడంతో సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ నృత్వంలోని బృందం తిరుపతిలోనే ఉంటూ దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణ ప్రస్తుతం కీలక దశకు చేరుకుంటున్న సమయంలో రెండవ విడత విచారణకు కేసులో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సతీశ్‌కుమార్ రైల్లో వస్తుండగా రైల్వేట్రాక్ పక్కన మృతదేహంగా మారడం వెనుక కుట్ర కోణం ఉండవచ్చనేది టిటిడి వర్గాల్లోనూ పోలీస్‌శాఖలోనూ, ప్రజాసంఘాలు అనుమానిస్తున్నారు. ఈఘటనతో పరకామణి కేసులో ఇక టిటిడి మాజీ సివిఎస్ఓ, విజిఒ, ఇద్దరు సిఐలు, ఎస్ఐ కీలకంగా మిగిలారు. మరీ పరకామణి చోరీ కేసులో పెద్ద ట్విస్ట్ నెలకోనడంతో ఇప్పుడు నిందితుడు రవికుమార్‌తోబాటు విచారణ ఎదుర్కొంటున్న సిఐలకు భద్రత కల్పించాల్సి న అవసరం ఉందనేది టిటిడిలో వ్యక్తమవుతోంది. మరీ ఆయన మృతి వెనుక కుట్ర దాగివుందనేది అన్ని వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## వారం - వర్జ్యం

15-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ఏకాదశి రా.2.39
ఉత్తరఫల్గుణి రా.11.36, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.8.59-10.41
దు.ఉ.6.12-7.45
శుభసమయం : ఉ.11.00-11.45
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ముహూర్తమునకు పోయి అనుకూలించని పనులు చేయవలసి రావడం అయిష్టతను కలిగిస్తుంది.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మిథునం:** కోర్టు సమస్యలు పరిష్కార మవుతాయి. భూ వివాదాలు పరిష్కరించు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి.

**కర్కాటకం:** కీలక నిర్ణయాలలో సొంత నిర్ణయాలు అన్ని విధాలా శ్రేయస్కరం. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు వివాదాలకు దారితీస్తాయి. జాగ్రత్త వహించండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపార విస్తరణకు నూతన ఒప్పందాలు సమకూర్చుకుంటారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. అందరిని మాటలతో ఆకట్టు కొని ముందుకు సాగుతారు.

**మకరం:** పాత బాకీలు వసూలవుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్య కరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**మీనం :** సంగీత కళాకారులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బీహార్‌లో ఎన్డీయె ప్రభంజనం

>> విజయావకాశాలను మరింత మెరుగుపరిచింది. చిరాగ్ పాశ్వాన్ పాటించిన సక్సెస్ మంత్ర సత్ఫలితాలినిచ్చింది. 29 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఎల్‌జెపిఆర్‌వి 19 సీట్లు కైవసం చేసుకుంది. 2020లో ఒంటరిగా 137 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఒకే ఒక స్థానంలో గెలుపొందగా, నేడు 19 సీట్లు విజయం సాధించడం విశేషం. అలాగే జెడియు అభ్యర్థులు విజయం సాధించడంలో ఎల్‌జెపి క్రియాశీల పాత్ర పోషించింది. ఇదంతా మోడీ-చిరాగ్ సక్సెస్ మంత్ర అని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. మొత్తంగా ఎన్‌డిఏ కూటమి 202 స్థానాల్లో విజయం సాధించింది. బిజెపి 90, జెడియు 84, ఎల్‌జెపిఆర్‌వి 19, హెచ్ఏఎం(ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. ఇక ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ 34 స్థానాలతోనే సరిపెట్టుకుంది. ఆర్‌జెడి 25 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 6 స్థానాలతో సరిపెట్టుకుంది. సిపిఐ(ఎంఎల్) (ఎల్) 2, సిపిఐ(ఎం) 1 సీటు గెలుపొందింది. ఎంఐఎం 5 స్థానాల్లో, బిఎస్‌పి 1, ఐఐపి 1 సీటు విజయం సాధించాయి. పార్టీల వారీగా ఓట్ల శాతం పరిశీలిస్తే, బిజెపి, జెడియు కంటే ఆర్‌జెడికి అత్యధికంగా 22.89 శాతం ఓట్లు పడ్డాయి. ఆ తర్వాత బిజెపికి 20.16శాతం, జెడియు 19.23శాతం, కాంగ్రెస్ 8.76శాతం, ఎల్‌జెపిఆర్‌వి 5.02శాతం ఓట్లు లభించాయి. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సొంతంగా జన్ సురాజ్ పార్టీని పెట్టి 239 స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టివిస్తృతంగా ప్రచారం చేసినా ఎలాంటి ప్రభావం చూపించలేకపోయాడు. ఒక్కచోట కూడా ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్ సాధించలేకపోయారు. మొత్తంగా 2శాతం ఓట్లను మాత్రమే ఆ పార్టీ పొందగల్గింది.

# త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'

>> టవల్స్ (2)నాప్కిన్లు(6), సబ్బులు(2)సబ్బుపెట్టె, పౌడర్, ఆయిల్, షాంపూ బొమ్మఉంటాయి. బలింగ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే మయంలో కిట్ ఇస్తారు. టిడిపి ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కొన్నాళ్ళు అమలు చేసింది, అయితే కోవిడ్ అనంతరం ఈ పథకాన్ని ఆపేసింది. కూటమి ప్రభుత్వంఅధికారం లోకి వచ్చాక 'ఎన్టీఆర్ బేబీకిట్' పేరుతో పథకాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించింది.



శుక్రవారం న్యూఢిల్లీలోని నెహ్రూ సమాధి వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా

# మరో తుఫాన్!

>> మొంథా తుఫాను కోస్తా జిల్లాల్లో 350 మి.మీ. వర్షాలు కురిశాయి. 90-100 కి.మీ. వేగంతో గాలులు వీయడంతో భారీ నష్టం జరిగింది. ఐఎమ్‌డీ హైదరాబాద్, చెన్నై కేంద్రాల నుంచి జారీ చేసిన తాజా అలర్ట్ ప్రకారం, బంగాళాఖాతం మధ్య భాగంలో 19 లేదా 20వ తేదీన అల్పపీడనం ఏర్పడనుంది. ఇది త్వరలో డిప్రెషన్‌గా మారి, తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. 25వ తేదీన కోస్తా ఆంధ్రప్రదేశ్ తీరం దాటే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొదట్లో 4050 కి.మీ. వేగంతో గాలులు, తర్వాత 80100 కి.మీ. వేగానికి పెరిగే అవకాశంని ఉందని చెబుతున్నారు. కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు కోస్తా ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# పోలీసుల అదుపులో లిక్కరు స్కామ్ నిందితుడు చొక్రా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులు ముంబాయిలో లిక్కరు స్కామ్‌లో కీలక నిందితులల్లో ఒకరిగా ఉన్న అనిల్ చొక్రాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కరు స్కామ్‌లో ఎంపీ మిథున్‌రెడ్డితో సహా పలువురు వైసిపి నేతలు నిందితులుగా ఉన్నారు. వీరిలో కొందరు రిమాండ్‌లో ఉండగా, మరి కొందరు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న అనిల్ చొక్రా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో చొక్రా ముం బాయిలో ఉన్నట్లు గుర్తించి ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన విజయవాడకు తీసుకుని వచ్చి. విచారణ అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉందంటున్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

## రూ.20 కోట్లతో 19 ఆలయాల అభివృద్ధి: డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఠాపురం నియోజకవర్గం పరిధిలో శక్తిపీఠం శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీకుక్కుటేశ్వర స్వామి ఆలయాలు, శ్రీపాద శ్రీ వల్లభ పీఠం కొలువై ఉన్నాయి. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికను వేగంగా ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రఖ్యాత ఆలయాలతోపాటు నియోజకవర్గంలో జీర్ణావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామనీ, వాటికి పునరుజ్జీవం కల్పించే పనులుకు అవసరమైన నిధులు దేవాదాయ శాఖ సమకూరుస్తుందని తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు. కార్తీక మాసంలో ఆలయాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చివరి కార్తీక సోమవారం సందర్భంగాను, కార్తీక మాసం ముగిసే రోజునా ఆలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చనీ, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. దేవాదాయ శాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రధాన ఆలయాలు అయిన శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీ వల్లభస్వామి ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, మ్యాచింగ్ గ్రాంట్ తో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. మహిళా భక్తులకు దర్శనాలు, పూజల దగ్గర ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అందులో భాగంగా దేవాలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజంలో భాగంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చర్చించి పిఠాపురం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి నిధులు కోరాము. ప్రధాన ఆలయాలతో పాటు మొత్తం 19 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ శక్తి పీఠం శ్రీ పురూహూతికా అమ్మవారి ఆలయం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేస్తున్నాం.

**మండపాల నిర్మాణం... కోనేరు మరమ్మతులు**

శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు రూ.6 కోట్లు వెచ్చించి పిండ ప్రదాన మండపం, అన్నదాన మండప నిర్మాణంతోపాటు కోనేరు మరమ్మతులు చేపట్టేందుకు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇప్పటికే నిధులు మంజూరు చేసేందుకు దేవాదాయ శాఖ ఆమోదం లభించింది. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ తో మంజూరు అయ్యింది. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి అయిన శ్రీ పురూహూతికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయిస్తున్నాం. పిఠాపురం శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం అభివృద్ధికి రూ.60 లక్షలు, శ్రీ జై గణేష్ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.65 లక్షలు, చిత్రాడలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70 లక్షలు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అంగీకరించింది. వీటితోపాటు జీర్ణావస్థకు చేరిన పలు ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చింది. పిఠాపురం మండలం నవ ఖండ్రవాడలోని శ్రీ నక్కల్లమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ రామాలయం, గొల్లప్రోలు శ్రీ సిరితల్లి ఆలయం, తాటిపర్తిలోని శ్రీ మార్కండేయసహిత భద్రావతి భావనరుషి స్వామి వారి ఆలయాలను పవన్ కళ్యాణ్ చొరవతో ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు దేవాదాయ శాఖ అంగీకారం తెలిపింది. సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలిచే ఆలయాల పరరక్షణ అందరి బాధ్యత. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం" అన్నారు.

# ప్రపంచదేశాల్లో తీవ్రతరం అవుతున్న ఉగ్రవాదం

## గ్లోబల్ గార్డియన్ టెర్రర్ సూచీ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం పెను సవాల్‌గా మారిందని, ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాలు దీని తీవ్రతతో సతమతమవుతున్నాయని గ్లోబల్ గార్డియన్ టెర్రర్ ఇండెక్స్ 2026 నివేదిక స్పష్టం చేసింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఉగ్రవాదంతో అత్యంత తీవ్రంగా ప్రభావితమైన దేశాల జాబితాలో భారత్‌ను కూడా చేర్చింది. ఈ నివేదికవివరాల్లోకి వెళితే ఆఫ్రికాలోని సుడాన్, మాలి, సోమాలియా, కాంగో వంటి దేశాలతో పాటు ఆసియాలో సిరియా, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ వంటి దేశాలు ఉగ్రవాద కోరల్లో చిక్కుకున్నాయి. అత్యంత తీవ్ర కేటగిరీలో నైజీరియా, మయన్మార్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్ ఉండటం గమనార్హం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 12 వెల: 6.50

అభివృద్ధి, సంక్షేమానికి సిఎం చంద్రబాబు రోల్ మోడల్

రాష్ట్ర ప్రగతిపై చంద్రబాబు పూర్తి ఫోకస్

సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ఏపిలో పుట్టిన ప్రతిబిడ్డ అదృష్టవంతుడే: కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్



శుక్రవారం విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పియూష్ గోయెల్, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు

## ఏపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని, పెట్టుబడులు రావాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 30 సిఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు చేరుకున్న ఉప రాష్ట్రపతికి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అలాగే ఆంధ్రా యూనివర్శిటీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప రాష్ట్రపతిని అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈవిందులో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్ మంత్రులు నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణంలోని ప్లీనరీ హాల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ సభలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 'ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసం పన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపం చంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఏపిలో సుపరి పాలన, అత్యుత్తమ విధానాలనే సిఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరి స్తోంది. అభివృద్ధికి సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయు డు రోల్ మోడల్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా >>2

## పరిశ్రమలకు వేగంగా అనుమతులు

అవసరమైన మేరకు భూములిస్తాం

72 దేశాల నుంచి ప్రతినిధులు, 522 మంది విదేశీ ప్రతినిధులు వచ్చారు

సిఐఐ సదస్సులో సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబరు 14:** రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు.30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారం భోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధరంగాల ప్రతినిధులు ఈ సద స్సుకు హాజరయ్యారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన >>2

## బీహార్‌లో ఎన్డీయె ప్రభంజనం

202 స్థానాల్లో ఘనవిజయం

35 సీట్లుదాటని మహాగట్ బంధన్

డిపాజిట్లు దక్కని పికె పార్టీ

**పాట్నా, నవంబరు 14:** బీహార్‌లో ఎగ్జిట్ పోల్స్‌కు మించిన అధికార ఎన్‌డిఏ ఘన విజయం సాధించింది. క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే డబుల్ సెంచరీ దాటేసింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 90 సీట్లు గెలుపొంది బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. బీహార్ రాష్ట్ర చరిత్రలో బిజెపికి ఓట్లు, సీట్ల పరంగా ఇదే రికార్డు విజయం. అధికార జెడియు 84 స్థానాల్లో గెలుపొందింది. 2020 ఎన్నికలతో పోలిస్తే జెడియు రెట్టింపు సీట్లు సాధించింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన టీమ్ గట్టి సపోర్ట్ ఇవ్వడం జెడియు >>2


శుక్రవారం న్యూఢిల్లీలోని బిజెపి కార్యాలయం వద్ద ప్రధాని మోడీ విజయోత్సాహం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం 10లో

## త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'



ప్రభుత్వం నిర్ణయం

జోన్ల వారీగా సరఫరాకు టెండర్లు ఖరారు

**విజయవాడ,నవంబరు 14,పభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే తల్లులకు 'ఎన్టీఆర్ బేబీ కిట్లు'ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు-మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎం ఎస్ఐడీసీ) ద్వారా రెండేళ్ళ పాటు 'రేట్ కాంట్రాక్ట్' పద్ధతిలో కిట్లు సరఫరా చేసేలా ఈ ఏడాది జూన్ 25న టెండర్లు పిలిచారు. కిటలో అదనంగా ఫోల్డబుల్ బెడ్,బ్యాగు చేర్చాలని సిఎం చంద్రబాబు ఆదే శించడంతో ఆ టెండరు రద్దుచేసి సెప్టెంబరు 30న రెండోసారి టెండరు పిలిచారు. 3 జోన్లలో వేర్వేరు సంస్థలకు కిట్ల సరఫరా భాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. టెండరులో 4 బిడ్లు వస్తే జోన్ల వారీగా 13 వస్తువుల కిట్ల సరఫరాకు మూడు బిడ్లు ఖరారు చేశారు. తెలంగాణలో ఒక్కో కిట్‌కు రూ.2,054.60,తమిళనాడులో రూ.2,428.98 చొప్పున ఇస్తుంటే..ఏపీలో ఎల్1గా ఎంపికైన కేంద్రీయ భాండార్ రూ.1,989.27కు సరఫరా చేసేందుకు అంగీకరించింది. దీంతో ఎల్2గా అనితా టెక్సాట్ ప్రైవేట్ లిమిటెడ్,ఎల్3గా శంకర్ ఎంటర్‌ప్రైజెస్ అదే ధరకు అందించేలా టెండరు ఖరారు చేశారు. రాష్ట్రంలో ఏటా సుమారు 3.50లక్షల మందికి కిట్లు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కిట్‌లోబ్యాగు,దోమతెరతో కూడిన పరుపు,ఫోల్డబుల్ బెడ్,వాటర్ ప్రూఫ్ షీట్, దుస్తులు (2), >>2

## తిరుమల పరకామణి కేసు

## కీలక అధికారి అనుమానాస్పద మృతి


ఎవిఎస్ఒ సతీష్‌కుమార్(ఫైల్)

తాడిపత్రి సమీపంలో రైలుపట్టాల పక్కన మృతదేహం

కుట్రేనంటున్న కుటుంబసభ్యులు, స్నేహితులు

విచారణ జరుపుతున్న పోలీసులు


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఐజీ షిమోషీ, ఎస్పీ జగదీష్

**తాడిపత్రి, నవంబరు 14, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పరకామణి కేసులో కీలక అధికారిగా వ్యవహ రిస్తున్న అప్పటి టీటీడీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి ప్రస్తుత ఆర్ఐ సతీష్ కుమార్ మృతి ప్రమాదకరమా, పథకమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం తాడిపత్రి సమీపం లోని జూటూరు-కోమలి మధ్య రైలుమార్గంలో పట్టాల పక్కన విగతజీవిగా పడి ఉన్న విషయాన్ని గమనించిన రైల్వే ట్రాక్‌మెన్‌లు సంబంధిత అధికారులకు సమాచారమిచ్చారు. 10.30 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలంలో రక్తపు గాయాలతో చనిపోయిన సతీష్ మృతదేహం వద్ద లభ్యమైన ఐడీకార్డు ద్వారా మృతుడు ఎవరనే విషయాన్ని గుర్తించారు. గతం లో తిరుమల ఏవీఎస్‌వోగా విధులు నిర్వహించి, ప్రస్తుతం గుం తకల్లులో ఆర్ఐ(రిజర్వ్ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న ప్యాపిలికి చెందిన సతీష్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. విషయం తెలు సుకున్న తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసు ఉన్నతాధికారులకు సమా చారం చేరవేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో చోటు చేసుకున్న పరకామణి చోరీ కేసులో ఫిర్యాదు దారునిగా ఉన్న సతీష్ కుమార్, లోక్‌అదాలత్‌లో రాజీ అయిన కేసును ప్రస్తుత కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి తిరుపతి పద్మావతి అతిథి గృహంలో సీఐడీ ముందు హాజరవడానికి గుంతకల్లు నుంచి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతికి వెళుతున్నారని తెలిసింది. సతీష్ మృతి సమాచారమం దుకున్న డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్‌లు హుటాహుటిన సంఘ టనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సతీష్‌కుమార్ ఎక్కడ కింద పడ్డాడు, ఆయన మృతదేహం ఎంత దూరం వచ్చిప డింది అనేవిషయాలను అక్కడి సిబ్బంది పోలీసు అధికారు >>2

సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?

పరకామణి చోరీకేసు దర్యాప్తు చివరలో ఫిర్యాదిదారుడు కనుమరుగు, సిఐడి అధికారులకే షాక్! 2లో

## భాగస్వామ్య సదస్సుకు రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం



వికసిత్ భారత్ లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త:** సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఏపీ ఆతిథ్యం ఇస్తుండటం ఎంతో గర్వకారణంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీని ఎందుకు ఎంచుకోవాలని చాలామంది నన్ను అడు గుతారు. అందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది అనుభవం కలి గిన దార్శనికత కలిగిన నాయకత్వం. ఆయన మరెవరో కాదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. వారసత్వాన్ని నిర్మించే అవకాశం రాజకీయ నాయకులకు జీవితంలో ఒక్కసారి మాత్రమే అవకాశం వస్తుంది. కానీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుకి రెండో వారసత్వాన్ని నిర్మించే అవకాశం ఇచ్చారు.అదే అమరావతి, విశాఖపట్నం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు, మా ప్రాజెక్ట్‌పెట్టుబడులకు ఏపీనే ఎందుకు ఎంచుకోవాలనేందుకు రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ప్రస్తుతం వేగవంతమైన ప్రపంచంలో మనం ఉన్నాం. మార్కెట్లు, నియంత్రణలు, సాంకేతికత నిరంతరం మారుతున్న ఈ వేగవంతమైన ప్రపం చంలో స్పీడ్ అనేది చాలా ముఖ్యం. నేను వేలాది మంది పెట్టుబడు దారులను, కార్పోరేట్లనుకలిశాను. ఒక్క అంశంపై వారందరిలోనూ ఏకాభిప్రా యం ఉంది. అదే స్పీడ్. కంపెనీ ఎంత వేగంగా అడుగులు >>2

భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్ 2లో




## మరో తుఫాన్!

19 లేదా 20న అల్పపీడనం

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతి నిధి:**ఆంధ్రప్రదేశ్ మొంథా తుఫాను విధ్వం సం నుంచి పూర్తిగా కోలుకోకముందే మరో సైక్లోన్ వచ్చే అవకాశాలున్నట్లు భారత వాతా వరణశాఖ (ఐఎమ్‌డీ) నిపుణులు ఈ నెల 19 లేదా 20వ తేదీన బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల డించారు. ఇది త్వరగా తుఫానుగా బలపడి, 25వ తేదీన తీరాన్ని దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. దీని ప్రభావంతో కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని జిల్లాలపై భారీ నుంచి అతి భారీ వర్షాలుపడే అవకాశం ఉంది. అంతేకాకుండా, మరో నాలుగు రోజుల్లో అంటే నవంబర్ 13 14తేదీల్లో శ్రీలంక సమీపంలో మరో అల్ప పీడనం ఏర్పడి, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడ తాయని ఐఎమ్‌డీ తెలిపింది. అక్టోబర్ చివరిలో తీరాన్ని దాటిన >>2

## ప్రధాని మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి రుజువు



డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయ కత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవ లందిస్తున్న నితీశ్‌కుమార్‌పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

వార్త

నాణ్యతను నిలబెట్టుకోవడం, చెప్పిన సమయానికి ఇవ్వడం, కష్టమరు పట్ల సేవాభావంతో ఉండటం ఈ మూడు గుణాలు ఏ వ్యాపార విజయానికైనా తొలిమెట్లు.

-రోజర్

# ఎన్డీయేకు అదే 'పది వేలు'!

బీహారు అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ అధికార కూటమి గెలిచింది. ఎగ్జిట్ పోల్స్ సర్వేలన్నీ ఓటరుతో మాట్లాడినప్పుడు వారి అభిప్రాయాలన్నీ ఎన్‌డిఏవైపే ఉన్నాయి. ఎన్ని సెఫాలజీ సంస్థలు ఎంత మందిని కలిసి ప్రశ్నించినా ఒకే మాట. అదే ఇప్పుడు ఫలితాలను ప్రతిబింబిప చేస్తోంది. మహాఘట్ బంధన్‌కు మరోసారి నిరాశే మిగిలింది. నితీష్ పాలన చివరి కాలంలో బీహార్ ఏమంత బాగాలేదనే అభిప్రాయాలు వినవచ్చాయి. కానీ ప్రధాని నరేంద్రమోడీ నితీష్‌ను ఆయన పార్టీ అభ్యర్థులను బాగా సమర్థించారు. గత పాలకుల తప్పులను మరోసారి బీహార్ ప్రజలకు గుర్తు చేశారు. తమవల్ల బీహార్‌కు ఏ విధంగా లాభం జరిగిందీ జరుగబోతోందీ చెప్పడంలో కృతకృత్యులైనారు. బీహార్ నుంచి ఇంకా వలసలు తగ్గలేదు. నిరుద్యోగ సమస్య తీరలేదు. కనీసం ప్రజల స్థితిగతులు మారాయంటే అదీ లేదు. కానీ మోడీ మాటను వాళ్లు విశ్వసించినట్లుంది. ఓట్ల లెక్కింపులో ఆది నుంచీ ఎన్‌డిఏ తరపున బలమైన అభ్యర్థులున్న చోట స్థిరమైన ఆధిక్యత కనబడింది. కమల ప్రియులు ఆధిక్యంలో దూసుకుపోయారు. ఈ దేశంలోనే అత్యంత ప్రధానమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరొందిన ప్రశాంత్‌కిషోర్ బీహార్ ప్రజలను ఏవిధంగానూ లొంగ దీసుకోలేకపోయారు. అనేక రాష్ట్రాలలో వివిధపార్టీల గెలుపు యంత్రాంగాన్ని విజయపథంలోకి నడిపించి తాను నేతృత్వం వహించిన రాష్ట్రాలలో ఆయా పార్టీల గెలుపునకు కారకుడయ్యాడని అభినందనలు సత్కారాలు పొందిన ప్రశాంత్‌కిషోర్ బీహార్ ఎన్నికలలో ఎటువంటి ఎత్తుగడలు వేయలేకపోయారు. జనహృదయాలను గెలుచుకోవాలని తొలుత జనంలోకి వెళ్లారు. కేవలం ఆయన అంతకుముందు జనతాదళ్ అధ్యక్షుడితో కలిసి నడిచినా ఆ తర్వాత ఆయనను వీడి 'జన సురాజ్' పేరిట ప్రత్యేక రాజకీయ పార్టీని స్థాపించారు. అయితే ఎన్నికల ప్రకటన నాటికే జనం తనతో కలిసి రాదనే ఉద్దేశంతో తన మార్కు టక్కుటమార గోకర్ణ విద్యలేమీ ప్రయోగించకుండా తాము, కేవలం ప్రభుత్వం ఏర్పాటుతో నిర్ణయాత్మక శక్తిగా ఉంటామనే సంకేతాల ద్వారా తమ సత్తాను తెలియచేసి ఊరుకున్నారు. ఆయన పార్టీకి ఒక్కసీటు కూడాలేదు. పోటీ చేసిన దాదాపు అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులు డిపాజిట్‌లు కోల్పోయారు. ఎవరేమి చెప్పినా ఏ పార్టీ ఎలాంటి ఎన్నికల వాగ్దానాలు చేసినా వాటి కన్నా ప్రభుత్వపరంగా ఎన్నికల ముందు ప్రతి ఒక మహిళ అకౌంట్‌లో జమయిన పదివేల రూపాయలే ఎన్‌డిఏను గట్టెక్కించాయనే చెప్పాలి. అసెంబ్లీలోని 243 సీట్లలో ఎన్డీయే 191 సీట్లలో గెలుపొందింది. మహిళలంతా తమవైపే ఉన్నందున ఎన్డీయే ఇప్పుడు మేజిక్ ఫిగర్‌ను దాటి ఎక్కడికో వెళ్లిపోయింది. మూడింట రెండు వంతుల సీట్ల లో గెలిచింది. ఓటు శాతం పెంచుకోగలిగింది. ఇక్కడ చెప్పుకోదగిన అంశమేమిటంటే బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్డీయేను, ఎన్నికల కమిషన్‌కు ఓటర్ల జాబితా సవరణ విషయంలో 'ఓటు చోరీ' పేరిట నానాయాగీ చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకు మించి ఏ విధమైన ఎన్నికల వ్యూహాలను పాటించలేకపోయింది. మహాఘట్‌బంధన్ పొత్తుల్లో, ఎత్తుల్లో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి కాంగ్రెస్‌ను అతి తక్కువ స్థానా లకే పరిమితం చేశారు. కాంగ్రెస్ తన సొంత వ్యూహాల విషయంలో చతికిలపడిపోయింది. తేజస్వీ యాదవ్ ఆది నుంచీ కూటమితో ఏకాభిప్రాయానికి రాకుండానే తానే 'ముఖ్యమంత్రి' అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. అదే అతని పార్టీకి కానీ, అతడిని నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయి. వీరి కూటమి ఎన్నికలకు ముందే ప్రయోగాత్మకంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా లో నిర్దిష్ట సవరణల కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కారణంగా మహిళల ఓట్ల సంఖ్య తగ్గి పురుషుల సంఖ్య పెరిగింది. పోలింగ్‌లో పురుషుల కన్నా మహిళలే పోలింగ్ బూత్‌లకొచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లెక్కలను బట్టి చూస్తే ఎన్‌డిఏకు మహిళల ఆదరణ ఎక్కువగా ఉందని తేలిపోయింది. గతంలో మహారాష్ట్ర ఎన్నికల్లోనూ, తెలంగాణ ఎన్నికల్లోనూ ప్రముఖ పార్టీలు మహిళల కోసం ప్రకటించిన పథకాలే గెలిపించాయని విశ్లేషణలున్నాయి. కానీ ఈసారి బీహార్‌లో అందుకు భిన్నంగా ముందుగానే మహి ళలకు తాయిలాలు అందించినట్లయింది. ఈ విషయమై ఎన్నికల సంఘం కూడా అభ్యంతరపెట్టలేదు. జెడియు, బిజెపిలతోపాటు లోక్‌జనశక్తి (చిరాగ్ పాశ్వాన్) హిందూ స్థానీ అవామ్ మోర్చా (జితన్ రామ్ మాంఝికి, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఉపేంద్ర కుష్వాహా) ఎన్డీయే కూటమితో తగు భాగస్వామ్యం, గెలుపు కూడా సొంతం చేసుకు న్నాయి. వీరందరికీ భరోసాగా నరేంద్ర మోడీ చరిస్మా నిలిచిందని తాజా ఫలితాలు తెలుపుతున్నాయి. బీహార్ ఎన్నికల ఓటింగ్ విశ్లేషణ చూస్తే ఇక్కడ కుల మతాలు ఏమాత్రం ప్రాధాన్యత వహించలేదు. యాదవులు, ముస్లింలు, తమవెంటే ఉంటారని భావించిన మహాఘట్ బంధన్ అంచనాలు తలకిందులయ్యాయి. అప్పుడు మహారాష్ట్రలో 'లడ్కీ బెహన్' స్కీం, ఇప్పుడు బీహార్‌లో 'జీవికా దీదీ' ఈ రెండూ ఎన్‌డిఏకు విజయమంత్రాలే! ఇదే రకమైన హామీ మహాఘట్‌బంధన్ ఇచ్చినా బీహారీలు నమ్మలేదు. రేపెపుడో వచ్చే లబ్ధి కాన్న కళ్లెదుట తమ ఖాతాల్లో కన్పిస్తున్న 'నజరానా'లనే మిన్నగా భావించారు. అందుకే కాబోలు ఈసారి ఎన్నడూలేనట్లుగా అత్యధిక ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను ఈ వ్యూహమే గెలిచుకోగలిగింది.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే కానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

ఎప్పుడు, ఎలా చనిపోయేదీ నీవు నిర్ణయించలేవు. ఇప్పుడు ఎలా జీవించాలన్నదే నీవు నిర్ణయించగలవు.



రామకృష్ణ పరమహంస

# ఇంకెన్నాళ్లీ రక్తపుటేరులు!

**ఇలాంటి సంఘటనలు జరగకుండా తిప్పికొట్టే స్థాయికి మన పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం పరచాలి. అందుకు అవసరమైన శిక్షణ, అత్యాధునిక సంపత్తిలాంటివి సమకూర్చాలి. ప్రజల్లో అభద్రతా భావానికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా పాలకులు ఉక్కుపాదమంటూ మాటల్లో కాక చేతల్లో చేపాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రతి రాజకీయ వాది సంకుచిత స్వార్థప్రయోజనాలు పక్కనబెట్టి దేశ భద్రతకు నడుంకట్టాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం ఓట్ల కోసం దోబుచులాడితే జాతి నైతికంగా మనోధైర్యం కోల్పోతుంది. ఎల్లకాలం భయాందోళనలతో కాలం వెల్లబుచ్చడం సమంజసం కాదు. అశాంతి రాజ్యమేలడం అరాచక పరిస్థితులు నెలకొనడం దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఉగ్రవాద దావానలంలో మరొకసారి ఢిల్లీ చిక్కుకుపోయింది. క్రౌర్యానికి కర్కశత్వానికి మారుపేరైన పాకిస్థాన్ ప్రేరేపిత కసాయి మూక దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత భద్రతా,నిఘా వలయంలో ఉన్న ఎర్రకోట సమీపంలో మారణహోమాన్ని సృష్టించింది. వారి పైశాచిక ప్రవర్తనకు జాతి యావత్తు నివ్వెరపోయింది. దేశంలో ఉగ్రవాద కుట్రలు భగ్నం అవుతున్నవేళ సోమవారం రాత్రి జరిగిన పేలుడు ప్రకంపనాలు సృష్టించింది. దేశంలోని ఉగ్రదాడులకు పాల్పడి కుట్రలు చేస్తున్న పలువురిని అరెస్టు చేయడం, వారి కుట్రలను భంగపరిచి కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకుంటున్న తరుణంలో ఈ దారుణ సంఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. హర్యానాలో భారీ మొత్తంలో ఆర్‌డిఎక్స్ పట్టుబడడం దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అది జరిగిన కొన్ని గంటల్లోనే ఢిల్లీలో భారీ పేలుడు చోటుచేసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. హస్తిన చరిత్రలోనే మొదటిసారిగా ఎర్రకోట సమీపంలో సంభవించిన భారీ పేలుడు పోలీసులకు సవాలుగా మారింది. ఈ విధ్వంసానికి కారణమైన కారులో ఉన్న ముగ్గురితోసహా మొత్తం పదమూడుమంది చనిపోగా మరో ఇరవై మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్ర స్థాయి పేలుడు కారణంగా మృతదేహాలు ఛిద్రమై చెల్లాచెదురుగా పడిపోయాయి. భీతావహ వాతావరణం నెలకొనడంతో మంటలు ఆహాకారాలు, ఆర్తనాదాలతో ఆ ప్రాంతం ఒక్కసారిగా అల్లకల్లోలంగా మారింది. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ముక్కలు ముక్కలుగా మారి చెల్లాచెదరుగా పడిపోయాయి. ఈ కేసు దర్యాప్తులో వెలుగుచూస్తున్న విషయాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబరు ఆరవతేదీన భారత్‌లో నాలుగు నగరాల్లో ముప్పైరెండు చోట్ల బాంబులు పేల్చి భారీ విధ్వంసం సృష్టించాలనీ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంబంధం ఉన్న ఎనిమిది మందిని దర్యాప్తు అధికారులు విచారించడంతో నిర్ఘాంతపరిచే విషయాలు వెలుగుచూశాయి. ఏకంగా ఇరవైఏడుకు పైగా పాతకార్లు కొనుగోలుచేసినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. అత్యంత శక్తివంతమైనపేలుడు పదార్థాలను ఆ కార్లలో అమర్చి మారణహోమం సృష్టించాలని ఉగ్రవాదులు పన్నిన కుట్ర బయటపడింది. ఏదిఏమైనా పెద్ద ప్రమాదం తప్పిందనే చెప్పచ్చు. ఏ కోణం నుంచి చూసినా ఇందులో పాక్ హస్తం ఉందనే విషయం రూఢీ అవుతున్నది. ఇలా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌లో బాంబులు పేల్చడం అమాయకుల ప్రాణాలను బలితీసుకోవడం ఇది మొదటిసారి కాదు. భారత గడ్డపై తాము ప్రవహింప చేస్తున్న రక్తపుటేర్లను చూసి వారు విజయగర్వంతో ఊగిసలాడుతుండవచ్చు. కానీ వారు సృష్టిస్తున్న ఈ బీభత్సకాండకు సాధారణ ప్రజలు గగుర్పాటు చెందుతున్నారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారు? ఏమి ఆశించి ఈ నరమేధానికి సంకల్పిస్తున్నారు? ఇందులో అన్నెంపున్నెం ఎరుగని అమాయక ప్రజలను ఎందుకు బలి తీసుకుంటున్నారో సామాన్యులకు అర్థంకాని విషయం. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతూ కూడా అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారత్‌ను దొంగదెబ్బతీయాలనే దుష్టపన్నాగాలతో ఈ అమాయకులను బలి తీసుకుంటున్నారనే విషయం సామాన్యులకు అర్థంకాక పోవచ్చు. విప్లవాత్మక సంస్కరణలతో ఆర్థికంగా పుంజుకుంటున్న భారతదేశాన్ని చూసి ఓర్చుకోలేక సహించలేక ఈర్ష్యాద్వేషాలతో అన్నిటికంటే ముఖ్యంగా విదేశాల నుంచి కుప్పలు తెప్పలుగా పడుతున్న పెట్టుబడుల ప్రవాహాన్ని నివారించి నిరోధించడానికి కుత్సితత్వంతో పొరుగునున్న పాక్ చేస్తున్న దుశ్చర్యలేనని సామాన్యులకు తెలియకపోయినాపాలకులకు,

ఒక్క మాట

మేధావులకు పెద్దల అందరికి తెలిసిందే. ఏఅవకాశం దొరికినా భారత్‌లో బీభత్సం సృష్టించడానికి వెనుకాడరని కూడా తెలుసు. 2008లో ముంబయిలో ఏకంగా దొంగ యుద్ధానికే పాల్పడ్డారు. దాదాపు ఇరవై ఐదుమంది ఉగ్రవాదులు కరాచి నుంచి సముద్రమార్గంద్వారా దేశముఖద్వారం సాక్షిగా ముంబయి నగరానికి ప్రవేశించి దాదాపు యుద్ధమే ప్రకటించారు. రెండు రోజులకుపైగా బీభత్సం సృష్టించారు. నక్షత్రపు హోటళ్లను ముట్టడించారు. వందలాది మందిని బందీలుగా పట్టుకున్నారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో పలువురు విదేశీయులతోపాటు నూటయాభై మందికిపైగా నిహతులైనట్లు మరో మూడువందల యాభై మందికిపైగా క్షతగాత్రులైనట్లు అధికారవర్గాలే అప్పట్లో ప్రకటించాయి. అనధికార లెక్కలెన్నో ఇప్పటికి కూడాతెలియదు. అదేకాదు హైదరాబాద్‌లో గోకుల్‌చాట్, లుంబినీపార్క్, మక్కామసీద్ వద్ద జరిగిన పేలుళ్లలో గాయపడినవారు నేటికీ అంగవైకల్యులై కుటుంబానికి భారమై జీవనం సాగిస్తున్నారు. ఈ దాడులతో పొంచి ఉన్న ప్రమాదాన్ని వెయ్యికళ్లతో నిఘా వేయాల్సిన గూఢచారి సంస్థలు విఫలమవుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఆనాడు ముంబయి దాడి ప్రారంభమైన తర్వాత పోరాటం ఉగ్రవాదులతో స్థానిక పోలీసుల శక్తి సరిపోదని గ్రహించిన పాలకులు వారితోపాటు త్రివిధ దళాల సైన్యాన్ని రంగంలోకిదింపారు. ఆ పోరులో ఆణిముత్యాల్లాంటి అగ్రసేన ఉన్నతాధికారులతో పాటు పదకొండు మంది కిందిస్థాయి పోలీసు ఉద్యోగులను బలిపెట్టాల్సి వచ్చింది. ఈ దాడులు జరిగినప్పుడల్లా ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండాచూసేందుకు జాతీయభద్రతా చట్టాన్ని వినియోగించడంతోపాటు పటిష్టమైన చర్యలు చేపడతామని నిఘా వ్యవస్థను మరింతగా వ్యవస్థీకరిస్తామని పాలకులు పదేపదే చెబుతుంటారు. ఎన్ని చట్టాలుతెచ్చినా, మరెన్ని సంస్థలను ఏర్పాటు చేసినా, ఇంకెన్ని హెచ్చరికలు చేసినా వాటిని అమలు చేయాల్సింది క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసులనే విషయాన్ని విస్మరించకూడదు. ప్రాణాలను పణంగా పెట్టి, అరాచకశక్తులతో పోరాటం చేయడానికి పోలీ సులకు అంతతెగింపు, సామర్థ్యం ఉందా? అత్యాధునిక ఆయుధాలున్నాయా? ఆస్థాయిలో శిక్షణ ఉందా? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలే. పోలీసుల శక్తిసామర్థ్యాలను శంకించడం లేదు. వారిని అవమానించడం అంతకంటే కాదు. శక్తియుక్తులను ప్రదర్శించడానికి ఉత్సాహం ఉన్నా అందుకు రాజకీయనేతలు అంగీకరించి అనుమతి ఇస్తారా? అనేది అనుమానమే. ఓట్ల రాజకీయాల ముందు ఈ సమస్య అంతగా కన్పించకపోవచ్చు. బాధితుల హోరు, ఆక్రందనలు గోడు వినిపించకపోవచ్చు. ఖండనలు, పరామర్శలతో సరిపించుకుంటారు. కాలం గడిచేకొద్దీ మరిచిపోతుంటారు. అందుకే ఈ మారణహోమం కొనసాగుతూనే ఉన్నది. పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం చేసే సంకల్పబలం లేదేమోననిపిస్తున్నది. ఒక వేళ పాలకులు చెప్పినా కదలి సమరరంగంలో దూకగల ఆత్మస్థైర్యం తమ వెంటనేతలు ఉంటారనే నమ్మకం పోలీసుల్లో ఏనాడో సన్నగిల్లింది. ఇక ఈపేలుళ్లలో అమాయకులైన తమ ఆప్తులను కోల్పోయిన వారి విషాద గాథలు వింటుంటే హృదయం ద్రవించకతప్పదు. అత్యంత పటిష్టమైన భద్రత నడుమఉన్న దేశరాజధాని ఢిల్లీఎర్రకోట సమీపంలో పేలుడుకు పాల్పడ్డారంటే ఇక దేశంలో ఇతర నగరాలపరిస్థితి ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. ముందుగా పసిగట్టే సామర్థ్యం, వ్యూహం రాష్ట్రాల్లో ఉంటుందా అనేది అనుమానమే. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉగ్రవాదుల అనుచరులు తలదాచుకుంటున్నారనే ప్రచారం ఎన్నోరోజుల నుంచి వినిపిస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీ ఎర్రకోటవద్ద పేలుళ్లకు సంబంధించిన ఒక ఉగ్రవాది మూలాలు ఇక్కడే ఉన్నట్లు చెప్తున్నారు. వాస్తవంగా 1993 లో ముంబయి వరుస పేలుళ్లలతో మారుమ్రోగితే అదే యేడాది ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్ హత్యతో ఆ మూలాలు నగరంలో బయటపడ్డాయి. అప్పటి నుంచి చాప కింద నీరులా అదివిస్తరిస్తూనే ఉంది. అందుకోసం ఉగ్రవాద కదలికను ఎప్పటిప్పుడు కనిపెట్టి విధ్వంసక చర్యలను నివారించేందుకు ప్రత్యేకంగా పోలీసు వ్యవస్థను ఏర్పాటుచేశారు. నిధులను కేటాయించారు. అయినా ఆశించిన ఫలితాలుచేకూరడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తిప్పికొట్టే స్థాయికి మన పోలీసుయంత్రాంగాన్ని సమయాత్తపరచాలి. అందుకు అవసరమైన ఆయుధ శిక్షణ, అత్యాధునిక సంపత్తిలాంటివి సమకూర్చాలి. ప్రజల్లో అభద్రతాభావానికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా పాలకులు ఉక్కుపాదమంటూ మాటల్లో కాకచేతల్లో చూపాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రతి రాజకీయవాది సంకుచిత స్వార్థ ప్రయోజనాలుపక్కనబెట్టి దేశభద్రతకు నడుంకట్టాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం ఓట్లకోసం దోబూచులాడితే జాతినైతికంగా మనోధైర్యం కోల్పోతుంది. ఎల్లకాలం భయాందోళనలతో కాలంవెల్లబుచ్చడం సమంజసంకాదు. అశాంతి రాజ్యమేలడం అరాచకపరిస్థితులు నెలకొనడం దేశానికి క్షేమంకాదు. ●

# రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!


ఇస్కా రాజేష్ బాబు

భారత ఆర్థిక వ్యవస్థ గురించి కీలక సమాచారంవెలుగులోకి వచ్చింది. 2038 నాటికి మన భారత్‌కొనుగోలు శక్తి సమానత్వం పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఇప్పటివరకు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న ఇండియా, త్వరలోనే ప్రపంచంలో టాప్ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలవబోతోంది. ఈ విషయం ఏదో ఊహ కాదు. ప్రముఖ అంతర్జాతీయ కాంపెనీ ఈవై తాజా నివేదిక ప్రకారం 2038 నాటికి భారతదేశం కొనుగోలు శక్తి సమతుల్యత ప్రకారం ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుంది. కొంతమందికి పీపీపీ అన్న పదం కొత్తగా అనిపించవచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక్కో దేశంలో ఒకే తరహా వస్తువులకు ఉన్న ధరల తేడా ఆధారంగా ఆ దేశం ఆర్థిక శక్తిని అంచనా వేస్తారు. దీనివల్ల వాస్తవానికి ప్రజలు ఎంత కొనగలుగుతున్నారన్న దాని మీదస్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ ఈవై నివేదిక ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మోనిటరీ ఫండ్ ) అంచనాల ఆధారంగా రూపొందించబడింది. 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ (పీపీపీప్రకారం) 20.7 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటుందని అంచనా. ఇది అమెరికా, జర్మనీ, జపాన్ లాంటి పెద్ద దేశాల కంటే ఎక్కువ కావడం విశేషం. భారత్ ఎదుగుదలకు యువ జనాభా కారణంగాచెప్పవచ్చు. 2025 నాటికి భారత జనాభా మాధ్య వయస్సు 28.8 సంవత్సరాలు మాత్రమే. ఇది పని చేయగల శక్తివంతమైన వయస్సు. ఉన్నత ఆదాయం, పొదుపు రేటు కూడా మరో కారణంగా చెప్పవచ్చు. భారత్‌లో పొదుపు చేయడానికి పెట్టుబడులకు మంచి ఆదరణ ఉంది. కరెంట్ అకౌంట్ స్థిరత్వం కూడా మరో కారణం. ప్రభుత్వరుణం జీడీపీతో పోల్చినప్పుడు 2024లో 81.3 శాతం ఉండగా 2030 నాటికి అది 75.8శాతానికి తగ్గే అవకాశం ఉంది. చైనా ఇప్పటికీ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అయితే వారిలో వృద్ధాప్య జనాభా పెరగడం, ప్రభుత్వ రుణం పెరగడం వంటి సవాళ్లు ఉన్నాయి. అమెరికా మంచి స్థితిలో ఉన్నా, వారి రుణం జీడీపీ కంటే 120 శాతం ఎక్కువగా ఉంది. జర్మనీ, జపాన్ వంటి దేశాలు వృద్ధజనాభా, గ్లోబల్ ట్రేడ్‌పై ఎక్కువ ఆధారపడటం వల్ల కొంత పరిమితుల మధ్య కొనసాగుతున్నాయి. ఈవై నివేదిక ప్రకారం, మనం టెక్నాలజీ, మానవ వనరులు, పెట్టుబడుల పరంగా ముందుకు సాగుతున్నాం. మార్పులవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతోంది. భారత్‌కు ఉన్న యువశక్తి, పెట్టుబడులఅవకాశాలు, స్థిరమైన అప్పు పరిమితి ఇవన్నీ గ్లోబల్ అస్థిరత ఉన్నా మనకు మంచి వృద్ధిని కలిగిస్తాయని నివేదిక అంచనా వేస్తోంది. 2028 నాటికి మార్కెట్ ఎక్స్ఛేంజ్ రేట్ ప్రకారం జర్మనీని దాటి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుంది. ఐఎంఎఫ్‌భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతానికి పెంచింది. బలమైన దేశీయ వృద్ధిని హైలైట్ చేసింది. అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించి, బ్రిక్స్ దేశాలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ ఇటీవల ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతంగా అంచనా వేసింది. ఇది బలమైన వృద్ధి నేపథ్యంలో అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించింది. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం ప్రపంచజనాభాలో సగంమంది ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిక్స్‌దేశాలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును చూస్తుందని అంచనా. అయితే బ్రిక్స్‌దేశాలలో ఇథియోపియా అత్యధికంగా 7.2శాతం వృద్ధి అంచనాను కలిగి ఉంది. బ్రిక్స్ దేశాలలో సగటు వృద్ధి 3.8 శాతం. జీ 7 దేశాలతో పోలిస్తే బ్రిక్స్‌దేశాలలో సగటు వృద్ధి 3.8 శాతంగా ఉంటుందని అంచనా, ఇది చాలా ఎక్కువ. సగటున బ్రిక్స్ వృద్ధి జీ 7రేటును మూడు రెట్లు మించి ఉంటుందని అంచనా. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం జీ 7 సగటు వృద్ధి1శాతం ఉంటుందని అంచనా. వృద్ధాప్యజనాభా, తగ్గిన కార్మిక సరఫరా, పెరిగిన ఆర్థిక ఒత్తిడి ఈ దేశాలు ఎదురుగాలులను ఎదుర్కొంటున్న ప్రధాన కారకాల్లో ఉన్నాయి. మరీ ముఖ్యంగా 2025 లో జర్మనీ ప్రపంచంలోనే అత్యంత నెమ్మదిగా జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసే దేశాలలో ఒకటిగా ఉంటుందని భావిస్తున్నారు. ఐ ఎం ఎఫ్ ప్రకారం ఆ దేశ జీడీపీ కేవలం 0.2శాతం మాత్రమే పెరుగుతుందని అంచనా. మరోవైపు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఏప్రిల్ జూన్ కాలంలో ఐదు త్రైమాసికాల గరిష్ట వృద్ధిరేటు 7.8 శాతం సాధించింది. ఏప్రిల్ 2025 వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్‌లో దేశ ఆర్థిక వృద్ధిని 2025కి 6.2 శాతం, 2026 కి 6.3 శాతంగా అంచనా వేసింది. ●

# ఈ సమాజం మత్తు వదిలేదెప్పుడు?

సీపతి వినయ్

చైతన్యమే మార్పుకు మార్గం, దేశం అభివృద్ధి చెందాలంటే యువత జాగ్రత్తగా, సృజనాత్మకంగా ముందుకు సాగాలి. కానీ నేటి కాలంలో ఆ యువశక్తిలో ఒక ముఖ్యమైన భాగం మత్తు పదార్థాల బారినపడుతోంది. ఇది శరీరాన్ని మాత్రమే కాదు, మనసును, కుటుంబాన్ని, భవిష్యత్తును సైతం నశింపజేస్తున్న నిశ్శబ్ద వ్యాధిగా మారింది. అందుకే మత్తు పదార్థాల నిర్మూలన ఇప్పుడు సామాజిక బాధ్యతగా, ప్రభుత్వ ప్రాధాన్యంగా నిలవాలి. మత్తు పదార్థాల ముప్పు పెరుగుతోంది. ప్రతీ రోజు వార్త పత్రికలో డ్రగ్ కేస్, గంజాయి స్వాధీనం, మద్యం మాఫియా వంటి శీర్షికలు కనబడటం సర్వసాధారణమవుతోంది. ఇది కేవలం చట్టవిరుద్ధ చక్రంలో జరిగే వ్యాపారం మాత్రమే కాదు, ఇది మన సమాజపు నాడిని నశింపజేస్తున్న మెత్తని విపత్తు. అసలు ప్రమాదం ఎక్కడంటే, ఈ వ్యసనం మొదట వినోదంగా, తర్వాత అలవాటుగా, చివరికి జీవన విధానంగా మారిపోతుంది. పాఠశాలల పిల్లల నుండి కళాశాల యువత వరకు, పట్టణ కార్మికుల నుండి గ్రామ కూలీల వరకు ఎవరూ దీనికి పూర్తిగా దూరంగా లేరు. మొదట పొగాకు, సిగరెట్, బీడీతో మొదలు పెట్టిన వారు క్రమంగా మద్యం, గంజాయి, డ్రగ్‌లు వంటి ఘోర మత్తు పదార్థాల వైపు వాలుతున్నారు. ఈ వ్యసనం కేవలం వ్యక్తి ఆరోగ్యానికే కాదు, కుటుంబాల ఆర్థిక స్థితికి విపత్తుగా మారింది. ఆరోగ్య నాశనం, ఆర్థిక పతనం మత్తు పదార్థాలు మన ఆరోగ్యవ్యవస్థలో ప్రమాదకరమైన మార్పులను కలిగిస్తాయి. కాలేయం దెబ్బతినటం, ఊపిరితిత్తుల పనితీరు తగ్గిపోవటం, రక్తపోటు, హృద్రోగాలు, మానసిక క్షోభలు ఇవన్నీ మత్తు వ్యసనంతో వచ్చే దుష్పరిణామాలు. శారీరకంగా బలహీనత మాత్రమే కాదు, బుద్ధి, నిర్ణయం, ఆలోచనలను మత్తు నాశనం చేస్తుంది. మత్తులో నేరాలు, హింస, రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయి. ఈ మత్తు సామాజిక భద్రతకే సవాలుగా నిలుస్తోంది. ఆర్థికంగా కూడా మత్తు పదార్థాల వినియోగం హానికారకం. దినసరి కూలీ సంపాదనలో పెద్ద భాగం మత్తుకే వెళ్తుంది. కుటుంబాలు అప్పుల్లో పడతాయి. పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అన్నీ బలిపీఠంపై వేయబడతాయి. దేశ సంపదను సృష్టించాల్సిన యువతే తాను సృష్టించిన విష బంధంలో చిక్కుకుంటుంది. భారతదేశంలో ఎన్‌డిపిఎస్ చట్టం (1985) మత్తు పదార్థాల ఉత్పత్తి,



సరఫరా, దాచివేత, వినియోగంపై కఠిన చర్యలను నిర్దేశిస్తుంది. కానీ వాస్తవంలో ఈ చట్టం ఒక్కటే సరిపోదు, చట్టం భయంతో కొద్దిమందిని నియంత్రించవచ్చు కానీ ప్రయోజనకర మార్పు తెచ్చేది ప్రజల చైతన్యమే. అందుకే ప్రతి విద్యా సంస్థలో మత్తు వ్యతిరేక క్లబ్‌లు ఏర్పరచాలి. విద్యార్థుల్లో సేవా భావం, ఆరోగ్య చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వం, పోలీసు శాఖలు మాత్రమే కాకుండా ఉద్దేశపూర్వకంగా పని చేసే స్వచ్ఛంధ సంస్థలు కూడా ఈ వ్యసన నిర్మూలన యుద్ధంలో భాగస్వాములవ్వాలి. మత్తు వ్యసనం ఎక్కువగా కుటుంబ నిర్లక్ష్యంతో ప్రారంభమవుతుంది. తల్లిదండ్రులు పిల్లలలో ఏర్పడే భావోద్వేగ మార్పులను గుర్తించడం చాలా ముఖ్యం. స్నేహంగా మాట్లాడటం, సహనంగా వినడం, సమస్యలపై బోధించడం ఇవే సరైన మార్గాలు. పిల్లల పట్ల నియంత్రణ కంటే చైతన్యం, ఒత్తిడి కంటే ప్రేమ ఉత్తమ పరిష్కారం. సమాజ స్థాయిలో, ముఖ్యంగా గ్రామాలలో, కాలనీల్లో మత్తు వ్యతిరేక కమిటీలు ఏర్పరచవచ్చు. వయోవృద్ధులు యువతతో తరచూ చర్చలు జరపాలి. మత్తు వ్యసనంతో బాధపడుతున్నవారిని విడిచిపెట్టకుండా సమాజం తిరిగి వారిని మంచి దారిలో నడిపించాలి. వారిని తక్కువచూపు చూడకుండా, కొత్త జీవితానికి ప్రేరణనివ్వాలి. టెలివిజన్, సినిమా, సోషల్ మీడియా ఇవన్నీ ప్రజల ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. ఈ వేదికల్లో మత్తును ఆసక్తిగా, ఫ్యాషన్‌గా చూపించడం తగ్గించాలి. బదులుగా మత్తు వ్యసనం భయంకర ఫలితాలను నిజ జీవిత ఉదాహరణలతో చూపాలి. విశ్వవిద్యాలయాలు, గ్రామీణ పాఠశాలలు, పోలీసు శిక్షణ సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే తర్వాత ఫలితాలు వస్తాయి. యువతకు క్రీడలు, యోగా, వాలంటీర్ సేవా కార్యక్రమాల మీద దృష్టిపెట్టే అవకాశం ఇవ్వాలి. ఈ మార్పే మత్తు రహిత జీవితానికి మూలం అవుతుంది. భవిష్యత్ దిశమత్తు పదార్థాలను నిర్మూలించడం కోసం చట్టం, అవగాహన, సమాజం సహకారం ఈ మూడు వర్గాల ఐక్యత అవసరం. చట్టం నియంత్రణ ఇస్తుంది, సమాజం సుస్థిర మార్పు తేగలదు, అవగాహన ఆత్మబలం ఇస్తుంది. ఈ మూడు కలిసినప్పుడే మత్తు వ్యసనం లేని ఆత్మగౌరవ భారతం నిర్మించవచ్చు. మన యువతను రక్షించడం అంటే దేశ భవిష్యత్తును కాపాడడం. ప్రతి పాఠశాల, కుటుంబం, మీడియా, ప్రభుత్వం అందరూ ఈ యుద్ధంలో భాగస్వాములు కావాలి. మత్తును విరమించి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ప్రతిజ్ఞ చేయడం సమాజ పట్ల మన కర్తవ్యం. నేటి అవసరం కొద్దిపాటి నినాదాలు కాదు, దీర్ఘకాల చైతన్యం. అందుకే మనం అందరం ఒకే మాట చెప్పాలి మత్తు లేని మనసు, మత్తు లేని సమాజం, మత్తు లేని భారతం. అదే మన నిజమైన స్వాతంత్ర్యం. ●

# ప్రజావాక్కు



### కొండెక్కిన కూరగాయల ధరలు

తెలుగురాష్ట్రాల్లో కూరగాయల ధరలుప్రస్తుతం వినియోగదారులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. సాధారణంగా సీజన్ మారినప్పుడు కొంతమేరధరల్లో మార్పులు ఉంటాయికానీ, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్ వంటి నగరాల్లోనే కాకుండా గ్రామీణ మార్కెట్లలో కూడా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చాలా రకాల కూరగాయలు పావుకేజీకి రూ.25-35 కంటే తక్కువకు దొరకడంలేదు. ముఖ్యంగా టమాటా, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మిరపకాయ, వంకాయ క్యారట్, ఆకు కూరలు వంటి సాధారణ కూరగాయలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందనంత పెరిగాయి. ధరలు తగ్గించేలా ఆయా ప్రభుత్వాలు చొరవ చూపాలి.

- కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

### గ్లోబల్ డిజిటల్ విప్లవం

గూగుల్ విశాఖపట్నంలో 15 బిలియన్ల డాలర్ల అర్చన డేటా సెంటర్ పెట్టుబడి భారతదేశం డిజిటల్ ఆర్థిక ప్రగతిలో ఒక మహత్తర మలుపు. ఈనిర్ణయం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా నిలిపే అవకాశం కల్పిస్తుంది. భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా మౌలిక సదుపాయాల రంగంలో పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. గూగుల్, భర్తీ ఎయిర్‌టెల్, అదానికానెక్స్‌తో సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, కొత్త ఆవిష్కరణలను ప్రేరేపించడం, దేశీయ డిజిటల్ పర్యావరణాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను సాధిస్తుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉగ్రవాదుల హస్తం

రోడ్డు, రైలు, విమాన, నీటి మీద ప్రయాణాలలో ప్రతిక్షణం అప్రమత్తంగాలేకపోతే జరిగే పరిణామాలు చాలా బాధకరంగా ఉంటాయి. ఈకోణంలోచూస్తే ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుళ్లలో చుట్టుపక్కల ఉన్న వాహనాలు కూడా దగ్ధమై పోయాయంటే ఆ విస్ఫోటనం ఎంత తీవ్రమైనదోఅర్థమవుతున్నది. ఎనిమిదిమంది ప్రాణాలు హరించుకుపోయాయి. ఇదిఉగ్రవాదచర్యా లేక మరొకటా అన్నది ఇంకా పరిశోధనలో ఉన్నదట.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అసంఘటిత కార్మికులకు రక్షణ కవచం

ప్రస్తుతం డిజిటల్ యుగంలో గిగ్ వర్కర్లు అనగా స్వతంత్రంగా పనిచేసే కార్మికులు సమాజంలో ఒక ప్రధాన శక్తిగా మారుతున్నారు. ఫుడ్‌డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు, ఆన్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లు వంటి వేలాది మంది యువకులు ఈ వర్గానికి చెందుతారు. వీరు ఉద్యోగసంబంధ భద్రత, ఆరోగ్య బీమా, పింఛన్ వంటి సామాజిక రక్షణలకతీతంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'గిగ్ వర్కర్స్ బిల్లు'ను తీసుకురావడానికి ప్రయత్నించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పాలి. ఈ బిల్లుతో గిగ్‌వర్కర్లకు కనీస వేతనం, బీమా సదుపాయాలు, ప్రమాద భద్రత, పింఛన్ లాంటి హక్కులు అందించే దిశగా చర్యలు చేపట్టబోతున్నది. ఈచట్టం అమలులోకివస్తే, గిగ్ వర్కర్లు తమ సేవలకు సరైన గుర్తింపు పొందడమేకాక, వారి జీవన భద్రత కూడా బలపడుతుంది. ప్రస్తుతానికి ఈవర్గం కార్మికులు రోజుకు ఎన్నోగంటలు పనిచేసినా, ఆదాయం స్థిరంగా ఉండదు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### సరస్వతి నిలయాలా.. వ్యాపార కేంద్రలా?

అమలు కాని విద్య హక్కుచట్టం. ఒక్కొక సెక్షన్‌లో 50 మంది విద్యార్థులు, సరిపడలేని టీచర్లు. ప్రతియేటా 2సార్లు నిర్వహించని పేరెంట్ మీటింగ్స్, అసలు తెలంగాణలో విద్య కమిషన్ వున్నదా? ప్రైవేట్ స్కూల్ ఫీజునియంత్రణ చట్టం అమలు ఏది? తెలంగాణ విద్య కమిషన్ బిల్లు పాస్ కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుంది? ఇవ్వన్ని సగటు పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అడుగుతున్న ప్రశ్నలు. ట్యూషన్ ఫీజు, ఇతరత్రా ఫీజులను ముందే తప్పనిసరిగా మొత్తం ఒకేసారి యాభై వేల కట్టిన తర్వాతే తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు పరీక్షల ఫీజు 125 రూపాయలు కట్టాలని నియమాలు పెట్టడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు.

- పొద్దుటూరి జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు. రోడ్లపై గుంతలు ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోయాయి. వీధి దీపాలు వెలగడం లేదు. గ్రామ కార్యదర్శులు, అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి..

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## క్రైమ్ స్పాట్ వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

గుంటూరు క్రైమ్, నవంబర్14, ప్రభాతవార్త: నేర స్థలంలో సాక్ష్యాధారాల సమగ్ర సేకరణకు కోసం ఆధునీకరించిన ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏవైనా నేరాలు జరిగినప్పుడు, ఆ నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాల సేకరణ కొరకు గుంటూరు జిల్లాకు 06 ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలను కేటాయించడం జరిగింది. ఈ 6 వాహనాలు క్లూస్ టీం విభాగం వారు మానిటర్ చేసే విధంగా 6





పోలీస్ సబ్ డివిజన్లకు ఒక్కో పోలీస్ సబ్ డివిజన్ కు సంబంధించి ఒక్కో వాహనం పని చేసే విధంగా కేటాయించడం జరిగిందన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సదరు ఆధునీకరించిన 06 క్రైమ్ స్పాట్ వాహనాలను పరిశీలించి, నేర స్థలంలో సాక్ష్యాధారాల సమగ్ర సేకరణ కొరకు సమర్థవంతంగా ఈ వాహనాలను ఉపయోగించాలని ఎస్పీ సంబంధిత సాంకేతిక సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఏదైనా నేరం జరిగినప్పుడు నేరం జరిగిన విధానాన్ని, నేరం చేసిన వారిని తెలుసుకోవడానికి సదరు నేర స్థలంలో లభించే సాక్ష్యాధారాల సేకరణ ఎంతో ప్రాముఖ్యమైనది. వీటిని జిల్లా క్లూస్ టీమ్ వారు సేకరిస్తారు. సాక్ష్యా ధారాలను అత్యంత శ్రద్ధగా, క్షుణ్ణంగా పరిశీలించి సేకరించవలసి ఉంటుంది. ఈ పని కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పరికరాలను ఉపయోగించవలసి ఉంటుందని,అటువంటి పరికరాలను అన్నిటిని ఒకే వాహనంలో పొందుపరచి "క్రైమ్ స్పాట్ వాహనాలు" గా రూపుదిద్దడం జరిగినదని వెల్లడించారు.రాష్ట్ర పోలీస్ శాఖ జిల్లాకు కేటాయించిన ఈ క్రైమ్ స్పాట్ వాహనాల ఆధారంగా సాంకేతిక బృందం వేగంగా నేర స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుంది, ఈ వాహనాల్లో రక్తపు నమూనాలను సేకరించడానికి, వేలు ముద్రలను తీయడానికి, నేర స్థలాన్ని భద్రపరచడానికి, సేకరించిన సాక్ష్యాలను పరిరక్షించడానికి, ఫోటోలు తీయడానికి, డ్రాయింగ్ వేయడానికి ఉపయోగపడే పరికరాలతో పాటు ఇతర అనేక రకాల సాంకేతిక పరికరాలున్నాయన్నారు.ఈ క్రైమ్ స్పాట్ వాహనాలు జిల్లాకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ వాహనాలు రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ వారి పర్యవేక్షణలో పనిచేస్తాయి.ప్రతి వాహనంలో ఒక డ్రైవర్ మరియు ఒక సాంకేతిక నైపుణ్యం కలిగిన పోలీస్ సిబ్బంది ఉంటారు. ప్రతి వాహనానికి బిశిళీ సదుపాయంతో పాటు, ప్రత్యేక సాఫ్ట్వేర్ కలిగి నేర స్థలంలో సాక్ష్యాధారాల సేకరణలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు జిల్లా అదనపు ఎస్పీలు, జిల్లా డీఎస్పీలు, జిల్లా లీగి శి। శ్రీహరి రెడ్డి, జిల్లా క్లూస్ టీమ్ విభాగ ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్య బలోపేతం
## టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ స్ఫూర్తిదాయకం: గుంటూరు 'తూర్పు' ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, నవంబర్ 14 ప్రభాతవార్త : పిల్లలు దేశ నిర్మాణశిల్పులని, వారే దేశానికి బంగారు భవిష్యత్తు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పండిట్ నెహ్రూ ఆశయాల సాధనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పాఠశాల కిట్లను విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించారని చెప్పారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థుల్లో సామర్థ్యాలు తెలుసుకునేందుకు టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి దేశానికే రోల్ మోడల్ గా నిలిచారని తెలిపారు. కార్పొరేటర్ చీష్టి, ప్రిన్సిపాల్ నసీమ, జావీద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గ్రీవెన్స్... నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్ నవంబర్ 14 ప్రభాతవార్త : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ప్రజల సమస్యలు, వారి అర్జీల స్వీకరణ, సత్వర పరిష్కారం ఇవన్నీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న గ్రీవెన్స్ డే లో భాగమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఈ గ్రీవెన్స్ కు అవినీతి ఫిర్యాదులు, ట్రాన్స్ఫర్లు, పెన్షన్లు, పోలీస్ సమస్యలు, వస్తువుల పోగొట్టుకోవడం, అభివృద్ధి పనుల లోపాలు, రోడ్లు, డ్రైన్లు లేకపోవడం, శివారు ప్రాంతాల్లో దొంగతనాలు వంటి సమస్యలు తెలిపారు.వాటిలో చాలావరకు సత్వరమే పరిష్కరిస్తున్నామని, మిగతావాటిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఉన్నామని చెప్పారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, మారుమూల ప్రాంతాల వరకు కూడా రోడ్లు వేశామని, జిటి రోడ్ వంటి ప్రధాన రహదారుల విషయమై ఆర్ అండ్ బి శాఖ ఇప్పటికే అంచనాలు రూపొందించి, నిధుల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.భారీ వాహనాల రాకపోకల వల్ల జేకేసి కాలేజి వంటి రోడ్లు ధ్వంసం అవుతున్నందున, వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకున్నామని, పోలీసులు, ఆర్టీవో అధికారులకి అవసరమైన దిశానిర్దేశం చేసినట్లు వెల్లడించారు.ప్రజలకు సేవ అందించడంలో సహకరిస్తున్న అధికారులు, సిబ్బంది మరియు కార్యకర్తలందరికీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు.



# గుంటూరు వార్త

తాజా వార్తల కోసం వార్త.కామ్ క్లిక్ చేయండి

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలి: జిల్లా ఎస్పీ

గుంటూరు క్రైమ్, నవంబర్14, ప్రభాతవార్త: భద్రతా పరమైన చర్యలను కట్టుదిట్టం చేసి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపండి అని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు. ఢిల్లీ పేలుళ్ల ఘటనను దృష్టిలో పెట్టుకుని గుంటూరు జిల్లా యొక్క ప్రాముఖ్యతను బట్టి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపారు.ప్రజలను వేధిస్తున్న రికవరీ ఏజెంట్లను బైండ్ ఓవర్ చేసి, ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా చిన్న చిన్న లోన్లు ఇచ్చే సంస్థల యజమానులకు అవగాహన కల్పించాలని వివరించారు.పోలీస్ స్టేషన్ అధికారి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో క్షుణ్ణంగా నిఘా కలిగి ఉండాలి బాధ్యత వహించాలన్నారు. ఢిల్లీలో బాంబు పేలుళ్ల ఘటనను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో మొదలు చర్యలను కట్టుదిట్టం చేయాలని, సీఎం,మాజీ సీఎం నివాసాలు, హైకోర్టు, సచివాలయం మొదలగు సున్నితమైన ప్రాంతాలలో భద్రత విభాగం వారి ద్వారా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని,వివిపీ, వివిఐపీలు వెళ్లే మార్గాలను ఎప్పటికప్పుడు భద్రతా విభాగం వారితో క్షుణ్ణంగా తనిఖీ చేయిస్తూ ఉండాలని. ఆయా మార్గాల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సీఎం, మాజీ సీఎం, హైకోర్టు, సెక్రటేరియట్ మొదలగు అత్యంత భద్రత కలిగిన ప్రదేశాలకు సంబంధించి ప్రతి రెండు నెలలకు ఒకసారి భద్రతా సమావేశం నిర్వహించి, ఎటువంటి నిర్లక్ష్యం చూపకుండా భద్రత పరమైన తనిఖీలు క్షుణ్ణంగా చేపట్టి, తనిఖీలకు సంబంధించి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామానికి, మండలానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాలని. ఆయా గ్రామంలో, మండలంలో ఉన్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు, హిస్టరీ షీట్లు, ఎన్నికల సమయంలో కేసులు కలిగి ఉన్నవారిని పిలిపించి వారు ఎటువంటి చట్ట వ్యతిరేకమైన పనుల్లో పాల్గొనకుండా వారికి అవగాహన కల్పించి, వారిని బైండ్ ఓవర్ చేయాలని,సున్నితమైన ప్రాముఖ్యమైన గ్రామాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ ఉండాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలు, ర్యాగింగ్, సైబర్ నేరాలు మొదలు వాటిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రాముఖ్యమైన 10 మంది నేరస్తులను గుర్తించి, వారిని బైండ్ ఓవర్ చేసి, వారు మరల నేరాలకు పాల్పడితే వారి మీద చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, పీడీ చట్టం ప్రయోగించాలన్నారు. వారు ఏదైనా కేసులో బెయిల్ పై ఉంటే ఆ బెయిల్ ని కూడా రద్దు చేయించడానికి చర్యలు తీసుకోవాలని వెల్లడించారు.

పోలీస్ స్టేషన్ సిబ్బందికి ప్రతిరోజు ఉదయం,సాయంత్రం రోల్ కాల్ నిర్వహించి, వారు చేస్తున్న విధుల గురించి ఆరా తీసి, వాటి పురోగతిని తెలుసుకోవాలని తెలిపారు.డయల్ 112 కాల్స్ పట్ల ప్రత్యేక దృష్టి సారించి పట్టణ ప్రాంతాల్లో 10 నిమిషాల్లో,గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో సదరు ఫోన్ కాల్ కి అటెండ్ అయ్యి, ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. కోర్టు కేసులకు, పిటిషన్లకు సంబంధించి ఇచ్చే కౌన్సిలను గవర్నమెంట్ ప్లీడర్ సలహాలతో సరైన సమాచారం పొందపరచి, సమగ్రంగా సమర్పించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ డ్రైవ్ నిర్వహించి, బహిరంగ మద్యపానం చేయడానికి తగ్గించాలి. అదేవిధంగా పోలీస్ స్టేషన్ అధికారులు, సంబంధిత డీఎస్పీలు విజిబుల్ పోలీసింగ్ లో పాల్గొని, ప్రజలకు పోలీసు వారు అందుబాటులో ఉన్నారని భరోసా కల్పించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను కనిపెట్టి, అక్కడ బ్లాక్ స్పాట్స్ గా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. భారత జాతీయ రహదారుల అథారిటీ వారి సహకారంతో సర్వీసురోడ్డు నుండి హైవేలపై ప్రవేశించే మార్గాల వద్ద స్పీడ్ బ్రేకర్లను గాని, జిగ్జాగ్ లైన్లు గాని, స్టాప్ బోర్డులు గాని ఏర్పాటు చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తోపాటు జిల్లా అదనపు ఎస్పీలు బిజు రమణమూర్తి(అడ్మిన్), తిగిజు రవికుమార్ ,తి.హనుమంతు(ఎఆర్), డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మధుమేహం పై అవగాహన, ఉచిత వైద్య శిబిరం

గుంటూరు వెస్ట్ నవంబర్ 14 ప్రభాతవార్త : వరల్డ్ డయాబెటీస్ డే సందర్భంగా గుంటూరు సిటీ డయాబెటిక్ ఫెడరేషన్ మరియు లలితా హాస్పిటల్ సంయుక్తంగా లలితా హాస్పిటల్ ప్రాంగణంలో మధుమేహం పై అవగాహనా మరియు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని లలితా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. వి. రాఘవ శర్మ తెలిపారు. ఈ సంవత్సరం హూ వరల్డ్ డయాబెటిస్ డే థీమ్ "డైబెట్స్ అక్రాస్ లైఫ్ స్టేజిస్ " మధుమేహం చిన్ననాటి నుంచి వృద్ధాప్యం వరకు జీవితంలోని అన్ని దశలను ప్రభావితం చేయగల వ్యాధి. మధుమేహం తో జీవించే ప్రతి ఒక్కరికీ సమగ్ర వైద్యసేవలు, సహాయక వాతావరణం, ఆరోగ్యాన్ని, గౌరవాన్ని మరియు స్వీయనిర్వహణను ప్రోత్సహించే పాలసీలు అందుబాటులో ఉండాలి అనే దానిపై దృష్టి సారిస్తుందని హూ తెలిపింది.

ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ఉచిత షుగరు, రక్తపోటు పరీక్ష, ఎత్తు, బరువు చూసారు. ఈ శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మొత్తం 340 మంది ఈ ఉచిత పరీక్షా సేవలను పొందారు. శిబిరం వివరాలు: 1. మధుమేహం కోసం పరీక్షి ంచిన వారు: 340, కొత్తగా గుర్తించిన కేసులు: 30. 2. రక్తపోటు పరీక్షి ంచిన వారు: 340, కొత్తగా గుర్తించిన హైపర్టెన్షన్ కేసులు: 15ఈ శిబిరం ద్వారా మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి సంబంధిత ప్రమాదకర వ్యాధులను తొలిదశలో గుర్తించడం, మరియు వాటిపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డయాబెటిస్ ఉన్నవారికి హార్ట్ అటాక్లు, బ్రెయిన్ స్ట్రోక్లు వచ్చే ప్రమాదం మాత్రమే కాకుండా, కిడ్నీ ఫెయిల్యూర్, కంటిచూపు కోల్పోవడం, అలాగే పీరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ మరియు డయాబెటిక్ ఫుట్ కారణంగా కాళ్లు కోల్పోయే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి తీవ్రమైన సమస్యలను నివారించడానికి ప్రతి సంవత్సరం రిస్క్ ఫ్యాక్టర్ చెకప్ చేయించుకోవడం, అలాగే సరైన ప్రివెంటివ్ స్ట్రాటెజీస్ పాటించడం చాలా ముఖ్యము. ముందస్తు గుర్తింపు, జీవనశైలి మార్పులు మరియు సరైన వైద్యపరమైన నియంత్రణ ద్వారా డయాబెటిస్ కారణంగా కలిగే అనేక సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.ఈ శిబిరంలో మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. వి. రాఘవ శర్మ, న్యూరాలజి విభాగాధిపతి డా. పి. విజయ, సీనియర్ డయాబెటాలజిస్టులు డా. పద్మావతి దేవి, డా.రామకుమార్, డా.ఈదర కృష్ణమూర్తి, బి.వి.సుధీర్ , డా.బి.విజయబాబు, వైద్యులు మారియు సంఫార్మా సిబ్బంది అజ్మత్ మొదలగువారు పాల్గొన్నారు.సామాజిక ఆరోగ్యానికి సేవ చేయడం, ప్రజల్లో ఆరోగ్య విజ్ఞానాన్ని పెంపొందించడం లక్ష్యంగా లలితా హాస్పిటల్ ఇటువంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తోందని హాస్పిటల్ ప్రతినిధులు




## భారత ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

గుంటూరు వెస్ట్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామక్రిష్ణ గవాయ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16 న మంగళగిరిలోని సి కె కన్వెన్షన్ లో భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారత రాజ్యాంగంపై నిర్వహించే కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సెషన్ జడ్జీ బి.సాయి కళ్యాణ చక్రవర్తి , హై కోర్ట్ బార్ అసోషియేషన్ అధ్యక్షులు చిదంబరం , జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా , జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా పరిశీలించారు. ప్రధాన వేదిక , సీటింగ్ , పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు. ట్రాఫిక్ సమస్యలు ఎక్కడా తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని , అధికారులందరు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హనుమంత రావు , డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఏ పి ఎస్ పి డి సి ఎల్ ఏ.ఈ.డి ఏ. మల్లిఖార్జున, ఆర్ టి సి డి యం కార్తికేయ , ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస మూర్తి , డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ , డిఎస్ఓ కోమలి పద్మ , అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్.హనుమంతు , హై కోర్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కె.సత్యానంద రావు , న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## 16న 'అవగాహన' లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,నవంబర్ 14,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 15సంవత్సరాలనుండి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం వెరికోస్ వెయిన్స్,వాసూ క్యులర్ వ్యాధులపై ఆరోగ్యసభ నిర్వహిస్తున్నట్లు సంస్థకార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఈ ఆరోగ్యసభలో వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ విజయ్కుమార్ విష్ణు మొలకల ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.మన డాక్టర్ మన వద్దకే అంటూ అవగాహన సంస్థ నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో ఆరోగ్యాభిలాషులందరూ పాల్గొనాల్సిందిగా సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING (Autonomous)
Chowdavaram, Guntur-522019
M.TECH. SPOT ADMISSIONS
Applications are invited from eligible candidates for admission into I-Year M.Tech. courses. Applications should be obtained from the College Office from 16.11.2025 to 17.11.2025. Filled in applications along with copies of relevant certificates and non-refundable Registration fee of Rs.1,000/- for APPGECET 2025 Qualified Candidates and Rs.1,500/- for Not-Qualified / Not Appeared in APPGECET-2025 Candidates in cash or by DD drawn in favour of the College can be submitted in the College Office in person between 10.00 am to 4.00 pm on or before [illegible]. The eligibility and admission will be as per Government rules. Tuition Fee shall be paid as per the Govt. Orders. Selected list will be displayed on the College website and Notice Board as per rules. Please go through the College website www.rvrjcce.ac.in for further details.
Dt: 14-11-2025 Sd/- PRINCIPAL

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING (Autonomous)
Chowdavaram, Guntur-522019
ADMISSION NOTIFICATION FOR FIRST YEAR M.TECH. CATEGORY-B SEATS
Applications are invited from eligible candidates for admission into I-Year M.Tech., under 30% 'B' Category seats (which includes 15% Management Quota + 15% NRI Quota) for the academic year 2025-26 for the following courses.

| M.Tech | CSEG | STRC | PSEG | VLSI | AIDS | MCDG |
|---|---|---|---|---|---|---|
| Sanctioned intake | 06 | 06 | 06 | 06 | 06 | 06 |
| Category 'B' Seats (30%) | 02 | 02 | 02 | 02 | 02 | 02 |

Applications can be obtained from the College Office from 16.11.2025 TO 17.11.2025. Filled in applications along with copies of relevant certificates and non-refundable Application / Registration fees of Rs.1200/- for APPGECET-2025 qualified candidates and Rs.1600/- for APPGECET-2025 non-qualified / not appeared candidates in cash or by DD drawn on any nationalized bank in favour of the College, shall be submitted in the College Office in person between 10.00 am to 4.00 pm or by post, so as to reach on or before 17.11.2025. Applications can be submitted through online also. The eligibility and admission will be as per Government rules. Tuition Fee shall be paid as per the Govt. Orders. Selected list will be displayed on the College website and Notice Board as per rules. Please go through the College website www.rvrjcce.ac.in for further details.
Chowdavaram, 14-11-2025. Sd/- SECRETARY & CORRESPONDENT

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 0891-2576003
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో వడ్లపూడి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : శ్రీ బండ్ల పృథ్వీ రాజ్ (ఋణగ్రహీత), తండ్రి : బండ్ల కాంతారావు, డి.నెం.6-37-4/3, ఎల్.వి. నగర్, రోడ్డు నెం.4, డ్రైవర్స్ కాలనీ, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : బండ్ల కాంతారావు, 7-6-1032, 1/4వ లైన్, వెంగళరావు నగర్, మార్స్ పబ్లిక్ స్కూల్ దగ్గర, గుంటూరు - 522002.వేరొక చిరునామా: శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : బండ్ల కాంతారావు, ఫ్లాట్ నెం.జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, పవన్ హైట్స్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం - 530046. (బరోడా హోమ్ లోన్ (టెర్మ్లోన్) ఖాతా నెం.24230600005867)

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 13-06-2024 | 10-09-2024 | 12-09-2024 | 03-10-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.09.06.2024 నాటికి రూ.39,64,946/- + అన్సర్వీస్డ్ వడ్డీ మరియు తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:
షెడ్యూలు-ఎ: విశాఖపట్నం జిల్లా, గాజువాక జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.36/పి మరియు పట్టా నెం.308, ప్లాట్ నెం.1 లోని 500 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపున 267 చ॥గ॥లు లేదా 223.246 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన స్టిల్ట్ (పార్కింగ్ కొరకు) మరియు క్రింది మరియు మొదటి మరియు రెండవ మరియు మూడవ అంతస్తులతో కూడిన పవన్ హైట్స్ అను పేరు గల గ్రూప్ హౌస్ / అపార్ట్మెంట్నకు హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : సరిపల్లి గోవిందరావు గారికి చెందిన ఆస్తి, పడమర : షేక్ గుల్షాన్, భర్త: అన్సర్ గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : గోర్జా. ఈ హద్దుల మధ్య కొలతలు : తూర్పు : 50 అ॥లు లేదా 15.24 మీ॥లు, దక్షిణం : 60 అ॥లు లేదా 18.29 మీ॥లు, పడమర : 30 అ॥లు లేదా 09.14 మీ॥లు, ఉత్తరం : 60 అ॥లు లేదా 18.29 మీ॥లు.
షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తిలోని 193.575 చ॥గ॥లు లేదా 161.853 చ॥మీ॥ల డెవలపర్స్ వాటా విస్తీర్ణంలో 36.71 చ॥గ॥లు లేదా 30.694 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "పవన్ హైట్స్" క్రింది అంతస్తు నందు 1144 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ ప్రదేశంతో గల సెమి ఫినిష్డ్ నివాస యూనిట్ ఫ్లాట్ నెం.జిఎఫ్-1 నకు హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.3008/2023, తేది.20.05.2023 ప్రకారం శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : శ్రీ బండ్ల కాంతారావు గారి పేరున రిజిస్టరు కాబడినది.
తేది : 03-10-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 0891-2576003
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : 1. మెస్సర్స్ ఆల్ఫా కన్స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. వేరొక చిరునామా: మెస్సర్స్ ఆల్ఫా కన్స్ట్రక్షన్స్, ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ప్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. 4. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్స్ట్రక్షన్స్ యొక్క పార్ట్నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426.(ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం.36560400000105, టెర్మ్లోన్ -1 అకౌంట్ నెం.36560600009301 & టెర్మ్లోన్ -2 ఖాతా నెం.36560600010848).

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 02-11-2024 | 4 ఆస్తుల లాంఛనాత్మక స్వాధీనత 3 వేరు వేరు తేదీలలో తీసుకోబడినవి. 1. 25.03.2025 2. 04.04.2025 3. 22.08.2025 | 1. 29.03.2025 2. 08.04.2025 3. 23.08.2025 | 30-09-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.06.10.2024 నాటికి రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ, లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం.1: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ పరిధిలో, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, రాంబిల్లి మండలం యొక్క హరిపురం గ్రామం వద్ద ఎస్.నెం.లు 1-1,1-2,1-4,1-5,1-7,1-8,1-9,1-10,1-11,3-1,3-2,3-3,3-5,3-6 ద్వారా డిటిసిపి ఎల్.పి.నెం.12/2009/వి ఆమోదం పొందిన "సువర్ణ కుటీర్" లే అవుట్ లోని 240 చ॥గ॥లు లేదా 207.12 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.125 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.126, దక్షిణం : ప్లాట్ నెం.130, పడమర : ప్లాట్ నెం.124, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు రోడ్డు.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.4546/2013, తేది.21.12.2013 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.
ఐటమ్ నెం.2: పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, దేవరపల్లి గ్రామం మరియు పంచాయితీ పరిధిలో, దేవరపల్లి గ్రామం, 10వ వార్డు, ఆర్.ఎస్.నెం.838, 839, C No.1128/2008/R2 LP No.116/2008/R ఆమోదం పొందిన లే అవుట్ లోని 200 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.39 మరియు అందు డి.నెం.10-237 తో గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.38, పడమర : పాలకోడేటి పీపుల్ యొక్క భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.40.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.245/2012, తేది.20.01.2012 ప్రకారం శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ యలమంచిలి నరసింహారావు గారి పేరున రిజిష్టరు అయినది.
ఐటమ్ నెం.3: గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియా, నరుకుళ్ళపాడు గ్రామ డి.నెం.89/3 లోని 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు లేదా 121.4 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : పోతుపాలెం సుబ్బారావు గారి తాటాకు ఇల్లు, దక్షిణం: 1.1/2 చ॥గ॥ల దారి, పడమర : ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : ఇనకొల్లు యోగానందం గారి ఆస్తి.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.998/2014, తేది.26.05.2014 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.
ఐటమ్ నెం.4: గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, అమరావతి గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, రజక బజారు, 4వ వార్డు, సమీప డి.నెం.79 లోని 157.7 చ॥గ॥లు లేదా 132.108 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సర్కార్ బజారు, దక్షిణం : తోరటి కృష్ణవేణి, పురిపర్తి వెంకాయమ్మ మరియు తురగా నాగేంద్రం వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము, పడమర: పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరులు మరియు పెనుమర్ల యాదగిరి వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.547/2006, తేది.26.04.2006 ప్రకారం శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పెనుమర్ల సుబ్బారావు గారి పేరున రిజిష్టరు అయినది.
తేది : 30-09-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

## వికాస్ స్కూల్స్‌లో బాలల దినోత్సవ వేడుకల సందడి

చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని వికాస్ స్కూల్స్‌లో అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు చెస్, డ్రాయింగ్, గేమ్స్, స్పెల్ బీ వంటి పలు సృజనాత్మక మరియు విజ్ఞానపరమైన పోటీలను నిర్వహించారు.



విజేతలైన విద్యార్థులకు మెడల్స్, ట్రోఫీలు మరియు ప్రత్యేక బహుమతులను డైరెక్టర్ దండా రోజశ్రీ అందజేస్తూ అభినందించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన నృత్యాలు, హృద్యమైన పాటలు, ప్రేరణాత్మక ప్రసంగాలు వంటి అద్భుతమైన సాంస్క ృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత అందాన్ని చేర్చాయి. అదేవిధంగా, డైరెక్టర్ పవన్ కుమార్ విద్యార్థులకు వారి లక్ష్యాలు, హక్కులు, బాధ్యతలపై సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ దండా పవన్ కుమార్ , దండా రోజాశ్రీ , ప్రిన్సిపల్స్ శ్యాంబాబు, సురేష్ బాబు, అకాడమిక్ డీన్ ఆంజనేయ ప్రసాద్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోలిరెడ్డిపాలెం ఆంజనేయ స్వామి ఆలయంలో స్వాములకు సద్ది



చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణం, నరసరావుపేట రోడ్డులోని, పోలిరెడ్డిపాలెం నందు వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి గుడి వద్ద కార్తిక మాసం సందర్భంగా దివంగత తేళ్ళ హరిప్రసాద్ రావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు తెలుగుదేశం పార్టీ నాయకులు తేళ్ల శ్రీధర్ తేళ్ళ సుధీర్ ఆధ్వర్యంలో గత గతకొద్ది రోజులుగా మాల ధరించిన 550 మంది స్వాములకు సద్ది వితరణ ఏర్పాటుచేయడం జరిగింది. ఈరోజు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు, అభయాంజనేయ స్వామి వారి భక్త బృందం, తదితరులున్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలినాటి బాలల దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) నిర్వహించారు.



మున్సిపల్ కమీషనర్ పి.శ్రీహరి బాబు ,గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు వారోత్సవాలను ప్రారంభించారు. కమీషనర్ మాట్లాడుతూ పుస్తక పఠనానికి మించిన మంచి అలవాటు మరొకటి లేదన్నారు. గ్రంథాలయంలో చదివి అనేకమంది పేదలు ఉన్నత ఉద్యోగాలు సాధించారన్నారు. తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ స్థానిక గ్రంథాలయంలో అన్ని సదుపాయాలున్నాయన్నారు. తొలుత జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వేంకట రమణయ్య, పాతూరి నాగభూషణం చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జూనియర్ విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్, సీనియర్లకు పుస్తక సమీక్ష రాయడం అంశాలపై పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కారుమంచి శివరావు, గోరంట్ల నారాయణ, టి.ప్రతాపరెడ్డి మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు సిబ్బంది సరోజినీ,అచ్చమ్మ, సలోమి, సాంబిరెడ్డి, వివిధపాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## అబ్దుల్లా బాషా బాబా ఉరుసు



చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ మండలం పోతవరంలోనీ దర్గాలో వేంచేసి ఉన్న అబ్దుల్లా బాషా బాబా గారి 74వ ఉరుసు మహోత్సవమునకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొన్నారు. బాబా దివ్య సమాధిని సందర్శించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జర్నలిస్టు మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా గారు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్ గారు, టీడీపీ నాయకులు గట్టినేని రమేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్ బేరింగ్ మోలాలి పోతవరం గ్రామ నాయకులు హజరత్ అలీ, మాజీ ఎంపీటీసీ మున్నా, మాజీ సర్పంచి సైదులు, బాజీ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్



చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డుల్లో పండరీపురం, శారద హైస్కూల్ రోడ్డు, పెదనందిపాడు రోడ్డు, వేలూరు రోడ్డు, సి ఆర్ కాలనీ మెయిన్ రోడ్డు,మెయిన్ సెంటర్లు పారిశుధ్య పనులను చైర్మన్ రఫ్ఫాని పరిశీలించారు. ప్రజలకు పారిశుద్ధ్య రీత్యా ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులైన శానిటరీ ఇన్స్పెక్టర్లకు చైర్మన్ ఆదేశించారు.

## పాతప్రభుత్వ వైద్యశాల స్థలంలో తల్లి,పిల్లల హాస్పటల్, ట్రామా కేర్, బ్లడ్ బ్యాంక్ నిర్మించాలని 'గ్రీవెన్స్'లో వినతి



చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్( గ్రీవెన్స్) లో పత్తిపాటి పుల్లారావును కలిసి చిలకలూరిపేట రిజిస్ట్రార్ ఆఫీస్ పక్కన ఉన్న పాత గవర్నమెంట్ హాస్పిటల్ స్థలంలో ప్రభుత్వ తల్లి, పిల్లల హాస్పిటల్, ట్రామా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. "చిలకలూరిపేట ప్రభుత్వ తల్లి, పిల్లల హాస్పిటల్ నిర్మాణ సాధన కమిటీ" గౌరవ అధ్యక్షుడు జమాల్ భాషా, అధ్యక్షుడు చేవూరి కృష్ణమూర్తి, కార్యదర్శి నాయుడు శివకుమార్ ,మరియు పేలూరి రామారావు కలసి పురుషోత్తపట్నం శివారు చిలకలూరిపేట గ్రామ కంఠంలో ఉన్న పాత గవర్నమెంట్ హాస్పిటల్ (20సెంట్లు) స్థలంలో ప్రభుత్వ తల్లి పిల్లల హాస్పిటల్ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు.

## బీహార్‌లో ఎన్డీయే ఘన విజయం పట్ల పేట నేతల సంబరాలు



చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట నాయకులుఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో బీహార్ సాధారణ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయ్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు తదుపరి చిలకలూరిపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు కోట పవన్ కుమార్ గాంధీ, ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా సెక్రెటరీ గట్టా హేమ కుమార్, పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి గుజ్జు మహేష్, మీడియా ఇన్చార్జి రావికింది రామకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సుభాని,చిలకలూరిపేట రూరల్ మండలం ప్రోగ్రామ్ ఇన్చార్జి ఉప్పల భాస్కరరావు, మాజీ జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, మాజీ రూరల్ మండల అధ్యక్షులు తక్కెర పుల్లారావు, పట్టణ కార్యదర్శి బొమ్మ బాలకృష్ణ, ఆఫీస్ ఇంచార్జి జోలాపురం రాయుడు,బిజెపి నాయకులు వాసు,మాజీ పట్టణ అధ్యక్షులు దడబడ పుల్లయ్య తదితరులున్నారు.

## అపహరణకు గురైన 7 సెల్‌ఫోన్లు రికవరీ. బాధితులకు అందజేత

చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సమయాల్లో పోయినటువంటి 7 సెల్‌ఫోన్‌లను అర్బన్ పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. ఈ మేరకు, రికవరీ చేసిన ఆ సెల్‌ఫోన్‌లను అర్బన్ సిఐ పి. రమేష్ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్న బాధితులకు అప్పగిం చడమైనది .సెల్‌ఫోన్‌లు తిరిగి దక్కించుకున్న బాధితులు, సీఐ రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పల్నాడు జిల్లా వార్త



## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పత్రాల పంపిణీ

నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : పట్టణానికి చెందిన 170మంది లబ్దిదారులకి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణ పత్రాలు అందించారు.



లబ్దిదారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు గృహ నిర్మాణ పత్రాలను అందించటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల ఇంటి నిర్మాణలు పేద వారి కోసం ప్రారంభించటం జరిగిందన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో 2029 నాటికి అన్ని పేద కుటుంబాలకు గృహాలు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్రం లబ్దిదారులకు రూ.2.5లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2లక్షలు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా లబ్దిదారులకు 20 టన్నుల ఇసుక ఉచితంగా అందించి నిర్మాణవ్యయం తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. పురపాలక సంఘ పరిధిలో 170గృహాలు శాంక్షన్ కావటం సంతోషమన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు కమీషనర్ జస్వంతరావు, హౌసింగ్ అధికారులు ఉన్నారు.

**జెడ్పి పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణి**

స్థానిక శంకరభారతీ పురం జెడ్పి పాఠశాలలో విద్యార్థినులకు నూతన సైకిళ్ళను ఎస్‌బిఐ సిఎస్ఆర్ ఫండ్స్‌తో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అందించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోలహలంగా టిడిపి నాయకుల ప్రమాణ స్వీకారం

నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ యూనిట్, గ్రామ బూత్ ఇంఛార్జీలప్రమాణ స్వీకార మహోత్సవం స్ధానిక టౌన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు హాజరయ్యారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి నల్లపాటి రాము, సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా , రాష్ట్ర గ్రంథలయ సంస్ద చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, విశ్వేశరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.



ఎమ్మెల్యే అరవిందబాబు నాయకులచే ప్రమాణస్వీకారం చేయించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్దిదారులకు అందించి అండగా నిలవాలని ఎమ్మెల్యే నాయకు లకు సూచించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బాలల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ....**

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం జొన్నలగడ్డ, రంగారెడ్డి పాలెం గ్రామాలలో పర్యటించి బాలలదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాలలోని అంగన్‌వాడి, ప్రాథమిక పాఠశాలలో విద్యార్దులను కలిసి వారికిప్రభుత్వం అందిస్తున్న వివిధ కార్యక్రమాలు వివరించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రాము పాల్గొన్నారు.

## గోళ్ళపాడులో ఉచిత వైద్యశిబిరం



నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : పల్నాడు జిల్లా గోళ్ళపాడు గ్రామంలో శుక్రవారం శకుంతల వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. శుక్రవారం వైద్య శిబిరం వివరాలను హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలిపారు. శకుంతల వైద్యశాలలో అందించే వైద్య సేవలను, ముఖ్యంగా కోత, కుట్లు లేకుండా పొరపాటున పొట్టలోకి వెళ్లే చికెన్ ఎముకలు, గుండు పిన్నులు వెలికి తీయటం, కామెర్లు వంటి వాటికి ఆధునిక వైద్య శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఐలా శ్రీనివాస్ కోరారు.

## మధుమేహ వ్యాధిపై రెడ్‌క్రాస్ అవగాహన సదస్సు



నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : మధుమేహం వ్యాధిపై రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్దులు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగప్రియా హాజరై మాట్లాడారు. మధుమేహం అనేది శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ స్ధాయి తగ్గడం వలన రక్తంలో చక్కెర స్ధాయిలు పెరగాటం జరుగుతుందన్నారు. ఇది దీర్ఘకాలిక వ్యాధిగా తెలిపారు. తరచూ అధిక దాహం,అతిమూత్రం,చూపు మందగించటం, బరువు తగ్గటం వంటివి ప్రధాన లక్షణలని పేర్కొన్నారు. అవసరానికి మించిఆహారం తీసుకోవద్దని ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు సూచించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ సృజన,వైస్ ఛైర్మన్ కేయంఎన్‌వి శ్రీనివాసగుప్తా, కోశాధికారి డాక్టర్ నందాల రాంప్రసాద్‌రెడ్డి, బత్తుల మురళి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

**బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు రెడ్‌క్రాస్ సేవ కార్యక్రమాలు...**

బాలల దినోత్సవం పురస్కరించుకుని రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కేసనుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం విద్యార్దుల కోసం నిర్వహించారు.ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు విద్యార్దులకు మిఠాయిలు,జామెంట్రీ బాక్సులు, పెన్నులు పంపిణి చేసారు. ఎంఏఎం విద్యసంస్దల డైరెక్టర్ శ్రావ్య, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ సంస్థకు 46మంది 'తిరుమల' విద్యార్థుల ఎంపిక



నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : ప్రఖ్యాతిగాంచిన ఇన్ఫోసిస్ సంస్దలో ఉద్యోగాలకు స్దానిక తిరుమల ఇంజనీరింగ్ విద్యార్దులు 241మంది హాజరయ్యారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డా.వైవి నారాయణ శుక్రవారం తెలిపారు. ఎంపికలకు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి వివిధ కళాశాలలకు చెందిన విద్యార్దులు హాజరయ్యారు. ప్రాంగణ ఎంపికలలో భాగంగా నిర్వహించిన రాత పరీక్ష తర్వాత 68విద్యార్దులు పర్సనల్ ఇంటర్వ్యూలకు హాజరుకావటం జరిగిందన్నారు. చివరిగా తమ కళాశాల నుండి 46మంది విద్యార్దులు ఉద్యోగాలకుఎంపిక అయ్యారని పేర్కొన్నారు. వారికి వార్షిక వేతనం రూ.3.60లక్షలు లభిస్తుందన్నారు. ఉద్యోగాలు సాధించినవిద్యార్దులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణతో పాటు కళశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ రావెల సత్యనారాయణ తదితరులు అభినందించారు.

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : స్దానిక లింగంగుంట్ల జెడ్పి శంకర భారతీపురం పాఠశాలలో శుక్రవారంబాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధికారులు డిప్యూటీ డిఈవో ఎస్‌ఎం సుభాని,ఎంఈవో, సి.ఐ సుభాషిణి తదితరులు పాల్గొని మాట్లాడారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. చిన్నారులు క్రమశిక్షణ తో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టమెంట్ అధికారులు ఎంవిఎస్ కో-ఆర్డినేటర్ సంతోషి, డిసిపివో శౌరిరాజు తదితరులు పాల్గొని మాదక ద్రవ్యాలు వంటివి ఎంతో ప్రమాదమో తెలిపారు. అత్యవసర సమయాల్లో ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 100సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు, బాలల భిక్షాటన, బాల కార్మిక చట్టాల గురించి వారు వివరించారు. విద్యార్దులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతాలకు ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు బహుమతులు అందించారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



ఈపూరు,నవంబర్14,ప్రభాతవార్త: 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముప్పాళ్ళశాఖ గ్రంధాలయం నందు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి స్కూల్ హెచ్‌ఎం ఎం. నాగేశ్వరరావునాయక్ బాలల దినోత్సవం పురస్కరించుకొని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంధాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి ఎస్. నాగలక్ష్మి,సిహెచ్ చిన్న అప్పారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీకి కార్యకర్తలే బలం,బలగం: జీవి, వర్ల రామయ్య, మక్కెన

వినుకొండ,నవంబర్14,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి కార ్యకర్తలే బలం,బలగం అని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు,తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్యలు అన్నారు. తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ, పట్టణ,మండల, క్లస్టర్,యూనిట్,గ్రామ,బూత్ స్థాయి నూతన కమిటీల అధ్యక్షులు,సభ్యుల పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమం స్థానిక గంగినేని కళ్యాణ మండపం నందు పండగ వాతావరణంలో అంగరంగవైభవంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య,చీఫ్‌విప్,స్థానిక ఎమ్మెల్యే జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హాజరై సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.



అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై వర్ల రామయ్య మాట్లాడుతూ ఐదేళ్ళు వైకాపా అరాచక పాలన అంతం చేయడంలో తెదేపా కార్యకర్తలు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజా సేవకు అంకితమై చిత్తశుద్ధితో పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జీ.వీ మాట్లాడుతూ మూడుసార్లు వినుకొండ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడంలో పార్టీ కార్యకర్తలు,నాయకుల కృషి ఎంతో ఉందన్నారు. గత వైకాపా పాలనలో వినుకొండలో తెదేపా నాయకులు,కార ్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేసినా సైనికుల్లా ధైర్యంగా పోరాడారని రుణం తీర్చుకోలేదన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లే,కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా తెలుసుకునేందుకు ప్రత్యేక సమయం కేటాయించి పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. తెదేపాలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు,సముచిత స్థానం ఉంటుందని అన్నారు. వినుకొండ నియోజవకర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా నాయకులు,కార ్యకర్తలు అండగా ఉండి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన,తెదేపా నియోజకవర్గ ఇంచార్జి మానుకొండ వరప్రసాద్,ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు,మార్కెట్‌యార్డు ఛైర్మన్లు,నీటిసంఘాల అధ్యక్షులు,సొసైటీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: జీ.వీ



వినుకొండ,నవంబర్14,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత ్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట నందు చీఫ్‌విప్ కా ర్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై పట్టణంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అర్జీలను జీ.వీకి అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు
## నేడు ప్రారంభించనున్న చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,నవంబర్14, ప్రభాతవార్త: నేడు పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా మైదానం నందు అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ చేతుల మీదుగా ప్రారంభం కానున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎన్.సురేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. 13 జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొంటారని ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.



మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలు విజయవంతం చేసేం దుకు గంగినేని ఫౌం డేషన్ వ్యవస్థాప కులు, త్రిపురాపురం మేజర్ డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏర్పాట్లలో ఎన్నార్టీ డివిజనల్ ఎస్‌జిఎఫ్ కో ఆర్డినేటర్ వై.వి చిరంజీవిరావు,వినుకొండ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు అంగటి బాజు,కార్యదర్శి గణప వీరాంజనేయులు,పీఈటి రాగుల రాధాకృష్ణమూర్తి,పాపచాని చిన్నామయ్య,కాకుమాను రాజేష్,మద్దం వెంకటేశ్వర్లు,ఎన్.వెంకటరత్నం,జి.చిన్న అంకారావు,మహేష్ తదితరులు పాల్గొన్నారని చెప్పారు.

## నేటి బాలలే రేపటి పౌరులు: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,నవంబర్14,ప్రభాతవార్త: బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొత్తపేట నందు గల చీఫ్‌విప్ జీ.వీ కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





జీ.వీ మాట్లాడుతూ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా ఏటా జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరిలో టాలెంట్ ఉంటుందని గుర్తించి కష్టపడితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్ల......**మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడాపోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ఎం.వి నాగబసవయ్య,ఉపాధ్యాయులు ఎల్.అంజిరెడ్డి, ఎల్.రామాంజిరెడ్డి,ఏ.సురేష్,కె.బి.ఎన్ శేఖర్,జి.చిన్నగోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నిమోనియా పై అవగాహన పెంచాలి



క్రోసూరు, నవంబర్ 14, ప్రభాతవార్త: శీతాకాలంలో నిమోనియా వ్యాధి తీవ్రంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని వైద్యాధికారిని సిరి చందన అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిమోనియా పై అవగాహన కరపత్రముల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ.. జ్వరం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది, ఆయాసం, ఛాతినొప్పి, శరీరం నీలం రంగులోకి మారడం, పిల్లల్లో మగత, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నిమోనియా అనుమానించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఫార్మసిస్ట్ ఫాతిమా, స్టాఫ్ నర్స్ అంజమ్మ, హెల్త్ సూపర్వైజర్ శివుడు, టీబీ సూపర్వైజర్ సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ ప్రేమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్లలో బాలికల ర్యాలీ

ముప్పాళ్ల , నవంబర్ 14, ప్రభాతవార్త: బాలల దినోత్సవం సందర్భంగా ముప్పాళ్ల ఎన్‌జిపి గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బాలికలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. భద్రతపై విద్యార్థినుల్లో చైతన్యం పెంపొందించేందుకు స్కూల్ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి, తరువాత ర్యాలీగా ఊర్లో ప్రచారం చేశారు.విద్యార్థినుల భద్రత, హక్కులు, విద్యా అవకాశాలపై అవగాహన కల్పిస్తూ,"హరాస్మెంట్‌కు కాద్దు,"బాలిక భద్రత మా భాధ్యత్త వంటి నినాదాలు ఇచ్చారు. చిన్నారుల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే సమాజం మొత్తం బాధ్యతతో ముందుకు రావాలంటూ ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలల హక్కులను కాపాడుకుందాం

క్రోసూరు, నవంబర్ 14. ప్రభాతవార్త: అందుకూరు హైస్కూల్లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మండల ఇంచార్జ తండు లక్ష ్మణ్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిస్టర్ డియానా మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలన్నారు.



బాగా చదివి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టాలని సూచించారు. సిబ్బంది సభ్యుడు బత్తుల బాబు మాట్లాడుతూ ఐరాస గుర్తించిన నాలుగు ముఖ్యమైన బాలల హక్కులు జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి హక్కు, భాగస్వామ్య హక్కుల గురించి విద్యార్థులకు వివరణ ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మారావు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. బాలల హక్కుల వడంబడిక ఆర్టికల్ 28 ప్రకారం విద్య హక్కు ప్రతి పిల్లవాడికి ఉందని తెలిపారు.తరువాత బాలల హక్కుల వారోత్సవాల గోడపత్రికలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. పవన్, భ్యుల, బాలబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొల్లూరులో గ్రంథాలయ వారోత్సవాలు

కొల్లూరు, నవంబరు 14,ప్రభాతవార్త: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ వేడుకలు శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ ఉప సర్పంచ్ దూళిపూడి గోపాలకృష్ణమూర్తి హాజరై ముందుగా గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. తదుపరి జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి గ్రంథాలయ అధికారి వై.రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర పోరాటంలో ప్రజలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. యువతకు గ్రంథాలయాలలో లభించే పుస్తకాల ద్వారా అపార జ్ఞానం కలుగుతుందన్నారు. ఉద్యోగ పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కొల్లూరు శాఖా గ్రంథాలయ అధికారి వై.రాంబాబు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు అందరూ గ్రంథాలయమును ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు పాఠశాల అయిన తర్వాత కొంత సమయం కేటాయించి గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్నట్లయితే మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. నవంబర్ 20వరకు జరుగు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విద్యార్థినీ, విద్యార్థులు అందరూ హాజరై వారోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు.



**అనంతవరంలో గ్రంథాలయ వారోత్సవాలు**

కొల్లూరు, నవంబరు 14,ప్రభాతవార్త: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా అనంతవరం శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం జవహార్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతవరం శాఖ గ్రంథాలయాధికారిని జి.కనకదుర్గ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.విజయ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞానం పెంపుదలకు గ్రంథాలయాల దోహదం

వేమూరు, నవంబరు 14, ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని వేమూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమానికి ఎంపియుపి ప్రధానోపాధ్యాయుని స్నేహలత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞానం పెంపుదలకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండి గ్రంథాలయాలకు వచ్చి దినపత్రికలు వార పత్రికలు పక్ష పత్రికలు ప్రతినిత్యం చదివే అలవాటు చేసుకోవాలని అన్నారు. తద్వారా వారు చదువుకునే పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలతో పాటు సామాజికపరమైన అంశాలపై కూడా అవగాహన పెరుగుతుందన్నారు. బాలల దినోత్సవం ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని లక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ ప్రకాష్, తదితరులు పాల్గొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల చేత ప్రతిజ్ఞ చేయించారు.



## ఆధునిక సాహిత్యంపై అవగాహన

రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: ఆధునిక సాహిత్యం తెలుసుకుంటే ఆధునిక సమాజ జీవన విధానం అర్థమవుతుందని చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ పత్తూరి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష సాహిత్యం సామాజిక విలువలు అనే అంశంపై సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సంబంధాలు, విలువలు, వ్యక్తిత్వ వికాసం అలవర్చుకోవాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యం కోసం దినపత్రికలు, సాహిత్య గ్రంథాలను చదవాలన్నారు. తెలుగు సాహిత్యం విద్యార్థులలో సామాజిక స్పృహను పెంచుతుందన్నారు. మానసిక వికాసం, విలువలు పెరుగుతాయని శ్రీనివాసులు తెలిపారు. తెలుగు భాషా సాహిత్యం జాతి ఉనికి, సంస్కృతి చరిత్రకు ఆధారమని ఆయన వివరించారు. ఎబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.సి.రవిచంద్రకుమార్ మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యం నేటి విద్యార్థులకు ఉత్తమ ఆలోచనలు, సామాజిక విలువలను నేర్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్డినేటర్ నర్సయ్య, తెలుగు అధ్యాపకుడు ఎం.భీమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు




## డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్



రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: క్రిమినల్ కేసులను డిసెంబర్ 13వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరిస్తామని ఎస్పిడి వెన్నెల చెప్పారు. శుక్రవారం రేపల్లె కోర్టు పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ లోక్ అదాలత్ విధి విధానాలను వెల్లడించారు. ఈ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.దేవిసాయి శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గీతా భార్గవి, రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకట గిరిధర్, రేపల్లె సిఐ మల్లికార్జునరావు, పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ కేసులను పరిష్కరించాలి

రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: అపరిష్కృతంగా నిలిచిన విచారణ కేసులను సత్వరమే పరిష్కరించాలని ఒంగోలు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు నమోదైన కేసుల గురించి తెలుసుకున్నారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్, పెండింగ్ ట్రైల్, ఎన్ బి డబ్ల్యు, లోక్ అదాలత్ కేసులను పరిశీలించి పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసులను పూర్తిగా పరిష్కరించాలని అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ ఆదేశించారు.



## అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి



రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: పట్టణంలోని అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని రేపల్లె కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గొరిపెని వెంకట సుబ్బారావు అన్నారు. శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వ్యవస్థ అభివృద్ధితోనే ఖాతాదారుల సంక్షేమం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, సహకార శాఖ అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె.దేవరాజు కోరారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులోని శ్రీ మాటూరు రామారావు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయ స్థలదాత కుమారుడు మాటూరు నాగ మురళీకృష్ణ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ దేవరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. నాగ మురళీకృష్ణ మాట్లాడుతూ నవంబరు 14న నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం విశేషమన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, విశ్రాంత లైబ్రేరియన్ కోట వెంకట సుబ్బారావు, శాఖా గ్రంథాలయ అధికారి కె.సుభాష్ చంద్ర బోస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రూ జయంతి



రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు జరిగాయి. ..46 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నెహ్రూ విశిష్టత గురించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవరాజ్, ఎస్ఎంసి ఛైర్ పర్సన్ ఎ.సుగుణకుమారి, సత్యరత్న, కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.రామకోటేశ్వరరావు, మురళీధరరావు, శ్రీనివాసరావు, లక్ష్మీప్రసన్న, సుబ్బారావు, బాలు, ఉమామహేశ్వరరావు, పల్లవి, దీప్తి పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలి

బాపట్ల, నవంబర్14, ప్రభాతవార్త: స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత సామాజిక శుభ్రతపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. నవంబర్ 19వ తేదీన వ్యక్తిగత మరుగుదొడ్ల దినోత్సవం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రుతువులు మారే సమయంలో ఆరోగ్య సూత్రాలు పాటించే విధానంపై ప్రజలను చైతన్య పరచాలన్నారు. ప్రజల ఆరోగ్యంగా ఉన్నప్పుడే నవ సమాజం నిర్మించగలమన్నారు. తద్వారా అభివృద్ధి వైపు ప్రజలు నడిచే అవకాశం ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాస్థాయి కార్యక్రమం నగరం మండలం ఎస్.వి.ఆర్ కళాశాలలో జరుగుతుందన్నారు. అధికారులంతా హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేము రాజు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాలకార్మిక వ్యవస్థ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి

బాపట్ల, నవంబర్14, ప్రభాతవార్త: బాల కార్మిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి బయట పిల్లలను క్షేత్రస్థాయిలో గుర్తించాలన్నారు.. 14 సంవత్సరాలలోపు బాల, బాలికలు దుకాణాలు, వాణిజ్య కేంద్రాలు, హోటల్స్, దాబాలు, బడ్డీ బంకులులో పనిచేయడం నేరమన్నారు. వారి చేత పనులు చేయిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీ పనితీరుపై సమగ్ర నివేదిక లేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. గడిచిన నెల రోజుల్లో కమిటీ పనితీరు సరిగా లేదన్నారు. పనిచేయకుండా ఏం చేస్తున్నారంటూ ఆరా తీశారు. అధికారులు పనితీరు మార్చుకోవాలన్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఆకస్మికంగా దాడులు నిర్వహించినప్పుడే బాలల హక్కులను పరిరక్షించగలరన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పని ప్రాంతాలలో సదస్సులు నిర్వహించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. గైర్హాజరైన కమిటీ సభ్యులు, నివేదిక లేకుండా సమావేశానికి వచ్చిన వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. చట్టం ఏం చెబుతుందో.. తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకట శివ ప్రసాద్, అదనపు ఎస్పీ పి జగదీష్ నాయక్, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

బాపట్ల, నవంబర్14, ప్రభాతవార్త: విద్యార్థులు దాతల సేవలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్వశిక్షాఅభియాన్ జిల్లా అకడమిక్ మోనిటరింగ్ ఆధికారి డాక్టర్ బిళ్లా మోజెస్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని దగ్గుమల్లి వారి పాలెం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో దగ్గుమల్లి రవికుమారి (రిటైర్డ్ లెక్చరర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్) పుట్టినరోజు, చిల్డ్రన్స్ డే సందర్భంగా దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎఎంఓ మోజెస్ మాట్లాడుతూ దాతల సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సేవలు కూడా దోహదపడతాయన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన కోనియాడారు. దగ్గుమల్లి రవికుమారి కుమారుడు ఆదిఆంధ్ర కోపరేటివ్ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ అధ్యక్షులు. దాత గుండాల విజయ డేవిడ్ రాజు మాట్లాడుతూ మా ముత్తాత దగ్గుమల్లి చిన వీరయ్య స్థాపించిన ఈ పాఠశాల లో మా తల్లి విద్యనభ్యసించడం, మేము కూడా ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించటం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నవరంబర్ 14న ఈ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల విద్యాభివృద్ధికి మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల మధ్య చిల్డ్రన్స్‌డే వేడుకలను మా తల్లి జన్మధిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినీలకు రెండు రివాల్వింగ్ కుర్చీలు, విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకములు, ప్యాడ్లు, పెన్సిళ్లు, అంగన్వాడి కేంద్రానికి స్టీల్ ర్యాక్, చిన్నారులకు పలకలను పంపిణి చేశారు. విద్యార్థులకు మిఠాయిను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుమల్లి జోసేఫ్ కెన్నెడీ, ట్రస్ట్ మెంబర్ గుండాల విమల్ సువర్ణ రాజు. పెరికల అంకుల్ బాబు, దగ్గుమల్లి సుగుణ సెలీనా, సంఘ పెద్దలు బైనీడి వెంకటస్వామి, ఆడే వంశీ హెచ్ఎం మోనిక, ఉపాధ్యాయురాలు నాగజ్యోతి. అంగన్వాడి టీచర్ తులసి, ఆయా బుల్లెమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మధుమేహం భారిన పడకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

బాపట్ల, నవంబర్14, ప్రభాతవార్త: మధుమేహం వంటి దీర్ఘకాలిక రోగాల భారిన పడకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ స్థానిక కలెక్టరేట్ లో అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధుమేహం వంటి రోగాలు రాకుండా ప్రజలు ముందస్తుగానే వైద్య పరీక్షలు చేయించుకుని, జాగ్రత్తలు పాటించాలన్నారు. మీ జీవితాలను పదిలంగా ఉంచుకోవాలంటే ఆరోగ్యమే ముఖ్యమన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని డా.ఎస్.విజయమ్మ మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవం, శ్రేయస్సుపై అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉద్యోగులకు రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. ఇన్సులిన్ కనుగొన్న శాస్త్రవేత్త సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ జన్మదినాన్ని ప్రపంచ మధుమేహ దినోత్సవంగా జరుపుకుంటామని ఆమె తెలిపారు. మధుమేహం రక్తంలో చక్కెర(గ్లోకోజ్) స్థాయి అధికంగా విడుదల అవ్వటం, ఇన్సులిన్ పనితీరు సరిగా జరగక పోవటాన్ని మధుమేహ వ్యాధిగా వర్ణిస్తారన్నారు. మధుమేహంలో రెండు రకాలు ఉన్నాయని, మొదటిది చిన్న వయసులోనే వస్తుందని, దీనికి ఇన్సులిన్ ఇంజక్షన్లు అవసరం అవుతాయన్నారు. రెండోది పెద్ద వయసు వారిలో వస్తుందని, ఇది జీవన శైలి, అధిక బరువు, ఆహార అలవాట్లు, అధిక కొవ్వు, చక్కెరలతో ఉన్న ఆహారంవల్ల, ఒత్తిడి, నిద్రలేమి, వంశపారంపర్య కారణాల వల్ల వస్తుందన్నారు. మధుమేహం వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరూ కూడా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యులు సూచించినంత మేరకు మందులు వాడాలని, అవగాహన కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పురుషోత్తం, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకట శివప్రసాద్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారతాధికారి రాజదిబోరా, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## భవిత కేంద్రాలలో మౌలిక సదుపాయాలు: జిల్లాలో 4 ఆటిజం కేంద్రాలు: కలెక్టర్

బాపట్ల, నవంబర్14, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా కు 4 ఆటిజం కేంద్రాలు మంజూరు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం మంగళగిరి మండలం, చినికాకని గ్రామం నందు ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం) ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా కు 4 ఆటిజం కేంద్రాలు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రంలో మొదటి సరిగా ఏర్పాటు చేసిన ఆటిజం సెంటర్ ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 25 భవిత కేంద్రలలో అన్ని రకాల మోలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. భవిత సెంటర్లకు ఎక్కువ మంది పిల్లలు వస్తారని, ప్రతి భవిత సెంటర్లలో సుమారు 40 నుండి 50 మంది పిల్లలు ఉన్నారని, రోజురోజుకు పిల్లలు ఎక్కువగా భవిత కేంద్రానికి వస్తున్నారన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఈ ఈ. నాగజ్యోతి, ఏ ఈ రాజేష్, కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్రభారత్ అభివృద్ధిలో నెహ్రూ ముఖ్యభూమిక: డా.సాంబశివుడు



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 14 (ప్రభాతవార్త): స్వాతంత్రానంతరం భారతదేశ అభివృద్ధి చెందటానికి నెహ్రూ విధానాలవల్లే సాధ్యమైనదని, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. మాజీ ప్రధాని, దివంగత, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా, పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమ సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీతో కలిసి ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించారని, స్వతంత్ర భారతదేశానికి మొదటి ప్రధానమంత్రిగా ఎన్నో విప్లవాత్మక, సాహసోపేతమైన నిర్ణయాలతో దేశానికి గొప్ప గుర్తింపు తీసుకువచ్చారని, అత్యధికకాలం ప్రధానిగా పనిచేసి భారతీయుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు, ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారకా శ్రీనివాసరావు, భీమ రమేష్, స్టీవెన్ బాబు, సుబ్బారావు, కృష్ణ, శంకర్రావు కార్తీక్, శ్రీను, ప్రసాదు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలకు సత్వర పరిష్కారం గ్రీవెన్స్: ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 14 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ కేంద్రకార్యాలయం పిలుపుమేరకు, ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని రామలింగేశ్వరపేటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, శాసనమండలి సభ్యులు, తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయిలో ప్రజలు పాల్గొని తమ అర్జీలను అందించారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు సమస్యలు లేకుండా చేయాలన్న సదుద్దేశంతో, తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం ఆదేశాలతో నియోజకవర్గస్థాయిలో ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని, ప్రధానంగా 13 అంశాలపై ప్రజలు అర్జీలు అందించారని, వాటిలో ముఖ్యంగా పెన్షన్, సిమెంట్ రోడ్ల నిర్మాణం గురించి ఇళ్ల నిర్మాణం లాంటి తదితర అంశాలపై వచ్చిన అర్జీలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి, సమస్యలను సత్వరమే పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో సంబంధిత మంత్రులను అధికారులకు కూడా ఆయా నివేదికలను పంపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్, పార్టీ సీనియర్ నేతలు జొన్నాదుల మహేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## అనధికారిక నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 14 (ప్రభాతవార్త): పట్టణంలో అక్రమ నిర్మాణాలు, అనధికార కట్టడాలను, నిరోధించలేక పోవటంపై అధికారులపై, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని 27 వ వార్డు చెంచుపేట లో జరుగుతున్న అనధికార నిర్మాణాలను కమిషనర్ పరిశీలించారు. టిటిడి కళ్యాణమండపం ఎదురు వీధిలో నిర్మిస్తున్న అనధికార భవనాన్ని ఏసిపి వాణి తో కలిసి పరిశీలించి కొలతలు వేయించారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫ్లోర్లు నిర్మించటంపై అధికారులను ప్రశ్నించారు. దీనికి సంబంధించిన వివరాలను తనకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని 22, 27,28 వార్డుల్లో పర్యటిస్తూ, ఆయా అవార్డుల్లో హోం కంపోస్ట్ నిర్వహణను పరిశీలించి, పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. హోమ్ కంపోస్ట్ పై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడి హోం కంపోస్ట్ వల్ల ఉపయోగాలను వివరించారు. వ్యర్థాలను వీధుల్లో వేయకుండా, ఇంటింటికి వచ్చి సేకరించే పారిశుద్ధ్య సిబ్బందికి ఇచ్చి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




## నిరుద్యోగ యువతకు జాబ్ మేళా: ఎంపిడిఓ దీప్తి

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 14 (ప్రభాతవార్త): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నవంబర్ 15 వ తేదీ, శనివారం చినరావూరులోని ప్రభుత్వ ఐటిఐ శిక్షణ కేంద్రంలో, నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని, ఎంపీడీవో అత్తోట దీప్తి తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 13 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, ఒక్కో కంపెనీలో సుమారుగా 15 నుంచి 20 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని, సంబంధిత పత్రాలతో నిరుద్యోగ యువత పాల్గొనాలని, తెనాలి ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో జాబ్ మేళా చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. కావున వచ్చిన ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అత్తోట దీప్తి తెలిపారు.



## కొల్లిపరలో ఘనంగా శ్రీషిర్డీ సాయినాథుని ఆలయ వార్షికోత్సవాలు

కొల్లిపర, నవంబరు 14 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలోని షిర్డినగర్‌లో వెలసిన శ్రీషిర్డిసాయినాథుని 23 వ వార్షికోత్సవాలు భక్తులతో కిటకిట లాడింది. శుక్రవారం ఉదయాన్నే భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. శ్రీషిర్డిసాయినాథునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొల్లిపర కుమారస్వామి, కొల్లిపర కుటుంబరావులు శ్రీషిర్డిసాయినాథునికి ఉదయం నుండి రాత్రి వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. పండితులు కుమారస్వామి శ్రీషిర్డిసాయినాథుని చరిత్ర, మహిమలు గురించి భక్తులకు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి అనే నామంతో ఆలయ ప్రాంగణం హోరెత్తించారు. చల్లంగ కాపాడు సాయినాధా.. అంటూ భక్తులు వేడుకున్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యులు గుదిబండి చిన వెంకటరెడ్డి, అవుతు కృష్ణారెడ్డి, జొన్నల శివారెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, కళ్ళం వీరారెడ్డి, కూరపాటి రవిశేఖర్‌రెడ్డి భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేసారు.



## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి-మాజీ ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి

కొల్లిపర, నవంబరు 14 ప్రభాతవార్త: పేద విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి, తూములూరు, వల్లభాపురం గ్రంథాలయాలలో శాఖా గ్రంథాలయ 58 వ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తూములూరులో జరిగిన సమావేశంలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు, మహిళలకు వివిధ అంశాలలో అనేక పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. సభ్యులను, పాఠకులను ఎక్కువమందిని చేర్చుకొనుటకు కృషి చేయాలన్నారు. వల్లభాపురం గ్రంథాలయంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా సాంత్రంత్య సమరయోధులు, గ్రంథాలయ ఉద్యమ నాయకులు విజ్ఞానాన్ని పెంపొదించుకొని పోరాటాలు చేయటం జరిగిందన్నారు. గ్రంథాలయాధికారి నాగసాంబశివనాయక్ మాట్లాడుతూ వారోత్సవాలు 14 నుండి 20 వరకు కార్యక్రమాల గురించి వివరించారు. విద్యార్థులకు, మహిళలకు వివిధ అంశాలలో అనేక పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఇదేవిధంగా తూములూరులో జరిగిన శాఖా గ్రంథాలయ వారోత్సవాలలో లైబ్రరియన్ సత్యమ్మ మాట్లాడుతూ దొంగలించలేనిది విజ్ఞానం ఒక్కటే అన్నారు. ఆయా కార్యక్రమాల్లో కొండా కిషోర్‌రెడ్డి, కట్టా శ్రీహరిరెడ్డి, బద్దిగం శ్రీనివాసరెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నెహ్రూ ఆశయాలను నెరవేర్చటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి: ఎంఇఓ ఝాన్సీలత

కొల్లిపర, నవంబరు 14 ప్రభాతవార్త: నెహ్రూ జీవితం ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు గొప్పగా ఎదగాలని ఎంఈవో-2 ఝాన్సిలత అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా మున్నంగిలోని ప్రాథమిక పాఠశాల (ఎల్ఈ) లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సిలత మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలను, ఆకాంక్షల్ని నెరవేర్చేలా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ముందుగా జవహర్‌లాల్ చిత్రపటానికి పూలు వేసిన బాలబాలికలు ఘన నివాళులు అర్పించారు. తదనంతరం వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని ధనలక్ష్మీతో కలసి బహుమతులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో టీచర్లు వెంకాయమ్మ, రాము, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ఏఎన్‌యులో ఆయన మార్పు కోసం ఎదురుచూపులు!

## - కొత్త వీసి రాక నేపథ్యంలో మరోసారి చర్చ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు15, ప్రభాతవార్త: ఏఎన్‌యులో ఆ కీలక అధికారి మార్పు తథ్యం అంటున్నాయి వర్సిటీ వర్గాలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వర్సిటీలో పాలనపరమైన పదవులలో మార్పులు చేశారు. వీసిగా గంగాధరరావుకు ఇన్‌చార్జి బాధ్యతలు (ఎఫ్‌ఏసి కాదు) అప్పగించారు. ఆ తరువాత కొన్ని రోజులుకు రెక్టార్‌గా రత్నషీలామణి, రిజిస్ట్రార్‌గా సింహాచలంలు నియమితులయ్యారు. వారితో పాటు దూరవిద్యలో 2, పరిక్షా భవన్‌లో 3 ఇతర విభాగాలతో కలిపి దాదాపు 13 పదవులు భర్తీ చేశారు. వీరిలో ఒక అధికారి మార్పు వర్సిటీలలో తెగ వైరల్‌గా మారింది. గత ఎఫ్‌ఏసి వీసిగా పనిచేసిన రాజశేఖర్ హయాంలో ఎస్సీలో 3, బిసిల్లో 4, ఓసిలో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు, మహిళలకు పాలనాపరమైన పదవులు అప్పగించారు. రెగ్యులర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత మరికొన్ని సంస్కరణలు చేశారు. రాజశేఖర్ వీసిగా పనిచేసిన రోజుల్లో కేవలం దళితులకే ఇచ్చారనే అపవాదును రుద్దారు కానీ అందులో వాస్తవం లేదు. ఆయన సామాజిక వర్గానికి కేవలం ఒక్కరికి మాత్రమే పదవి ఇచ్చారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఉన్న వారిలో ఒకరి స్థానంపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ అంచనాలు ఆ అధికారి మార్పుపై ఉండటం గమనార్హం. ఉన్నత విద్యామండలిలో ఉన్న ఒ అధికారి అండదండలతో ఆయన తన పదవిని కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఆయన పదవిలో చేరిన రోజు నుంచే తనదైన శైలిలో తన మార్కును చూపించారని వర్సిటీలో ప్రతీ ఒక్కరికి తెలిసిన సత్యం. మరో రెండేళ్ళలో ఉద్యోగ విరమణ చేస్తున్న తరుణంలో ఇప్పటి వరకు ఇచ్చిన అవకాశాన్ని పదోన్నతి గా మార్పించుకునేందుకు వేగంగా మంతనాలు చేస్తున్నారని సమాచారం. కొత్త వీసి రాక నేపథ్యంలో అధికారుల మార్పు అనివార్యం. ఈ క్రమంలో ఆ పదవిలో ఆయన ఉంటారా..? అనేది ప్రస్తుతానికి ప్రశ్నగా మారింది. తన పదవిని కాపాడుకునే క్రమంలో అనుమాయులకు లబ్ది చేకూర్చినట్లు విశ్వసనీయ సమాచారం.

**సీల్డ్ కవర్‌లో అధికారుల లిస్ట్..?**

వర్సిటీ వీసిగా ఆచార్య సత్యన్నారాయణ రాజు నియమితులయ్యారు. ఆయనకు నాగార్జున యూనివర్సిటీ వ్యవహారాలు కొత్తగా ఉండొచ్చు. ఆయన పాలనలో అధికారుల మార్పులు తప్పనిసరిగా ఉంటాయి. ఇందులో ప్రస్తుతం రెక్టార్‌గా ఉన్న ఆచార్య శివరాం ప్రసాద్ కొద్ది రోజుల క్రితం నియమితులవడంతో ఆయన స్థానానికి మార్పు ఉండకపోవచ్చు. ఇక రిజిస్ట్రార్, సిడిసి డీన్, సిడిఇ డైరెక్టర్, సిడిఇ పరీక్షల కోఆర్డినేటర్, యూజి, పీజీ పరీక్షల కోఆర్డినేటర్‌లు, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్, ఎన్‌ఎస్‌ఎస్, ఐక్యూఏసి, ఓఎస్‌డి, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ వంటి పదవులు ఎప్పుడు తీసేస్తే అప్పుడు సీటు వదలి వెళ్ళిపోవాలనే ఉత్తర్వులు ఉన్నాయి. కాగా, ఈ పోస్టుల భర్తీలో కొన్ని కీలక మార్పులు రానున్నాయి. అలాగే అటునుంచి ఇటు ఇటునుంచి అటు పదవులు సర్దుబాటు చేసుకునేందుకు అధికారులు చర్చలు జరుపుకుంటున్నట్లు తెలిసింది. కొత్త వీసి బాధ్యతలు తీసుకున్న వెంటనే ప్రభుత్వం నుంచి సీల్డ్ కవర్‌లో ఆయా పదవులకు పేర్లు రానున్నాయని సమాచారం.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పెదనందిపాడు నవంబర్ 14 (ప్రభాతవార్త) పెదనందిపాడు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 58 వ జాతీయ వారోత్సవా లను పారిశ్రామికవేత్త ముద్ద రాఘవయ్య. గ్రామం టిడిపి అధ్యక్షులు రావి శివరామ కృష్ణయ్యలు. జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల లు వేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని. విద్యార్థులు తరచూ గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేయడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని. ఎంతోమంది పేద విద్యార్థులు గ్రంథాలయాలలోని దినపత్రికలు పుస్తకాలు చదువుకొని ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగాలు సంపాదించిన ఘనత ఉందన్నారు. విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. దేశ సేవలో జవహర్లాల్ నెహ్రూ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి డి. శివనాగేశ్వరరావు, వెలినేని శివయ్య, మంజుల, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఐసిడిఎస్ అధికారులు

పెదనందిపాడు నవంబర్ 14 (ప్రభాతవార్త) మండలం లోని పునులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇటీవల అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి మరియు రెండో బహుమతులను గెలుచుకున్న విద్యార్థినీలకు, ఐసిడిఎస్ ప్రత్తిపాడు వారి ఆధ్వర్యంలో శుక్రవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి పి ఆశ, రెండవ బహుమతి ఎస్ చైతన్య, లకు హై స్కూల్ హెచ్ఎం కే వెంకటేశ్వర్ రావు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోస్కూల్ ఉపాధ్యాయులు, ఏ సుహాసిని. ఎస్ చెంచు బాబు . ఏ రాజశేఖర్ .టి శ్రీనివాసరావు. వై శ్రీనివాస్ రావు, ఎలిజిబెట్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా చెన్నుపాటి శివ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

పెదనందిపాడు నవంబర్ 14 (ప్రభాతవార్త)తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, వరగాని గ్రామ వాస్తవ్యులు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చెన్నుపాటి శివ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి పెదనందిపాడు లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ శివ నాగేశ్వరరావుకు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో సొంత డబ్బులతో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శివ నాగేశ్వరరావు పలువురికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి వారి కృషి అభినందనీయమన్నారు. వారు మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముద్దన రాఘవయ్య, దాసరి శివరాం ప్రసాద్, టిడిపి నాయకులు నూతి శ్రీనివాసరావు, బండారు రాంబాబు, షేక్ ఖలీల్, సిహెచ్ హర్ష, గుడూరు వీరయ్య చౌదరి. పాటిబండ్ల మురళి, విక్రయాలు సుబ్బారావు. మండల బీజేపీ అధ్యక్షులు వి గంగాధర్. జనసేన నాయకులు గోపినాథ్. మండలంలోని అన్ని గ్రామాల టిడిపిపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు పండిట్‌జీ

యడ్లపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త : భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు పండిట్‌జీగా ప్రాచుర్యం పొందిన జవహర్‌లాల్ నెహ్రూ రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా అని, భారత రాజకీయాలలో శక్తివంతమైన నెహ్రూ, గాంధీ కుటుంబానికి ఆయనే మూలపురుషుడని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు దేసు అంజనేయులు పేర్కొన్నారు. యడ్లపాడు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నరేంద్ర ఫౌండేషన్ నిర్వాహకురాలు నరేంద్ర సువర్ణకుమారి, అంజనేయులు, మీరా, గ్రంథాలయాధికారి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మధుమేహ వ్యాధిపై అవగాహన తప్పనిసరి

యడ్లపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త : ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని ఆరోగ్య సబ్ సెంటర్ నందు మధుమేహంపై అవగాహన కార్యక్రమాన్ని నరేంద్ర ఫౌండేషన్ నిర్వాహకురాలు నరేంద్ర సువర్ణ కుమారి పాల్గొని ప్రసంగించారు. మధుమేహం చరిత్ర ప్రాచీన కాలంలో నాటిదని, 1500బిసిఈ నాటి ఈజిప్షియన్ మాన్యు స్క్రిప్టులో మొట్టమొదటి సారిగా మధుమేహం వివరించబడిందని తెలిపారు. దీనికి మూత్ర విసర్జన వ్యాధి అని పేరు పెట్టారన్నారు. టైప్ వన్ మరియు టైప్ టు మధుమేహ వ్యాధిగా గుర్తించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఏండేటి ప్రసాదరావు, ఆరోగ్య సిబ్బంది ఎం శివ నాగలక్ష్మీ, ఏఎస్ విజయకుమారి, పి సామ్రాజ్యం, షేక్ మస్తానీ, షేక్ అమీనాబీ, షేక్ మస్తాన్‌బీ, వి దుర్గాభవాని భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కు ఏపీ చర్మకారుల సేవా సంఘం వినతి

క్రోసూరు, నవంబర్ 14, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ కు ఆంధ్ర ప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు లిడ్ క్యాప్ రాష్ట్ర కార్యదర్శి గాదెపోగు దాసు లెదర్ టెక్నీషియన్ శివారెడ్డి వలి దీపార్షద్ కూడిన వినతి పత్రం అందించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కబ్జాకు గురి అయిన లెదర్ పార్క్ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 300 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని లిడ్ క్యాప్ సంస్థకు మాదిగ నిరుద్యోగ యువతకు 300 ఉద్యోగాలు ఇవ్వాలని. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో లెదర్ పార్కులు నిర్మించాలని. అన్ని జిల్లాలలో చర్మకారులకు మరియు డప్పు కళాకారులకు ప్రభుత్వము నుండి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు రుణము మంజూరు చేయించాలని అర్జీ ఇవ్వగా స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఎడవల్లి గ్రామంలోనూ మరియు ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో రెండు పోస్టులు లెదర్ పార్కులు నిర్మించి లిడ్ క్యాప్ లో ఉద్యోగులను నియమిస్తామని హామీ ఇచ్చినారు. అంతేకాకుండా విజయవాడ ఆటోనగర్ లో ఉన్న లిడ్ క్యాప్ భూమిని పి పి పి విధానంతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి లిడ్ క్యాప్ భూమిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చలకా సుబ్బారావు అంబోజి శ్రీనివాసరావు కొండూరు సుబ్బారావు వడ్డేశ్వరం రాజారావు మొదలగు వారు పాల్గొన్నారు.



## అరండల్‌పేటలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం

గుంటూరు వెస్ట్, నవంబర్ 14 ప్రభాతవార్త: గుంటూరు అరండల్‌పేటలో 58వ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గ్రంథాలయాల నిర్మాణానికి పునాది వేసిన మహోన్నతులు, ఉద్యమకారుల సేవలను స్మరించుకుంటూ, నవంబర్ 14 నుంచి వారం రోజులపాటు గ్రంథాలయాల మహోత్సవాల ద్వారా భావితరాలకు తెలియజేసే కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అరండల్‌పేట గ్రంథాలయం నుంచి ర్యాలీ రూపంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లైబ్రరీల అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రంథాలయ కమిటీ సభ్యులు, నాయకులు, నిర్వాహకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



## జైన్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




గుంటూరు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త: : జైన్ హై స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని సందడిగా, అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జాన్ షైదా హాజరై పిల్లలతో సంతోషంగా సమయం గడిపారు. ఈ సందర్భంలో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్నా, ప్రధాన అతిథి డాక్టర్ జాన్ షైదా, జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసు బాబు, మైనార్టీ నాయకులు ఎస్.ఎస్.పీ. జాదా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుమేధ హైస్కూల్లో ఘనంగా బాలోత్సవం

గుంటూరు విద్య ప్రభాతవార్త: సుమేధా హైస్కూల్లో శుక్రవారం బాలోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి ,ముఖ్య అతిథులుగా మలినేని గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ అధినేత మలినేని పెరుమాళ్ళు, బి కే బిర్లా గ్రూపు సీఈవో జి శ్రీనివాసులు రెడ్డి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే. రాంబాబు పాల్గొన్నారు.



## గుంటూరులో 4వ జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు

గుంటూరు విద్య, ప్రభాతవార్త: : అఖిల భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరం , వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ , ఆధ్వర్యంలో గుంటూరులో 4వ జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు 2025 జరిగింది. రెండు రోజులు పాటు జరిగే ఈ సదస్సు "స్పైస్ రూట్ ఎహెడ్ సేఫ్, సస్టైనబుల్ స్కేలబుల్" అనే నేపథ్యంతో జరుగుతోంది. వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రామ్‌కుమార్ మీనన్ తన ప్రారంభోపన్యాసంలో ప్రతినిధులను స్వాగతించారు.



సైంటిఫిక్ ప్యానెల్ ఆన్ పెస్టిసైడ్ రెసిడ్యూస్ ఛైర్మన్ డాక్టర్ పరేష్ షా, సుగంధ ద్రవ్యాల సరఫరా చైన్ యొక్క సమగ్రత, వృద్ధికి పునాది అని చెబుతూ, "పొలం నుండి పళ్లెం వరకు, ఆహార భద్రత మన మార్గదర్శక సూత్రంగా ఉండాలి. మన వ్యూహాలు నమ్మకం లేదా జాడను గుర్తించడంలో ఎటువంటి అంతరాన్ని వదిలివేయకూడదు" అన్నారు. సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎబి రెమాశ్రీ మాట్లాడారు. మొదటి రోజు సుగంధ ద్రవ్యాల సరఫరా చైన్ అంతటా ఆహార భద్రత, అగ్రిటెక్ ఆధారితమైన అభ్యాసం , వ్యవసాయ ఆవిష్కరణల సంఘాల ద్వారా సమగ్ర వృద్ధిపై ఆలోచింపజేసే చర్చలు జరిగాయి. ఈ సమావేశం శనివారం కూడా కొనసాగనుంది.

## సిటీలో భాజపా విజయోత్సవ ర్యాలీ

గుంటూరు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త: జిల్లా భాజపా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ ఎన్డీఏ కూటమి బీహార్ లో విజయ దుందుభి మోగించిన సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలు పంచి పెద్దఎత్తున విజయోత్సవ ర్యాలీ హిమని సెంటర్ మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నుండి హిందూ కాలేజ్ సెంటర్ వరకు నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీహార్ చరిత్రలో మొదటిసారిగా బీజేపీ కి అత్యధిక సీట్లు గెలిపించిన ప్రజలకి ధన్యవాదాలనీ తెలిపారు. బీహార్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారనీ, ఓట్లు చోరీ అని ప్రతిపక్షం ఆరోపణలను ప్రజలందరూ ఓటు వేసి తిప్పికొటారనీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ని తిరస్కరించారనీ రంగరాజు పేర్కొన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చారనీ, సుపరిపాలన చాలా చక్కగా జరిగిన నేపథ్యంలో పెద్ద ఎత్తున మెజారిటీ బీజేపీ కి ఇచ్చారనీ తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపాటి స్వరూప రాణి మాట్లాడుతూ మంచి ప్రభుత్వాన్ని బీహార్ ప్రజలు ఎన్నుకున్నందుకు శుభాకాంక్షలనీ వెల్లడించారు. కార్యక్రమంలో కొక్కెర శ్రీనివాస్, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, తాడువాయి రామకృష్ణ, కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు, బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, శ్రావణకుమారి, జంధ్యాల రామలింగేశ్వర పాల్గొన్నారు.



## నవభారత నిర్మాత నెహ్రూ సేవలు నిరుపమానం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: నవభారత నిర్మాత భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ అభ్యున్నతికి చేసిన సేవలు నిర్గమానమని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినముగా ఆచరించడం ఎంతో అభినందనీయమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన నెహ్రూ జన్మదిన వేడుకలు సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఏసుబాబు మాదిగ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పట్టణ నగర నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యానికి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన కృషి ఎనలేనిది

గుంటూరు కల్చరల్,నవంబర్ 14,ప్రభాతవార్త : భారత స్వాతంత్ర్యోద్యమంలో జాతిపిత మహాత్మాగాంధీ తర్వాత అత్యధిక ప్రజాధరణ కలిగిన జవహర్‌లాల్ నెహ్రు ఆధునిక భారతదేశానికి,ప్రజాస్వామ్యానికి చేసిన కృషి ఎనలేనిది,మరవరానిదని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో




జరిగిన కార ్యక్రమంలో పాల్గొన్నవారు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాడికల్ హ్యూమనిస్టు నాయకులు ఆర్.వేంకటేశ్వర్లు , సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం , అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, అధ్యాపకులు వెంకటరత్నం,పింగళి భాగ్యలక్ష్మీ,రాజేశ్వరీ దేవి తదితరులు నెహ్రుకు ఘనంగా నివాళులరి ్పంచారు.

## విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాదులు వేసేలా విద్యారంగాన్ని లోకేశ్ తీర్చిదిద్దారు

### జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: జాతీయ బాలల దినోత్సవానికి ఎంతో ప్రత్యేకత ఉందని, చిన్నారుల మనస్సు తెల్ల కాగితం లాంటిదని, కల్మషం లేని వారి మనసుల్లానే సమాజం, రాష్ట్రం కూడా ఎల్లప్పుడూ ఐక్యంగా ముందుకు సాగాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారిలోని ప్రతిభ, నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు స్థానిక ఎన్ఆర్ఐ లు పాఠశాలలో ఏర్పాటు చేయించిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. నెహ్రూ మాదిరిగానే లోకేశ్ కు చిన్నారులు.. వారి ఆటపాటలంటే ఎంతో మక్కువ.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలవుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి బంగారు భవిష్యత్ కు బలమైన పునాదులు వేసేలా లోకేశ్ కృషిచేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్ఆర్ఐలు గోరంట్ల వాసుబాబు, బొప్పన సుబ్బారావు సైన్స్ పాఠ్యాంశాలకు సంబంధించిన వివిధ చిత్రాలను పాఠశాలకు అందించడం వారి సామాజిక స్ఫూర్తికి నిదర్శనమని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పిల్లి లెనిన్, గెరా రాము, మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రత్న జ్యోతి, కమిటీ చైర్మన్ పిల్లి ధనలక్ష్మి, టీడీపీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ వైద్యుడు డాక్టర్ కంచర్ల సాంబశివరావు మృతి

చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు, నాగభూషణం మెమోరియల్ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ కంచర్ల సాంబశివరావు మృతి పట్ల శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, పండరీపురం 1వ లైన్‌లోని ఆయన స్వగృహం వద్ద ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. పట్టణంలో గత 40 సంవత్సరాలుగా నాగభూషణం మెమోరియల్ నర్సింగ్ హోమ్ ద్వారా వేలాది మందికి వైద్య సేవలు అందించారని, నియోజకవర్గ ప్రజలతో పాటు పక్క జిల్లాల వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తూ, ప్రజల దగ్గర మంచి డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారని, ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటని, పట్టణం ఒక మంచి డాక్టర్‌ని కోల్పోయిందని ప్రత్తిపాటి అంజలి ఘటించారు.



## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

చిలకలూరిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: కూటమిప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం లబ్ధిదారులకు అందించారు. పట్టణ మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులు.. వారి కుటుంబసభ్యులకు రూ.16.90 లక్షల విలువైన నగదు చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అందించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ సాయం విలువను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి లబ్ధిదారులకు సూచించారు. టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు జాతీయ స్థాయి ఐడియేషన్ ఛాలెంజ్"లో విశిష్ట విజయం

గుంటూరు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త: అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన యుకే సంస్థ ఫస్ట్ జెన్ నిర్వహించిన జాతీయ స్థాయి "ఐడియేషన్ ఛాలెంజ్" లో తమ కళాశాల విద్యార్థులు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకొని అగ్రస్థానాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. దేశం నలుమూలల నుంచి 950 జట్లు పాల్గొన్న ఈ పోటీలో వినూత్న ఆవిష్కరణలతో 240 జట్లు రెండో రౌండ్‌కు అర్హత సాధించగా, ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజనీరింగ్ కళాశాల నుండి పాల్గొన్న రెండు జట్లు తమ సృజనాత్మక ఆలోచనలతో విజేతలుగా నిలిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. ఈసీఈ విభాగం నుండి పి. సాయి సృజన, సాయి ప్రజ్ఞ, వి. ఇందిరా



ఈశ్వరి లక్ష్మి ్మ, ఎస్.కె.ఎమ్. ప్యారి జాన్ విద్యార్థులు "ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ – స్మార్ట్ సోలార్ పవర్" అనే ఆవిష్కరణ ఆలోచనను ప్రదర్శించగా,సివిల్ విభాగం నుండి అప్పాజీ అరికపూడి "స్మార్ట్ డ్రైనేజ్ సిస్టమ్" ఆవిష్కరణ ఆలోచనతో తమ ప్రతిభను నిలబెట్టుకున్న ఈ రెండు జట్లకు ఫస్ట్ జెన్ సంస్థ ప్రతినిధులు ప్రతి జట్టుకు రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 నగదు బహుమతి, మెమొంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ మరియు కళాశాల సిబ్బంది శుక్రవారం విద్యార్థుల విజేత జట్లను సత్కరించారు. విద్యతో పాటు పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, నిపుణులచే అందిస్తున్న శిక్షణ వలన జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని, ఈ విజయాలు కళాశాల అందిస్తున్న విద్యా ప్రమాణాలకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనే లక్ష ్యంతో జరిగిన ఈ పోటీలో తమ కళాశాల విద్యార్థుల ఆవిష్కరణలు విజేతలుగా నిలవడం గర్వకారణమని, కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు పరిశోధనలలో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, మెంటార్లు డా. పురుషోత్తం కార్తిక్, డా. ముద్దు ఆలపర్తి తదితరులు పాల్గొన్నారు.

## కన్న స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

గుంటూరు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త: రైలు పేటలోని కన్న విద్యాసంస్థల యందు శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కన్న విద్యాసంస్థల అధినేత కన్న మాస్టారు మాట్లాడుతూ బాలలందరూ చా చా అని ఎంతో ప్రేమతో పిలుచుకునే మన స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి బాలలంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటు న్నారని చిన్నారులకు తెలియజేశారు. దేశం కోసం ఎంతో సేవ చేసి ఎన్నో త్యాగాలు చేసిన నెహ్రూ భావాలు ప్రతి ఒక్కరికి మార్గ నిర్దేశం అని పేర్కొన్నారు .సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చు అన్న నెహ్రు వాక్కులకు కట్టుబడి బాలలందరూ క్రమశిక్షణతో ఉత్తమ విద్యను అభ్యసించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.




## చిప్స్ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం

గుంటూరు విద్య ప్రభాతవార్త: చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్స్ సైన్సెస్ కళాశాల యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం సహకారంతో చోడవరం గ్రామ సచివాలయ పరిధిలో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం కార్యక్రమం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విద్యాధర తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ సమాజంలో డయాబెటిస్ నివారణ ముందస్తు గుర్తింపు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతుల గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష ్యం. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు మధుమేహ గురించి పాటించవలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ కల్పిస్తూ కరపత్రాలను పంచుతూ ప్రజలకు మధుమేహంపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలోని ప్రైమరీ ఆరోగ్య కేంద్రం వద్ద ఉచిత క్యాంప్, రక్తంలో చక్కెర తనిఖీలు చేసి ప్రజలకు మంచి కౌన్సిలింగ్ అందించడం జరిగిందని తెలియజేశారు.



## నరసరావుపేటలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం



నకరికల్లు, నవంబరు 14ప్రభాతవార్త : పట్టణంలోని శాఖ గ్రంథలయంలో శుక్రవారం ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు, బాలల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లైబ్రరరీ అధికారిణి ఎడ్లపాటి రాధాఅధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. అదేవిధంగా సహాయక కార్మిక కమీషనర్ మహబూబ్ సుభాని, బ్యాంక్ మేనేజర్ కెఎస్ రామ్ప్రసాద్, డి వీరయ్యచౌదరి,రత్నాకరం రాము పాల్గొన్నారు. గ్రంథాలయాల అవస్యకతను ఎమ్మెల్యే వివరించారు. గ్రంథలయాల వలన కలిగే ప్రయోజనాలు తెలిపారు. నేటి తరానికి డిజిటల్ లైబ్రరీలు అవసరమన్నారు. అనంతరం విద్యార్దులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు.

**మండలంలో గ్రంథాలయ వారోత్స వాలు**

నకరికల్లు, నవంబరు 14ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శాఖ గ్రంథలయంలో శుక్రవారం ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు, బాలల దినోత్స వం నిర్వహించారు. కార్యక్రమానికి లైబ్రరరీ అధికారి పాశం నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు హాజరయ్యారు. గ్రామ పెద్దలు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రంథాలయాల అవస్యకతను చిన్నారులకు వివరించారు. గ్రంథలయాల వలన కలిగే ప్రయోజనాలు తెలిపారు. తొలుత మాజీ దేశ ప్రధాని నెహ్రూ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి తెలిపారు.

**ఉప్పలపాడు గ్రామంలో ...** నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు శాఖ గ్రంథలయంలో శుక్రవారం ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు, బాలల దినోత్స వం నిర్వహించారు. జిల్లా గ్రంథలయ మాజీ ఛైర్మన్ యన్నం నర్సి రెడ్డి, విశ్రాంత లైబ్రరరీ అధికారి జి వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు కోటేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. గ్రంథలయాధికారి కె వెంకట్రావ్ అధ్యక్షత వహించారు. పలువురు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. గ్రంథాలయాల అవస్యకతను చిన్నారులకు వివరించారు. గ్రంథలయాల వలన కలిగే ప్రయోజనాలు తెలిపారు.

## ఆర్టీసీలో ఐటిఐ అప్రెంటిస్ షిప్ కోసం దరఖాస్తుల స్వీకరణ

నరసరావుపేట, నవంబరు 14ప్రభాతవార్త : ఏపియస్ ఆర్టిసిలో అప్రెంటిస్ షిప్ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ (విజయవాడ) శుక్రవారం తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా,గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నందు యువతకు అవకాశమన్నారు.ఐటిఐ ఉత్తీర్ణులైన ఆశక్తి గల అభ్యర్దులు ఈ నెల 15వ తేదీ నుండి 30వరకు తమ దరఖాస్తులు ఆన్లైన్లో డబ్లూడబ్లూడబ్లూ డాట్ ఏపిపిఆర్ఈఎన్టిఐసిఈఎస్హెచ్ఐపిఐఎన్డిఐఏ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్సైట్ నందు ఆన్లైన్ లో జిల్లాల వారీగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీనియారిటీ ప్రకారం ఎంపిక జరుగుతుందని ప్రిన్సిపాల్ వి నీలిమా వివరించారు.

## పక్కా గృహాలను సద్వినియోగం చేసుకోండి



మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త: మాచర్ల రూరల్ పరిధిలోని గ్రామాల్లో 2.0 పక్కా గృహాలు కావాల్సిన వారు ఈ నెల 30 లోగా సర్వే చేయించుకోవాలని హౌసింగ్ ఏఈ మరియదాసు తెలిపారు. పక్కా గృహాలు కావాల్సిన వారు ఇల్లు ఎక్కడైతే కట్టుకుంటారో అక్కడ జియోటాగింగ్ చేయించుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ సర్వే జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోండి: మున్సిపల్ కమిషనర్

మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త: అనధికార భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఆగస్టు 31, 2025 నాటికి నిర్మించిన



వాటిని మాత్రమే క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. తర్వాత నిర్మాణాలు చేపట్టిన, అనధికార లేఅవుట్ల ఏర్పాటు చేయడానికి వీల్లేదన్నారు. సంబంధిత టౌన్ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కట్టడాలకు తప్పనిసరిగా పురపాలక సంఘం అనుమతులు తీసుకోవవాలన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన పరిశీలన చేసి ప్లాన్ అనుమతులకు, నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షణ చేస్తానన్నారు. అనధికార నిర్మాణాలను నిలుపుదల చేయడం, కూల్చివేయడం వంటి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు దీనిపై అవగాహన కలిగి అనధికార నిర్మాణాలు చేపట్టకుండా ముందుగానే అనుమతులు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు.

## విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత



మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త: స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో బాలల దినోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు ఈ సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ హాజరై విద్యార్థులకు న్యాయసలహాలు, న్యాయవిద్య, భవిష్యత్తు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులకు నాసాకిట్స్ని అందించారు. 22 మంది విద్యార్థులు చదువుతోపాటు స్పేస్ టెక్నాలజీ వైపు అడుగులు వేస్తున్నారని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిణి, డీన్ అనిల్, సిబ్యాచ్ ఇన్ఛార్జి శివ, తదితర ఉపాధ్యాయులు, విద్యారులకు బాలల దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి బాలలే రేపటి పౌరులు: మున్సిపల్ ఛైర్మన్ మదార్సాహెబ్

మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త: నేటి బాలలే రేపటి పౌరులని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్సాహెబ్ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్స వాలను మదార్ సాహెబ్ ప్రారంభించారు. ఈ సభకు గ్రంథాలయ ఇన్ఛార్జి మాచర్ల మెర్సీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్



మదార్సాహెబ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలన్నారు. నవంబరు 14న భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్స వంగా జరుపుకుంటామన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సోపానాలన్నారు. మాచర్ల మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్ మాట్లాడుతూ పురాతన గ్రంథాలయాలు ఎందరికో ఉపయోగపడ్డాయన్నారు. గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయ ఉద్యమాన్ని చేసి ప్రజలను విజ్ఞానవంతులను చేసి చైతన్య వంతులను చేసేందుకు ఈ ఉద్యమం ఎంతో ఉపయోగపడిందన్నారరు. ఈ కార్యక్రమంలో గాదె కిరీటింరెడ్డి, మాచర్ల సుందరరావు, మాచర్ల వాసు, ఆయేషా సుల్తానా బేగం, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 17న ఎమ్మార్పీఎస్ ఛలో ఢిల్లీ

మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త: మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాచర్ల నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ, ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వ్యవస్థలు చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నవంబరు 17న ఛలో ఢిల్లీ



దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను జయప్రదం చేయాలంటూ కరపత్రాలను విడుదల చేశారు. మాచర్ల నియోజక వర్గంలోని మాదిగలందరూ అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మాదిగల సత్తా చూపాలన్నారు. గవాయి మీద దాడి రాజ్యాంగంపై దాడిగా భావిస్తున్నామన్నారు. ఈ ఘటన దళిత సమాజాన్ని తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ మాదిగ, మాచర్ల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల రూబేను మాదిగ, నాగార్జునసాగర్ విజయపురిసౌత్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఊరె మార్క్ మాదిగ, వెల్దుర్తి మండలం ఎంఎస్పీ సీనియర్ నాయకులు తాలూరి యాకోబు మాదిగ, నాగెండ్ల కోటయ్య మాదిగ, ఆనందరావు మాదిగ, చాట్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నమాజ్ మనిషిలో మానవత్వాన్ని మేల్కొలుపుతుంది

ఎ కొండూరు, నవంబర్ 14, ప్రభాతవార్త : ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప గ్రామంలోని ఫాతిమా మస్జీద్లో మౌలానా మొహమ్మద్ బషీర్ ఆధ్వర్యంలో ఈద్ ఉల్ మోమినీన్ శుక్రవారం ముస్లీం



సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా బషీర్ మాట్లాడుతూ ఇస్లాం ప్రేమ శాంతి పరమత సహనం స్నేహ సౌభ్రాతృత్వాన్ని బోధిస్తుందని ఇస్లాంలో పవిత్ర గ్రంథం ఖురాన్ షరీఫ్లో హదీసుల్లో జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా బోధించిన బోధనలు తూచా తప్పక పాటిస్తూ ప్రతిరోజు 5పూటల నమాజ్ చేయాలని నమాజ్ ద్వారా మనిషిలోని మానవత్వాన్ని దాతృత్వాన్ని ఉదార స్వభావాన్ని మేల్కొలిపి మానవుడిలో మానవత్వాన్ని జ్ఞప్తికి తెస్తుందని నమాజ్ దనఆవరా జన్మ సార్ధకమై స్వర్గానికి తీసుకువెళుతుందని నమాజ్ను ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయకుండా 5 పూటల ఆచరించాలని అదే ప్రతి ముస్లీం సోదరుడు జగత్ ప్రవక్త బోధనలు ఆచరించినట్లవుతుందని బషీర్ తెలిపారు. ఫాతిమా మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ వలీ మతపెద్ద హుస్సేన్ భాయి, మౌజన్ అలీ గాలీబ్ షమీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉద్యోగాల పంట



ఎ కొండూరు, నవంబర్ 14, ప్రభాతవార్త : ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో సిఎ ఎగ్జామ్స్లో వనమా అనఘా ఉత్తీర్ణత సాధించి తన సత్తా చాటింది. దారా మనోల్లాసిని ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించింది. అలాగే ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు బిటెక్ క్యాంపస్ సెలక్షన్స్లో మంచి ఉద్యోగాలు సంపాదించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్స వం సందర్భంగా ఈ సందర్భంగా ఎ కొండూరు మండలం కంభంపాడు పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ఛైర్మన్ రేవతి బలరామ్ వీరిని అభినందిస్తూ ఆశీర్వదించారు.

## దోమల వల్ల కలిగే వ్యాధులను నివారించండి

### ఇన్చార్జి కమీషనర్ చంద్రశేఖర్

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 14,ప్రభాతవార్త: దోమల వల్ల కలిగే వ్యాధులను నివారణ కోసం ఫ్రైడే డ్రై డే నిర్వహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఇన్చార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ఇందిరా కాలనీ క్రాస్ రోడ్,కృష్ణలంక ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజలను వారి ఇళ్ళల్లో ఉన్న నీటి నిల్వలను




శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డేగా నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని,కూలర్లు,ప్లవర్ వాజులు,పూల కుండీల్లో నీటిని తరచుగా మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బోండా,పాత టైర్లు,ఖాళీ డబ్బాల్లో నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు.ఇంటి కిటికీలు,తలుపులకు దోమతెరలు వాడకం ద్వారా దోమకాటు నుంచి రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ కామేశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్ బలరాం సింగ్,శానిటరీ ఇనస్పెక్టర్లు,మలేరియా సిబ్బంది,ఎఎన్యంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'షీలా' అంత్యక్రియలు

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 14,ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషరేట్లో సుమారు 8 సంవత్సరాల పాటు స్నీపర్ డాగ్గా విశేష సేవలందించి శుక్రవారం అనారోగ్య కారణాలతో పోలీసు డాగ్ షీబా తుది శ్వాస విడిచింది. ఈ నేపథ్యంలో సిపి రాజశేఖరబాబు పోలీసు డాగ్ షీబా మృతి పట్ల




శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు మరణించిన షీబా భౌతిక కాయానికి సిఎస్డబ్ల్యూ డిసిపి ఎస్వివి ప్రసాద్,ఎసిపి కృష్ణంరాజు,హెడ్ క్వాటర్ ఏసిపి ప్రేమ్కుమార్,గార్డు,ఆర్ఐలు,ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు పోలీసు డాగ్ షీబా పార్థివ దేహానికి పూల మాలల వేసి నివాళులర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. షీలా లాబ్రడార్ రిట్రీవర్ జాతికి చెందినది. దీన్ని మంగళగిరి శిక్షణ సెంటర్లో డ్యాగ్ హాండ్లర్ ఏఆర్హెచ్సి-1386,డి.శ్రీనివాసరావు అధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందింది. నగరానికి ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కోసం బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రతాచర్యల్లో చురుగ్గా పాల్గొని,ఎక్స్ ప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలను నిర్వహించింది.

## అనధికార కట్టడాలు నిర్మిస్తే ఉపేక్షించం

### చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 14,ప్రభాతవార్త: అనధికార కట్టడాలు నిర్మిస్తే ఉపేక్షించేది లేదని చీఫ్ సిటీ ప్లానర సంజయ్ రత్నకుమార్ అన్నారు. శుక్రవారం కార్మికనగర్ వద్ద నిర్మిస్తున్న అనధికార కట్టడాలను నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్




లేకుండా కట్టిన కట్టడాలను సిబ్బంది తొలగిస్తున్నారని,అందులో భాగంగా అనధికారికంగా నిర్మించిన షెడ్డును అధికారులు తొలగించారన్నారు. భవన నిరా ్మణం చేసుకోవాలని ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలన్నారు.

## ఘనంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

తిరువూరు, నవంబర్ 14, ప్రభాతవార్త : తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో శుక్రవారం స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఆ క్రమంలో తిరువూరు మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు, బిసి సెల్ రాష్ట్ర మాజీ నాయకులు గంజా కృష్ణమోహన్, మాజీ ఉమ్మడి కృష్ణాజిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తగుండ్ల గోపాలకృష్ణ, బిసి సెల్ మండల నియోజకవర్గ నాయకులు జీడిమల్ల వెంకటేశ్వరరావు, పర్వతం రామారావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కడియాల నాగేశ్వరరావు, గుడిమెట్ల



మోహన్రావు, కెవెల్ రావు, ఇజ్జాడ జగన్నాథం, కుంచం దినేష్, కుంచం చంద్రరావు, యద్దనపూడి రాములు తదితరులు పాల్గొని దేశానికి ఆయన చేసిన సేవలను గూర్చి కొనియాడారు.

# పేకాట, వ్యభిచార గృహాలపై దాడులు

## ఆర్గనైజింగ్ పేకాట,ఆర్గనైజింగ్ వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాలపై టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్14: గుంటూరు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం వారు అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ బృందానికి శుక్రవారం మధ్యాహ్నం సుమారు 02:30 గంటలకు



రాబడిన సమాచారం మేరకు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ తక్కెళ్లపాడు గ్రామ శివారులోని చెరువువద్ద గల ఒక ఇంటిలో ఆర్గనైజింగ్ పేకాట ఆడుతున్న ముఠా పై ఫిరంగిపురం సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించి, పేకాట ఆడుతున్న 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 09 సెల్ ఫోన్లను, 04 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, రూ.6,620/ నగదును, రూ.1,14,500/ విలువైన కానిన్లను సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని వారు తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవులూరు గ్రామంలోని ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆర్గనైజింగ్ వ్యభిచారం నిర్వహిస్తున్నారు అనే సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయంతో ఆకస్మిక దాడి నిర్వహించి ముగ్గురు(03)మహిళలు, ఇద్దరు(02) పురుషులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 06 సెల్ ఫోన్లను సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని,జిల్లాలో అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## చిల్డ్రన్ డే సంబరాల్లో సూఫీ సేవాసదన్ ట్రస్ట్ ఛైర్మన్ ఎస్ఎం ఫైజాన్

ఎ కొండూరు, నవంబర్ 14, ప్రభాతవార్త : సూఫీ సేవాసదన్ ట్రస్ట్ ఛైర్మన్ ఎస్ఎం ఫైజాన్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ తిరువూరు నియోజకవర్గం తిరువూరు పట్టణ టిడిపి



పరిశీలకుడు ఎస్ఎం ఫైజాన్ నవంబర్ 14 బాలల దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపూడిలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పెన్సిళ్లు పండ్లు స్వీట్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసి బాల బాలికలకు విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయటానికి టిడిపి నేతలు, అధికారుల సర్వే

ఎ కొండూరు, నవంబర్ 14, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో 1982న తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికి పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న స్వర్గీయ ఎన్టిఆర్ ఆశయ సాధన కోసం ప్రస్తుత సిఎం చంద్రబాబు పేదవాడి స్వంతింటి కల నిజం చేయడానికి పేద వర్గాలకు కూడు గుడ్డ నీడ కల్పించే దిశగా కొత్తగా కాలనీ గృహాలు మంజూరు కొరకు అర్హులైన పేద లబ్దిదారుల



ఎంపిక ప్రక్రియను గృహ నిర్మాణ అధికారులతో పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కలిసి చీమలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి లబ్దిదారుల జాబితా త ్ య ్ ా రీ ె ్ా ముమ్మరంగా కసరత్తు చేస్తుండటంతో పేద ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. గత వైసిపి పాలన 5ఏళ్లలో ఒక కాలనీ గృహం కూడా రాలేదని ప్రస్తుత సిఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం పేదవాడి స్వంతింటి కల నిజం చేయడం అధికారులు గ్రామాల్లోకి రావడం సర్వే నిర్వహించడం పట్ల ఆయా వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బాలలను నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దుదాం

కారంపూడి, నవంబరు 14 ప్రభాతవార్త: స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ రెవరెండ్ మర్రి అనిల్కుమార్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ



125వ జయంతి సందర్భంగా బాలల దినోత్స వం జరుపుకోవడం చాలా సంతోషం. పిల్లలే నేటి భావి భారత పౌరులన్నారు. ఈ సందర్భంగా నెహ్రూచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ బినోమ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులతో కేకు కట్ చేశారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. బాలల దినోత్స వం సందర్భంగా ఉపాధ్యాయులు నాటకాలు, నృత్య ప్రదర్శనలతో విద్యార్థులను ఆనందపరిచారు. విద్యార్థులకు బాలల దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రాథమిక విద్య విద్యార్థులకు పునాది వంటిది: చాంద్పాషా

విజయపురిసౌత్, నవంబరు 14 ప్రభాతవార్త: విద్య అనేది వ్యక్తి ప్రగతికే కాదు, మొత్తం జాతి నిర్మాణానికి, పురోగతికి కూడా ప్రాథమిక విద్య పునాది వంటిదని ఎన్నారై, బిగ్ హెల్ప్ సంస్థ వ్యవస్థాపక ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ చాంద్పాషా అన్నారు. విజయపురిసౌత్లోని ప్రాథమిక పాఠశాల-2లో సుమారు ఏడు లక్షల యాభై వేల రూపాయలతో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కళావేదికకు వారి తండ్రి షేక్ పాషామియా పేరుతో, ఆడిటోరియానికి వారి తల్లి షేక్ నన్నీబీ



మెమోరియల్ ఆడిటోరియంగా శుక్రవారం చాంద్పాషా ప్రారంభించారు. పాఠశాలలో స్టేజీ, ఆడిటోరియం నిర్మాణం చేపట్టారు. అనంతరం చాంద్పాషా మాట్లాడుతూ విద్య అనేది చాలా విలువైన సంపద అని నేడు కొంతమంది విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని రాబోయే రోజుల్లో ఆ నిర్లక్ష్యంగా ఒక పెను భారంగా మారి వారి జీవితాలను వారి పిల్లల భవిష్యత్తును సైతం ప్రభావితం చేస్తాయని, ఆ నిర్లక్ష్యాన్ని వీడి ఎవరైతే తమ గమ్యాన్ని చేరతారో వారికి బంగారు భవిష్యత్తు బాట వేస్తుందని అన్నారు. చదువుపై మక్కువ కలిగి నిరుపేద విద్యార్థుల కోసం ఎటువంటి సహాయం అయినా మా బిగ్ హెల్ప్ సంస్థ నుండి అన్ని విధాలుగా అక్కున చేర్చుకొని వారి మార్గానికి పునాదుల బాటలు వేస్తూ ఉంటుందన్నారు. అనంతరం మాచర్ల మండల ఎంఈఓ-1 కోట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటారని, బిగ్హెల్ప్ సంస్థలో నన్ను కూడా భాగస్వామిగా చేసినందుకు అభినందనలు తెలిపారు. సాగర్ క్యాంప్-1 ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టి ఎక్కడో అమెరికాలో ఉంటూ కూడా ఈ ఊరి విద్యార్థుల కోసం ఎంతగానో శ్రమిస్తూ నేడు చాంద్పాషా గ్రామ, మండల, జిల్లాలే కాకుండా ఇతర రాష్ట్రాలలో బిగ్ హెల్ప్ అనే సంస్థలు ఏర్పాటు చేసి నేడు వందలాది మంది విద్యార్థులకు ఒక తల్లిగా, తండ్రిగా, మార్గదర్శకుడిగా నిలిచి నేటి సమాజానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి చాంద్పాషా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి.జ్యోతి, రిటైర్డు ఎంఈఓ హరినాథ్బాబా, బిగ్ హెల్ప్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.భాస్కరబాబు, ఎంపీపీఎస్ క్యాంపు-1 హెచ్ఎం మల్లికార్జునరావు, ఎంపీపీఎస్ క్యాంపు-2 హెచ్ఎం కె.పాల్రాజు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శౌరీలు, శాంతిజ్యోతి, శ్రావణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
**'E' Procurement Notice No.33/VMC/CDB/2025-26, Dt.14-11-2025**
Roads, Drain, Culvert, Water supply, Motors, repairs, (Total 33 works)-Est. Amount Rs.426.74 Lakhs.
**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

15-11Pg6exHMNWJQE 10_15-11Pg6exHMNWJQE.qxd 14/Nov/25 11:53 PM Page 1



# సజ్జల శ్రీధర్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:**లిక్కరు స్కామ్ కేసులో డిఫాల్ట్ బెయిల్ కోసం దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపేలా విజయవాడ ఏసిబీ కోర్టును ఆదేశించాలంటూ నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దానిపై విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. ఆ రోజు తగిన నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. డిఫాల్ట్ బెయిలు మంజూరు చేయాలని వేసిన పిటీషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు రిటర్న్ చేయడాన్ని సవాలు చేస్తూ సజ్జల శ్రీధర్ రెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేసిన విషయం తెలిసిందే. న్యాయవాది అభయ్ సిదా ్ధంత్ వాదనలు వినిపిస్తూ...రెగ్యులర్ బెయిలు పిటీషన్లను విచారించాలని, డిఫాల్ట్ బెయిలు పిటీషన్లపై కాదని సుప్రీం కోర్టు

ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో తన పిటీషన్‌పై విచారణ జరపలేదంటూ బెయిలు పిటీషన్‌ను రిటర్న్ చేస్తూ ఏసీడీ కోర్టు గత నెల 29న డాకెట్ ఉత్తర్వులిచ్చిందన్నారు. ఏసీబీ కోర్టు ఏదో ఒక నిర్ణయం ప్రకటించాలి తప్ప విచారణ జరపలేమని పిటీషన్‌ను రిటర్న్ చేయడం తగదన్నారు. పిటీషన్‌కు నంబరు కేటాయించి,విచారణ జరిపేలా ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరారు.

## ఎపిలో హైడ్రో టర్బైన్ తయారీ యూనిట్ నెలకొల్పండి

### కిర్లోస్కర్ ఎండి అలోక్ కిర్లోస్కర్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ (కెబిఎల్) ఎండి అలోక్ కిర్లోస్కర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా హైడ్రో టర్బైన్లు, సౌర పంపింగ్ వ్యవస్థల తయారీ యూనిట్ ను ఎపిలో ఏర్పాటు చేయండి. నీటిపారుదల, మునిసిపల్ నీటి సరఫరా, పారిశ్రామిక వినియోగానికి కీలకమైన వర్టికల్ టర్బైన్ పంపుల కోసం తిశిలో ఒక ప్రత్యేక ప్లాంట్‌ను స్థాపించండి. ఎపి పారిశ్రామిక కారిడార్లలో ముఖ్యంగా విశాఖపట్నం చెన్నయ్ కారిడార్ లో ఐఓటి ఆధారిత మురుగునీటి పంపింగ్ వ్యవస్థ, నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయండి. పారిశ్రామిక, పట్టణ మౌలిక సదుపాయాల కోసం గీలి/నీలీ సర్టిఫైడ్ ఫైర్ పంపులు, పెద్ద వాల్వ్‌లను ఉత్పత్తి చేసే శీశి పంపుల సౌకర్యాన్ని ఏర్పాటు చేయండి. ఎపిలో పారిశ్రామిక క్లస్టర్లు, స్మార్ట్ సిటీలలో భద్రతా వ్యవస్థలకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి లోకేష్ చెప్పారు. అలోక్ కిర్లోస్కర్ మాట్లాడుతూ... తమ సంస్థ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 80దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో తమ సంస్థ కార్యాలయాలు ఉన్నాయని, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.




## ఎపిలో మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పండి

### సాగర్ డిఫెన్స్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాత వార్త** మానవ రహిత సముద్ర వ్యవస్థలు, అటానమస్ వెసల్స్, డిఫెన్స్ సొల్యూషన్స్ లో పేరెన్నికగన్న సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో భేటీ అయ్యారు. 2015లో ఏర్పాటైన ఈ సంస్థ సముద్ర భద్రత, నిఘా, పర్యావరణ పరిరక్షణ కోసం అత్యాధునిక ప్లాట్ ఫాంలను డిజైనింగ్, తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ ను మెరైన్ రోబోటిక్స్, డిఫెన్స్ ఇన్నొవేషన్ లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని అన్నారు. దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు స్వదేశీ సాంకేతికతకు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మెరైన్ రోబోటిక్స్, నావిగేషన్ వ్యవస్థలలో తాము మల్టిపుల్ పేటెంట్లను కలిగి ఉన్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 1057 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో అత్యాధునిక మెరైన్ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పాల్సిందిగా కోరారు. ఎఐ, ఐఓటి, స్వయం ప్రతిపత్తి వ్యవస్థలపై దృష్టిసారించాల్సిందిగా సూచించారు.

## సిఐఐ సదస్సు వేదికగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శ్రీకారం

### వర్చువల్‌గా సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గోయల్ శంకుస్థాపన

### డ్రోన్, స్పేస్ సిటీల్లో పెట్టుబడులకు 6 సంస్థల ఎంఓయు

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో శుక్రవారం వర్చువల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ముఖ్యమంత్రి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీకి శంకుస్థాపన జరుపుకోవడం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్‌ని తామెప్పుడూ అందిపుచ్చుకుంటూనే ఉంటామని... డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం మరింత సాయం చేయాలని సీఎం కోరారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు తీసుకువచ్చేంతలా ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ఇందుకు అవసరమైన డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. క్వాంటం వ్యాలీని జనవరిలో ప్రారంభిస్తున్నామని, అలాగే గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మరోవైపు డ్రోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటికి డిమాండ్ విస్తృతంగా ఉందని, దీనిని ముందుగానే ఊహించి డ్రోన్ సిటీని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి ఆలోచనను కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కొనియాడారు. ఐటీకి గుర్తింపు లేని సమయంలోనే ఐటీ భవిష్యత్‌ను ఊహించి ఆరోజు అవకాశాలను సీఎం చంద్రబాబు అందిపుచ్చుకున్నారని ప్రశంసించారు. ఇప్పుడు డ్రోన్లు, స్పేస్, ఏఐ, క్వాంటం విషయంలోనూ చంద్రబాబు ముందంజలో ఉన్నారని అన్నారు. దేశంలోనే తొలిసారి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను నెలకొల్పిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. దేశం కోసం, రాష్ట్రం కోసం ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు కలిసి కట్టుగా పనిచేస్తున్నారని వెల్లడించారు.



# ఏపిని నాలెడ్జి ఎకానమిగా తీర్చి దిద్దుతాం

## ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ కంపెనీలతో కలిసి పనిచేస్తాం

## సింగపూర్ బృందంతో ఎంఒయులో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** :సింగపూర్ ప్రభుత్వం, సింగపూర్ కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలు నడిపిస్తాయని...ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఏపీ ఉత్సాహంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్‌ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రపంచానికి అభివృద్ధి మోడల్ గా మారిన సింగపూర్ అంటే నాకు అమితమైన అభిమానం. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అద్భుతమైన అభివృద్ధికి కారణం అయ్యాయి. లీక్వాన్యూ లాంటి నేతలు సింగపూర్‌ను అద్వితీయమైన దేశంగా మలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అయ్యాను. ఇప్పుడు మళ్లీ అమరావతిని నిర్మించే భాగ్యం నాకు కలిగింది. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్‌కు ధన్యవాదాలు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నాం. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దుతున్నాం. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. గత ఆరు దశాబ్దాలుగా సుస్థిరమైన ప్రభుత్వం సింగపూర్‌లో ఉంది. ఇప్పుడు భారతదేశం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ప్రధాని మోదీ, ఎన్డీఏపై ప్రజలకు విశ్వాసం ఉంది. బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధించింది" అని సీఎం చంద్రబాబు అన్నారు.అద్భుతమైన ప్రయాణానికి నాంది: నారా లోకేష్ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ సింగపూర్ మధ్య కుదిరిన ఎంఒయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది. రెండో ఛాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు. పాలనలో అపారమైన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోంది. సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఏపీ అందుకునేలా పని చేస్తాం' అని చెప్పారు. ఇక సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి గాన్ సో హాంగ్ మాట్లాడుతూ ఏపీ సింగపూర్ మధ్య బంధం మరింతగా బలపడాలని కోరుంటున్నామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలని ఆకాంక్షి ంచారు. సుస్థిరాభివృద్ధి, డిజిటల్, అర్బన్ గవర్నెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని గాన్ సో హాంగ్ వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విజయవాడ సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ మోడల్‌ను సీఎం చంద్రబాబు విశ్వసిస్తారని.. తాము ఆయన్ను విశ్వసిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. సింగపూర్ హోం మంత్రి షణ్ముగం మాట్లాడుతూ హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మార్చడానికి స్వర్ణాంధ్ర విజన్ చేపట్టడం సంతోషదాయకమన్నారు. సింగపూర్ ఏపీ మధ్య బలమైన బంధం ఉందని... ఏపీలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందని చెప్పారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని షణ్ముగం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకుంటున్న ఒప్పందాలతో ఏపీ

# మహిళలు, బాలల రక్షణ కోసం సహాయ కేంద్రాలు

## 24గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం

- కట్నం కోసం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181కి కాల్ చేయాలి
- యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100కు ఫోన్ చేయాలి

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు,బాలల భద్రత, రక్షణ కోసం సహాయ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు రోజంతా అంటే 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.మహిళల భద్రత, రక్షణ కోసం రోజులో 24 గంటలూ ఆయా కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. గృహహింసకు గురైనా, దాడులు జరిగినా బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ బాధితులకు చేయూతనిస్తారు. మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయొచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వివరాలు నమోదు చేసుకుని బాధితులను ఆదుకునేలా చర్యలు చేపడతారు. కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుంటారు. ఈ క్రమంలో వివిధ రూపాల్లో వారిని బెదిరిస్తే 1930 నంబర్‌ను ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసు అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే బ్యాంకుఖాతా నుంచి నగదు లావాదేవీలను నిలిపేస్తారు. న్యాయస్థానాల్లో కేసులకు సంబంధించి 15100 నంబరుకు ఫోన్‌చేసి న్యాయసేవలు పొందవచ్చు. కోర్టుల్లో న్యాయవాదులను పెట్టుకోలేని మహిళలకు ప్రభుత్వ న్యాయవాది ద్వారా చేయూత నిస్తారు. బాలలతో వెట్టిచాకిరీ చేయించడం, పారిశ్రామిక, కర్మాగారాల్లో పనుల్లో పెడితే వారిని రక్షి ంచేందుకు హెల్ప్‌లైన్ నంబర్ 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే వారిపై ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. మహిళలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జెండర్ రిసోర్స్ కేంద్రాలు (జీఆర్‌సీ)ను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నం జిల్లాలో ఇప్పటికే రావికమతం, నక్కపల్లిలో సేవలు అందిస్తున్నాయి. నర్సీపట్నం, కె.కోటపాడుకు కొత్తగా మంజూరయ్యాయి. మరో మూడు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలున్నాయని అధికారులు తెలుపుతున్నారు. సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటుచేసుకుంటున్న పలు ఘటనలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలత చెందడం, ఎవరికీ చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోతే మానసికంగా కుంగిపోతున్నారు. పోలీసు స్టేషన్ వరకు వెళ్లలేక మిన్నకుండిపోతున్నారు. ఇలాంటి వారందరికీ జీఆర్‌సీతో ఎంతో ప్రయోజనం చేకూరనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా ప్రతినిధులే వీటిని నిర్వహిస్తున్నారు. ప్రత్యేక కమిటీలు బాధిత మహిళలకు దన్నుగా నిలిచి కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తోడ్పాటునందిస్తాయి. కేంద్రాల్లోనే ఒకటి రెండు రోజులు వసతి సదుపాయం కలిస్తారు. మహిళలు, యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

## ఎపిలో సెకండరీశాటిలైట్ ఎండిఎఫ్ యూనిట్ ఏర్పాటు చేయండి

### యాక్షన్ టెసా సిఇఓ వివేక్ జైన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ

**విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త** యాక్షన్ టెసా ఎండి, సిఇఓ వివేక్ జైన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో భేటీ అయ్యారు. యాక్షన్ టెసా భారతదేశంలోని ప్రముఖ ఇంజనీర్డ్ కలప ప్యానెల్ తయారీదారు. 1970లలో స్థాపితమైన ఈ సంస్థ పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్, రసాయనాలు, ఫ్లెక్స్ తయారీ, బొగ్గు మైనింగ్, ఇంజనీర్డ్ కలప ఉత్పత్తులలో విభిన్న కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2025లో రూ.4,865కోట్ల వార్షిక రెవిన్యూ సాధించిన యాక్షన్ టెసా దేశంలో ఎ క్లాస్ నగరాలు, 70శాతం బి క్లాస్ నగరాల్లో పాన్ ఇండియా ఉనికి కలిగి ఉంది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సెకండరీ/శాటిలైట్ ఎండిఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుచేయండి. ప్రస్తుతం సితార్ గంజ్ తయారీ కేంద్రం 7.5లక్షల సిబిఎం సామర్థంతో పనిచేస్తున్నందున, ఎపిలో సెకండరీ యూనిట్ ఏర్పాటుచేస్తే అదనపు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు డిమాండ్ మద్దతునిస్తుందని చెప్పారు. సిఇఓ వివేక్ జైన్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థలో ప్రస్తుతం 2,846మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. 2018లో మేం ఏడోతరం కాంటిరోల్ టెక్నాలజీని విజయవంతంగా ప్రారంభించాం. ఉత్పత్తి వైవిధ్యం కోసం డోమ్ టెక్నాలజీని ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వివేక్ జైన్ తెలిపారు.

# సిఐఐ సదస్సు తొలిరోజు రికార్డ్ స్థాయిలో పెట్టుబడులు

- ఒక్కరోజులోనే అంచనాలను మించి ఎంఓయులు - 365 సంస్థలతో రూ.8,26,668 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు - ఈ ఒప్పందాలతో 13,32,445 మందికి ఉద్యోగావకాశాలు

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** విశాఖలో జరుగుతున్న 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సు తొలిరోజు పెట్టుబడులు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. శుక్రవారం ముఖ్యమంత్రి సమక్షంలో 41 ఒప్పందాలు, మంత్రుల సమక్షంలో మరో 324 ఒప్పందాలు జరిగాయి. మొత్తం 365 కంపెనీలు రూ.8,26,668 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. తద్వారా 12,05,174 ఉద్యోగాలు రానున్నాయి. ఈరోజు వచ్చిన పెట్టుబడుల్లో అత్యధికంగా 121 వాణిజ్య పరిశ్రమల శాఖకు చెందినవే ఉన్నాయి. తర్వాత స్థానంలో ఐటీఈ అండ్ సీ 95, విద్యుత్ రంగానికి చెందిన సంస్థలు 44 రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు చేసుకున్నాయి. సీఐఐ సమ్మిట్ రెండు రోజులు కలిపి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనావేయగా, అందరి అంచనాలను మించి ఒక్కరోజులోనే పెట్టుబడులు రావడం రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టుబడిదారులు పెట్టుకున్న విశ్వాసాన్ని మరోసారి రుజువుచేసింది.

**సిఎం సమక్షంలో 41 ఒప్పందాలు**

సిఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒకేసారి 41 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. ఈ 41 సంస్థలు మొత్తం రూ.3,50,186 కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టనున్నాయి. దీంతో 4,16,290 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. ఎంఓయూ చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జెఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

**సమ్మిట్‌కు ముందురోజు 35 ఎంఓయులు**

సమ్మిట్‌కు ముందు రోజు 35 సంస్థలు రూ.3,65,304 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాయి. 1,26,471 ఉద్యోగాలు రానున్నాయి.

మొత్తంగా గురు, శుక్రవారాలు రెండ్రోజుల్లో రాష్ట్రానికి రూ.11,91,972 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. 400 సంస్థలు పెడుతున్న ఈ పెట్టుబడులతో 13,32,445 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

## అభివృద్ధికి మార్గం పెట్టుబడులే : సిఎం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివృద్ధికి మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్‌వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే,

ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

# సత్యసాయి శతజయంతి వేడుకలకు పెరుగుతున్న భక్తుల రద్దీ

## సుందరంగా ముస్తాబైన పుట్టపర్తి పురవీధులు - ప్రత్యేక ఆకర్షణగా సత్యసాయి లేజర్ షో

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలకు దేశ విదేశాల నుండి భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుండడంతో పుట్టపర్తి పురవీధులు భక్తులతో కి కిటకిటలాడుతున్నాయి. పెరుగుతున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ప్రశాంతి మందిరం వెస్ట్ గెట్, విద్యుత్ సబ్స్టేషన్ పక్కన, చైతన్య జ్యోతి, భక్తులకు వసతి, మరుగుదొడ్లు,త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఉదయం అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు అన్న ప్రసాదాన్ని ఈనెల 13 నుండి 24 వరకు భక్తులకు అందిస్తున్నారు. పుట్టపర్తి పురవీధులు, సత్యసాయి విద్యాసంస్థలు, పరిపాలనా భవనాలు, ప్రధాన రహదారులు రంగురంగుల విద్యుత్ దీప కాంతులతో ప్రకాశిస్తున్నాయి. వివిధ ఆకృతులతో ఏర్పాటుచేసిన స్వాగత తోరణాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. సత్యసాయి వైభవాన్ని తెలుపుతూ చిత్రావతి హారతి ఘాట్లో ప్రదర్శిస్తున్న వాటర్ అండ్ లేజర్ షో వేడుకల్లో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్లోని 10 జోన్ల నుండి వేలాది మంది విదేశీ భక్తులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. హిల్ వ్యూయు స్టేడియంలో 19న జరిగే మహిళ దినోత్సవ వేడుకల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతుండడంతో పటిష్ట బందోబస్తు చర్యలను ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు.రవాణా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల నుండి 300 బస్సులు పుట్టపర్తికి ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మరో 200 బస్సులను పెంచనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 12 ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలందించనున్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు, పార్కింగ్ ప్రదేశాలు, లైటింగ్, చిత్రావతి సుందరీకరణ, రహదారి మరమ్మత్తులను, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులను చేపట్టారు.

తిరుమల తరహాలో పుట్టపర్తి ప్రధాన రహదారుల గుండా సాయిశ్వరాయ విద్మహే అను నామస్మరణ భక్తులలో ఆధ్యాత్మికతను నింపుతోంది. భద్రతా చర్యల దృష్ట్యా 214 నిఘా కెమెరాలు,

డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రముఖ వీణ వాయిద్య కారిని రూపాపనకర్ బృందం అద్భుతమైన సంగీత ప్రదర్శనను నిర్వహించారు.



వాటర్ అండ్ లేజర్ షోలోని ఒక దృశ్యం

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## - 24729 ఓట్ల మెజార్టీతో గెలిచిన నవీన్‌యాదవ్

**జూబ్లీహిల్స్, నవంబరు 13, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించింది. ఆ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్ ఈ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో విజయాన్ని దక్కించుకున్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకోసం 42 టేబుళ్లను ఏర్పాటుచేశారు. మొత్తం నమోదైన 1,94,631 ఓట్లను 10 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించారు. బ్యాలెట్ ఓటింగ్‌లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు 43, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్‌కు 25 ఓట్లు, బీజేపీకి 20 ఓట్లు, నోటాకు 2ఓట్లు పోలయ్యాయి. ఇక షేక్‌పేట డివిజన్ నుంచి ఎన్నికల కౌంటింగ్‌ను ప్రారంభించగా మొదటి రౌండ్ నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కు అధికృత మరింత పెరుగుతూ వచ్చింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యాన్ని ప్రదర్శించ లేకపోయారు. నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, మాగంటి సునీతగోపీనాథ్‌కు 74,259 ఓట్లు, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి 17,061 ఓట్లు పోలయ్యాయి. బీజేపీకి ఇక్కడ డిపాజిట్ గల్లంత య్యింది. దీంతో



నవీన్‌యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఆయనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నవీన్‌యాదవ్ నియోజకవర్గ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజల విజయమని, అభివృద్ధికి, ప్రజాపాలన ప్రభుత్వానికి ఓట్లు వేశారన్నారు

## బాపట్లలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

బాపట్ల,నవంబర్14,ప్రభాతవార్త: సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతురావు అధ్వర్యంలో కోనా కళాక్షేత్రం లో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. సత్యనారాయణ స్వామి వ్రతాలకు భక్తజన సందోహం తో





పోటెత్తారు. ఈసందర్భంగా నెమలికంటి హనుమంతరావు మాట్లాడుతూ గత 15సం లుగా ప్రతి ఏటా కార్తీక మాసం లో శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో విఖనస ఆర్ష ధర్మ పీఠం సౌజన్యం తో బాపట్ల భక్తుల సహకారం తో, పండిత శ్రీమాన్ ముత్తేవి శ్రీనివాస శశికాంత్ గారి పర్యవేక్షణ తో ఈ వ్రతాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది అనూహ్య భక్త జనులతో సుమారు 1000మంది వ్రతం నిర్వహించుకోవడం విశేషమన్నారు. స్వామివారి వ్రతాలకు వచ్చిన భక్తులు అందరికీ విన్నకోట సురేష్ అన్నప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో మేదూరి వెంకట అప్పలాచార్యులు .రొంపిచర్ల కేశవాచార్యులు, మణికంఠ పంగులూరి కౌండిన్య, గూడూరు సాయి వెంకట్, బండి రాంబాబు, కృష్ణ గౌడ్, అంజిరెడ్డి, ప్రశాంత్, యశ్వంత్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## పెన్‌కాక్ సిలాట్ విభాగంలో కానిస్టేబుల్ వీరంకి నరేంద్రకు స్వర్ణం

బాపట్ల,నవంబర్14,ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ కానిస్టేబుల్ వీరంకి నరేంద్రను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ అభినందించారు. గోల్డ్ మెడల్ సాధించిన



నరేంద్ర జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసారు. 2025 అక్టోబర్ 8 నుండి 16వ తేది వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్ పట్టణంలో షేర్‌ఏకాశ్మీరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025లో పెన్‌కాక్ సిలాట్ విభాగంలో వీరంకి నరేంద్ర సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. ఎస్పీ గారు అతడిని ప్రత్యేకంగా అభినందించి మెడల్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025లో పెన్‌కాక్ సిలాట్ విభాగంలో గోల్డ్ మెడల్‌ను సాధించడం అభినందనీయమన్నారు. గతంలో 2018, 2024, 2025ల్లో జాతీయ స్థాయిలో జరిగిన పలు క్రీడా పోటీలలో పాల్గొని పెన్‌కాక్ సిలాట్ విభాగంలో మెడల్స్ సాధించాడన్నారు. 2025 మేలో జరిగిన 13వ జాతీయ స్థాయి పెన్‌కాక్ సిలాట్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం, 2024లో జరిగిన సెకండ్ ఆల్ ఇండియా పెన్‌కాక్ సిలాట్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం, 2018లో 3వ ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించాడని తెలిపారు. రాబోయే రోజులలో మంచి తర్ఫీదు పొంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ విభాగంలో క్రీడల పట్ల మక్కువ ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాక మానసిక ప్రశాంతతకు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. క్రీడల వలన ఒత్తిడిని సునాయాసంగా అధిగమించవచ్చునన్నారు.

## చందోలులో గ్రంథాలయ వారోత్సవాలు



పిట్టలవానిపాలెం,నవంబర్14,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రంథాలయం నందు 58వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి కొడాలి మస్తాన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గౌరిదేవి విజయ కుమారి మునీర్ హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరిదేవి విజయ కుమారి, మునీర్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర భారతదేశానికి తొలి ప్రధానమంత్రిగా, గొప్ప స్వాతంత్ర్య పోరాట నాయకుడని విద్యార్థులకు తెలియపరిచారు . ఈ కార్యక్రమానికి పి.శ్రావణి, షేక్ ఉన్నిస, అమిదుల్లా ఖాన్, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో చోరీ



పిట్టలవానిపాలెం,నవంబర్14,ప్రభాతవార్త: పిట్టల వానిపాలెం మండలం బివి పాలెం గ్రామంలో ఉన్నటువంటి అపూర్వ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో గురువారం రాత్రి దొంగలు నగదు అపహరించారు.ఈ సందర్భంగా ఏజెన్సీ మేనేజర్ మాట్లాడుతూ రాత్రి గుర్తు తెలియని దొంగలు గ్యాస్ కార్యాలయంలోని తలుపులు పగలగొట్టి కార్యాలయంలో ఉన్న సరుగులో ఉన్నటువంటి 10000 రూపాయలను దొంగిలించుకుని వెళ్ళినారని అపూర్వ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం మేనేజర్ చందోలు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

## కబడ్డీలో విద్యార్థిని ప్రతిభ



రేపల్లె,నవంబరు 14,ప్రభాతవార్త: పట్టణంలోని డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మండలం స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు.డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికై మొదటి స్థానంలో నిలిచారు.జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానం సాధించారు.విజేతలను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మలు అభినందించటం తమ విద్యాసంస్థకు గర్వకారణమని కరస్పాండెంట్ కె.అవర్ణ, ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్ పేర్కొన్నారు.శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు క్రీడలలోనూ ప్రోత్సహిస్తున్నామన్నారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తేనే సంపూర్ణ విద్యావంతులుగా గుర్తింపు పొందుతారని అవర్ణ, మహేష్ లు స్పష్టం చేశారు.

## గ్రంథాలయాలను వినియోగిస్తే ఉపకారవేతనాలు



రేపల్లె, నవంబరు 14, ప్రభాతవార్త: విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉపకారవేతనాలు అందజేస్తామని గ్రంథాలయ అధికారి శివరామకృష్ణ ప్రకటించారు.శుక్రవారం మండలంలోని నల్లూరుపాలెంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.ముందుగా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వి.సుబ్బారావు పూలమాల వేసి నెహ్రూ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పి.శివకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయానికి ఎక్కువ రోజులు హాజరై చదువుకున్న వారికి ఈ నెల 20వ తేదీ ఉపకారవేతనాలు అందజేస్తామని చెప్పారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన జి.అమృత,వి.సంజన,జి.అవంతికలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నిరంజన్ బాబు,వై.వి.రామకృష్ణ, గ్రంథాలయ కమిటీ సభ్యుడు డి.ప్రభాకర్,పి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి




రేపల్లె,నవంబరు 14, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి ద్వారా వస్తున్న సమస్యలతో పాటు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రేపల్లె ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఎదుట ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రేపల్లె డిపో కార్యదర్శి ఎన్. వి.సాగర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం ద్వారా అనేక రకాలైన సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు.బస్సుల కొరత, ప్రయాణికుల రద్దీ వలన బస్సులు మొరాయిస్తున్నాయని, సిబ్బందిని బాధ్యులను చేయటం విచారకరమని ఆయన విమర్శించారు.అక్రమ సస్పెన్షన్లు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.1/2019 సర్క్యులర్ ప్రమాణాలను అమలుచేయాలని,సిబ్బందిపై దాడులు అరికట్టాలని,పనిగంటల పెంపును ఆపాలని, వెంటనే 11 వేల మంది సిబ్బందిని నియమించాలని,విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీకే అప్పగించాలని, అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ధర్నా చేశారు.ఈ నిరసన ఎ.సత్యనారాయణ,సురేష్,నాగేశ్వరరావు,ప్రసాద్, దుర్గారావు, సుబ్బారావు,భాస్కరరావు, సాంసన్, బసవరాజు,రత్నరాజు, సిఐటియు నాయకులు వై.కిషోర్, కె.ఆశీర్వాదం,డి.అగస్టిన్ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు



రేపల్లె,నవంబరు 14,ప్రభాతవార్త: రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం బాలల దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రీస్కూల్ పిల్లల కోసం లెమన్ స్పూన్ రేస్, రన్నింగ్ రేస్, మ్యూజికల్ చెయిర్స్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఒ మారుపూడి సుచిత్ర, సూపర్వైజర్లు హిమబిందు, రాధిక, అంగన్వాడీ కార్యకర్తలు శిరీష,దుర్గ,తల్లులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే పిల్లలకు సత్ప్రవర్తన నేర్పాలి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: పిల్లలకు చిన్న వయసులోనే దేశభక్తి, గురుభక్తి, దైవభక్తి నేర్పించాలని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షుడు బేతాల ఝాన్సీ రాణి సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం లిటిల్ జెమ్స్ విద్యాశ్రమ్‌లో వివిధకార్యక్రమాలు నిర్వహించారు.




ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ పిల్లలన్నా, పువ్వులన్నా చాచా నెహ్రూకు చాలా ఇష్టమన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులు అని అలాంటి పిల్లలను సక్రమమైన పద్ధతిలో పెంచాలన్నారు. చాచా నెహ్రూ చెప్పిన విధంగా నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. తొలుత జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిల్లలకు వివిధ రకాల స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సుభాషిణి, స్వర్ణపురి మహిళాక్లబ్ కోశాధికారి నిర్మలాదేవి, పి.శ్రీలక్ష్మి, ఎం.అమరేశ్వరీ, ఎం.శబలాదేవి, బి.నాగమంజరి, పరాశరం శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది చంద్రమౌళేశ్వరరావుకు ఘన నివాళి



పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: స్థానిక సివిల్ కోర్టులో శుక్రవారం ఇటీవల మృతి చెందిన సీనియర్ న్యాయవాది కోటంరాజు శేష చంద్రమౌళేశ్వరరావుకు నివాళులర్పిస్తూ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి మాట్లాడుతూ న్యాయవాద వృత్తికి శక్తివంచన లేకుండా పనిచేసిన వారిని సమాజం గుర్తుంచుకొంటుందన్నారు. చంద్రమౌళేశ్వరరావు కూడా సుమారు 50సంవత్సరాలపాటు న్యాయవాద వృత్తిని నిర్వహించడంతోపాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆర్గనేజషన్లకు న్యాయ సలహాదారుగా ఉన్నారంటే ఆయన వృత్తిలో ఎంత అంకితభావంతో పనిచేశారో అర్థమవుతుందన్నారు. ఇంతటి పటిమ కలిగిన సీనియర్ న్యాయవాదులను నేటి తరం న్యాయవాదులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పనిచేసి ఈ ప్రాంత న్యాయవాదుల కోసం సేవలందించిన వ్యక్తి ఎన్నటికీ చిరస్మరణీయులేనన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, న్యాయవాదులు ఎఆర్‌కెస్టీ సాయి, మగ్బుల్‌బేగ్, మునిపల్లె పాండురంగ విఠల్‌ప్రసాద్, న్యాయవాద గుమాస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్ గెలుపు బిజేపిపై విశ్వాసానికి ప్రతీక

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: బీహార్‌లో ఎన్డీయే కూటమి విజయదుందుబి మ్రోగించడం భారతీయ జనతాపార్టీపై విశ్వాసానికి ప్రతీక అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. బీహారులో భారీ మెజార్టీతో ఎన్డీయే కూటమి గెలుపొందిన నేపథ్యంలో బిజెపి శ్రేణులు



స్థానిక ఐలాండ్ సెంటర్‌లో స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. దేశాన్ని పాలించగలిగిన శక్తి, సత్తా ఒక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి ఉందన్న విషయాన్ని ఈ దేశ ప్రజలు మరొక్కసారి రుజువు చేశారన్నారు. బిజెపి మొదటి నుంచి ఆధిక్యాన్ని కనబరస్తూ ఎగ్జిట్ పోల్ సర్వేలను కూడా చిత్తు చేసిందన్నారు. దేశానికి నరేంద్రమోడి వంటి బలమైన నాయకత్వాన్ని ప్రజలు కోరుకొంటున్నారన్నారు. బీహార్ ఎన్నికలతో దేశానికి ఎవరిపాలన అవసరమో అర్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో కలపాల విజయలక్ష్మి, గురుబాలు, ఆరె వెంకట్రావు, గండు శ్రీనివాసరావు, భట్టిప్రోలు రామకృష్ణ, మొగిలిపువ్వు సాంబశివరావు, తోట జనార్ధనరావు, గోవాడవెంకటకృష్ణారావు తదితరులున్నారు.

## శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇత్తడి శ్రీనివాసులుకు మునిసిపల్ కమీషనర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఉద్యోగోన్నతి పొందిన ఇత్తడి శ్రీనివాసులును పలాస కమిషనర్‌గా బదిలీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇత్తడి శ్రీనివాసులును అభినందించారు. పలాస కమిషనర్‌గా ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మెప్పును, మద్దతు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాలతో, బొకేతో, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మునిసిపల్ డిఈ వెంకయ్య, పట్టణ ప్రణాళికాధికారి రఘురామ్, పట్టణ సర్వేయర్ శ్రీనివాసరాజు, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, లక్ష్మీనారాయణచౌదరి, అలపర్తి చంద్రమోహన్, లాడెన్, యరసాని శ్రీరామమూర్తి, యన్నం నాయుడు,తోటకూర నరేష్, తదితరులున్నారు.

## రేపు అగ్నిగుండంలో అయ్యప్పల పాదయాత్ర

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: స్థానిక జీబీసి రోడ్డులో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ మణికంఠస్వామి వారి దేవాలయంలో ఈ నెల 16వ తేదీ రాత్రి 10.30గంటలకు అగ్నిగుండంలో అయ్యప్పల పాదయాత్ర కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటి అధ్యక్షుడు యేపూరి కుమారస్వామి తెలిపారు. ఆదివారం సాయంత్రం 6గంటలకు అయ్యస్వామి పడిపూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అధునాతన పరిశోధనలను విస్తృత పరచండి

### ఐసీఎంఆర్ ఎన్ఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్

ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో బ్రెయిన్ ల్యాబ్ ప్రారంభం

మంగళగిరి, నవంబరు 14, ప్రభాతవార్త: దేశ ప్రయోజనాలకు దోహదపడే ఆధునాతన పరిశోధనలను యూనివర్సిటీలు విస్తృత పరచాలని చెన్నైలోని ఐసీఎంఆర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్



ఎపిడెమియాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్ సూచించారు. శుక్రవారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మనోజ్ వర్సిటీలోని ఈసీఈ విభాగం ఏర్పాటు చేసిన నూతన బయోమెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నెట్వర్క్ (బ్రెయిన్) లేబొరేటరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పరిశోధనా విద్యార్థులు, రీసెర్చ్ రంగంలో ఉన్న ప్రొఫెసర్లకు పలు సూచనలు చేశారు. దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన బ్రెయిన్ లేబొరేటరీని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం విశేషముంటూ, యూనివర్సిటీలో పెరిగిన పరిశోధనలకు ఇది తార్కాణమని కొనియాడారు. ఈ సందర్భంగా లేబొరేటరీ కో ఆర్డినేటర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కేఏ సునీత లేబొరేటరీలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పరీక్షలు, విశ్లేషణల గురించి వివరించారు. ప్రధానంగా గెయిట్ ల్యాబ్ పనితీరు, దాని ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా వివరించారు. లేబొరేటరీలో ఉన్న బయోమెకానిక్స్, బయో సిగ్నల్స్, కంప్యూటింగ్ యూనిట్ల గురించి విశదీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్ ట్రిమ్మర్ క్లాసిఫికేషన్ పరీక్షలను స్వయంగా పరిశీలించారు. పార్కిన్సన్, ఆర్థో ఆర్థరైటిస్, కార్డియో వాస్క్యులర్ వంటి వ్యాధులతో బాధపడే వారికి జరిపే పరీక్షల గురించి పరిశోధనా విద్యార్థులు వివరించారు. రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో బ్రెయిన్ లేబొరేటరీని ఏర్పాటు చేశామని, విద్యార్థుల పరిశోధనలకు ఇది ఎంతగానో ఉపయుక్తంగా మారుతుందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధనల సామర్థ్యాన్ని మరింత మెరుగు పరిచెందుకు యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ గణేష్ కుమార్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్లు డాక్టర్ సీవీ టమి, డాక్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు..

## పుస్తకాలే శక్తి - బాలలే భవిష్యత్తు శిల్పులు

మంగళగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త: మంగళగిరి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలు మంగళగిరిలోని రాజీవ్ సెంటర్ గుర్రం జాషువా భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.కే. జూనియర్ కళాశాల లెక్చరర్ డాక్టర్ ఎన్. ఆనందరావు నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య



చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపేది వారి విజన్‌నేనని పేర్కొన్నారు. డిస్కవరీ ఆఫ్ ఇండియా గ్రంథకర్త జవహర్‌లాల్ నెహ్రూ దేశ అభివృద్ధికి సైంటిఫిక్ టెంపర్ అత్యవసరమని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదే భావాన్ని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా శాస్త్రీయ దృక్పథంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం, సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



## విష్ణు సహస్రనామంతో సర్వసుఖాలు

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: విష్ణు సహస్రనామం పఠించడం, పారాయణ చేయడం వల్ల సర్వసుఖాలు కలుగుతాయని శ్రీ కోదండ రామాలయం ధర్మకర్తల మండలి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక నేతాజీనగర్‌లోని శ్రీ కోదండ రామాయలంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ విష్ణు సహస్రనామాన్ని పఠించారు. భక్తులందరికీ కార్తీక వన సమారాధన సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ళు మంజూరు చేస్తాం



పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ళు మంజూరు చేస్తామని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొట్టమొదటి సారిగా పట్టణంలో 138మందికి ఇల్లు కట్టుకోవడానికి అనమతి పత్రాలను అందజేసినట్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకమార్ చెప్పారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఇంటి మంజూరు పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులం, మతం,పార్టీ చూడకుండా ఇళ్ళు మంజూరు చేస్తామన్నారు. పట్టణంలో వున్న పేదలను దృష్టిలో ఉంచుకొని 2,399మందికి మంజూరు అనుమతులు తీసుకొచ్చామన్నారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, డిఇ వెంకయ్య, నాయకులు వడ్రాణం మార్కండేబాబు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, కత్తుల రవికిరణ్, యరసాని శ్రీరామమూర్తి, యన్నం నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాలలు చదువుకోవాలని ఆకాంక్షించిన ఘనత నెహ్రూదే

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: భారతదేశాభివృద్ధి చదువు ఒక్కటే సరైన మార్గమని, బాలలు, యువకులు విద్యను అభ్యసించాలని ఆకాంక్షించిన ఘనత భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకే చెందుతుందని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవ




వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత విద్యాసంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేయడంతోపాటు తల్లిదండ్రులను కూడా సముచితంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్‌లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: పట్టణంలోని ఐలాండ్ సెంటర్లోని అన్న క్యాంటిన్‌ను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజన సౌకర్యాలను పరిశీలించారు. అల్పాహారం చేస్తున్న ప్రజలను ఆహారపదార్థాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ అన్నా క్యాంటిన్ పరిసరాల్లో ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని, ప్రజలకు పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలోంచి పుట్టి అన్నా క్యాంటిన్లు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేదల ఆకలిని తీరుస్తున్నాయన్నారు. కేవలం రూ.5కే పోషకాహార భోజనం అందిస్తూ ఆహార భద్రతలకు కొత్త నిర్వచనంగా నిలుస్తున్నాయన్నారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతోపాటు తాగునీరు అందించే ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నాణ్యతలో ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, మునిసిపల్ డిఇ వెంకయ్య, నాయకులు కార్యకర్తలున్నారు.

## ఛలో కార్మిక సదస్సును జయప్రదం చేయండి




పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: ఈ నెల 16వ తేదీన గుంటూరులో జరిగే భవన నిర్మాణ కార్మిక సదస్సును జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు కోరారు. సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. గుంటూరులో జరిగే సదస్సుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, పెద్దిరాజు, హెబ్రీజర్‌బాబు, బ్రహ్మం, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## కాపు విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: పేద కాపు విద్యార్థుల చదువుకు ఆర్థిక పరిస్థితి అడ్డుకాకూడదనే ఉద్దేశంతో కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు కాపు సేవా సమితి నిర్వాహకుడు చందు




వెంకటేశ్వరరావు చెప్పారు. స్థానిక సాయి దివ్య ఫంక్షన్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి పాసై ఆపై విద్యార్హత కలిగి ఉండి ఈ సంవత్సరం విద్యను కొనసాగిస్తున్న విద్యార్థులు కాపు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు 2024-2025విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా ఉపకారవేతనాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. తులసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ తులసి రామచంద్రప్రభు చేతుల మీదుగా వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన కాపు విద్యార్థులు 30రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గస్థాయిలో ఈ ఉపకారవేతనాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. పొన్నూరు మండల విద్యార్థులు తహశీల్దార్ కార్యాలయం ఎదురు ఉన్న నాగార్జున టైప్ ఇనిస్టిట్యూట్‌లో, చేబ్రోలు మండల విద్యార్థులు గ్రంథాలయం ఎదురుగా ఉన్న పతంజలి ఆరోగ్య కేంద్రంలో, పెదకాకాని విద్యార్థులు మెయిన్‌రోడ్డులోని ఓంసాయి ఆటోమొబైల్స్‌లో సంప్రదించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఆయా ఇనిస్టిట్యూట్‌లోనే అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెం:6305986905, 9949989918, 9849364160,9949935136 సంప్రదించాలన్నారు. సమావేశంలో చింతల నాగశ్రీనివాసరావు, కొండపల్లి భావనారాయణ, వడాలవెట్టి నాగమల్లేశ్వరరావు, వల్లంశెట్టి శ్రీధర్ తదితరులున్నారు.

## అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం


### -రూ.42.48లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: పట్టణాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని పలువార్డుల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. మొదటి నుంచి కూడా అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం ప్రభుత్వమని ప్రజలు నమ్ముతున్నారని, అదేవిధంగా ప్రభుత్వం కూడా భారీగా నిధులను కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందన్నారు. ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని ముందుకు నడుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.4వ వార్డులో రూ.16,50లక్షలతో, 5వ వార్డులో రూ.12.28లక్షలతో, 30వ వార్డు తెలగపాలెంలో రూ.13.70లక్షల నిధులతో నిర్మాణం చేసి సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, తోట ప్రసాద్, యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్, వడ్రాణం మార్కండేయబాబు, ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.

## మాలెమ్మ తల్లికి జలాభిషేకం



పొన్నూరు, నవంబరు 14,ప్రభాతవార్త: మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మాలెమ్మ తల్లికి శుక్రవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కడవలు, బిందెలతో నీటిని తెచ్చి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. గ్రామస్తులంతా ఐకమత్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం సాయంత్రం దేవాలయం ఆవరణలో కార్తీక దీపోత్సవం, కర్పూర జ్యోతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. కర్పూర జ్యోతి కార్యక్రమంలో గ్రామంలోని భక్తులందరూ తప్పనిసరిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటి సభ్యులు కోరారు.

# 'వై నాట్ 300' స్టార్స్‌కు గుడ్ బై



## సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రక్షాళన

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతో ఫ్యాన్స్ చాలా అప్‌సెట్ అయ్యారు. వైనాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. ఇక ప్రస్తుతం వచ్చే 2026 సీజన్ కోసం డిసెంబరులో వేలం జరగనున్న దృష్ట్యా హైదరాబాద్ ఫ్రాంచైజీ దృష్టి పెట్టింది. ఈ నెల 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తమకు అవసరం లేని ప్లేయర్లను వదులుకునేందుకు వై నాట్ 300 సిద్ధమైంది. సన్‌రైజర్స్ తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు, హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా తదితరులను వదులుకోవాలని నిర్ణయించింది. షమీని రూ.10 కోట్లు పెట్టి కొన్నప్పటికీ, కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ.3.20 కోట్లుపెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్ కూడా అంతే. ఇక రూ.2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపా రెండు మ్యాచ్‌లు ఆడేసరికి గాయం బారిన పడి ఇంటికి వెళ్లపోయాడు. అలాగే రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్‌ను వదిలించుకోవాలనే దిశగా హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెన్రిచ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి కేవలం టి20 లీగ్స్ మాత్రమే ఆడుతున్నాడు. పెద్దగా ఫామ్‌లో కూడా లేడు. దీంతో క్లాసెన్‌ను వదిలేసి రూ.23 కోట్లను అకౌంట్‌లో వేసుకోవాలనే ఉద్దేశంలో సన్‌రైజర్స్ ఉంది. ఒక వేళ మళ్లీ వేలంలో క్లాసెన్‌ను రూ.15 కోట్లకు సొంతం చేసుకున్నా రూ.8 కోట్లు మిగులుతాయి. వీరితో పాటు, వేలంలోకి వదిలేసే జాబితాలో హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), జీషన్ అన్సారి (రూ.40 లక్షలు), ప్యాట్ కమిన్స్ (రూ.18 కోట్లు), ట్రావిస్ హెడ్ (రూ.14 కోట్లు), అభిషేక్ శర్మ (రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ.11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ.1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్ (రూ.1 కోటి), కమిందు మెండీస్ (రూ.75 లక్షలు), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ.కోటి), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), ఇషాన్ మలింగా (రూ.1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ.30 లక్షలు) ఉన్నారు.



## అనుపమకు వరల్డ్ స్నూకర్ కిరీటం

**న్యూఢిల్లీ:** ఐబిఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ కిరీటాన్ని దక్కించుకున్న తొలి భారతీయ మహిళగా అనుపమ రామచంద్రన్ నిలిచింది. దోహాలో శుక్రవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో అనుపమ రామచంద్రన్ 3-2తో హాంకాంగ్‌కు చెందిన ఎన్‌జి ఆన్ యాని ఓడించి భారతదేశపు మొట్టమొదటి మహిళల ఐబిఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈమెతో జరిగిన పోటీలో 23 ఏళ్ల అనుపమ ఒత్తిడిలో కూడా ఖచ్చితత్వాన్ని ప్రదర్శించింది. నిర్ణయాత్మక ఫ్రేమ్ 60-61 వద్ద బ్యాలెన్స్ చేయబడినప్పుడు, ఆన్ యీ ఒక బ్లాక్‌ను మిస్ చేసింది. దీంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అనుపమ చివరి లైఫ్‌లైన్‌ను సాధించింది. ప్రారంభ ఫ్రేమ్‌లో ఓడిపోయిన తర్వాత, ఆమె మ్యాచ్‌ను 1-1తో సమం చేసింది, కానీ త్వరలోనే ఆమె మళ్లీ వెనుకబడి పోయింది. నాల్గవ ఫ్రేమ్‌లో ఆమె 29 బ్రేక్‌తో నిర్ణీత స్కోరు సాధించింది. అనుపమ మూడుసార్లు తనను తాను స్నూకర్ చేసింది. ప్రత్యర్థి అవకాశాలను తిరిగి నియంత్రణలోకి తెచ్చుకుంది. ఆన్ యీ పాట్‌లో ఆకుపచ్చ, గోధుమ, నీలం మరియు గులాబీ రంగులతో 25 పాయింట్లు మిగిలి ఉండగా 61-42తో ఆధిక్యంలో ఉంది. కానీ చివరి బ్లాక్‌లో ఊహించని మిస్ మ్యాచ్‌ను మలుపు తిప్పి అనుపమ చారిత్రాత్మక విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో అనుపమ 3-1తో స్వదేశీయురాలు కీర్తన పాండియన్‌ను ఓడించగా, ఆన్ యీ హాంకాంగ్‌కు చెందిన సో మాన్ యాన్‌ను 3-0తో ఓడించింది.

## ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా అంకిత

### ధీరజ్‌కు పురుషుల రికర్వ్ టైటిల్



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన అంకిత భకత్ ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల రికర్వ్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కోసం భారత పురుష ఆర్చర్లు 18 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికారు. బంగ్లాదేశ్‌లో శుక్రవారం జరిగిన ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో రికర్వ్ ఆర్చరీలో భారతదేశపు తొలి వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా అంకితా భకత్ ఢాకాలో చరిత్ర సృష్టించింది. ఆమె ఫైనల్లో పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత దక్షిణ కొరియాకు చెందిన నామ్ సుహ్యోన్‌ను 7-3 తేడాతో ఓడించి, మహిళల రికర్వ్ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించింది. ఇక కాంస్య పతక పోరులో దీపికా కుమారికి ఇది మరో ఎదురుదెబ్బ, తోటి దేశస్థురాలు సంగీత చేతిలో షూట్‌ఆఫ్‌లో మరో మ్యాచ్ ఓడిపోయింది, దీంతో సంగీత కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు, పురుషుల రికర్వ్ ఫైనల్‌లో రాహుల్‌ను ఓడించి, ధీరజ్ బొమ్మదేవేరా మొట్టమొదటి పురుష రికర్వ్ వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక పురుషుల రికర్వ్ జట్టు దక్షిణ కొరియాపై చారిత్రాత్మక విజయం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. యశ్‌దీప్ భోగే, అతాను దాస్‌చ రాహుల్ త్రయం షూటాఫ్‌లో టాప్ సీడ్ దక్షిణ కొరియాను 54 తేడాతో ఓడించి, భారత్‌కు 18 ఏళ్ల పురుషుల రికర్వ్ టీమ్ స్వర్ణ పతక కరువును అధిగమించింది..

## 159కే కుప్పకూలిన సౌతాఫ్రికా

### తొలి రోజు 37 రన్స్‌తో టీమిండియా



**న్యూఢిల్లీ:** రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా తొలి రోజు సౌతాఫ్రికా స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. భారత బౌలర్ల దెబ్బకు 159 పరుగులకు సౌతాఫ్రికా కుప్పకూలింది. ఇక తొలి రోజు ముగిసే సమయానికి టీమిండియా ఒక వికెట్ నష్టపోయి 37 పరుగులు చేసింది. కోల్‌కతా వేదికగా తొలి టెస్ట్ మొదటి రోజు శుక్రవారం భారత్ బౌలర్లు చెలరేగడంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైంది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, ర్యాన్ రికెల్టర్ వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడటంతో తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించింది. క్రీజులో సెట్ అయిన ఈజోడీని జస్‌ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేయగా, మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా, టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించడంతో 4 వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ తొలుతే 3 బంతుల వ్యవధిలో సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దీంతో మార్క్‌రమ్ (31), వియాన్ మల్డర్ (24), ర్యాన్ రికెల్టన్ 23), టోనీ డీ జోర్జి (24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. తదుపరి టీమిండియా బ్యాటింగ్‌లో ఎడమచేతివాటం పేసర్ మార్కో జాన్సెన్‌పై ఓపెనర్ చెలరేగడంతో, ప్రారంభంలోనే భారత్ యశస్వి జైస్వాల్‌ను కోల్పోయింది. యశస్వి(12) విఫలమైనా, రాహుల్ 59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులోఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు.

## మాస్టర్స్ జపాన్‌లో.. సెమీఫైనల్స్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** భారత్ షట్లర్ లక్ష్య సేన్ కుమామోటో మాస్టర్స్ జపాన్‌లో సత్తా చాటుతున్నాడు. అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను వరుస గేమ్‌లలో ఓడించాడు. జపాన్‌లోని కుమా మోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్య సేన్ శుక్రవారం సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను కేవలం 40 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-17 తేడాతో ఓడించాడు. రెండు నెలల తర్వాత అతడు టూర్‌లో తన తొలి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. లక్ష్య ఈ మ్యాచ్ ప్రారంభంలో ఆధిపత్యం చెలాయించాడు. తన దూకుడు ఆటతో ర్యాలీలను శాసిస్తూ ప్రారంభ ఆటను 21-13తో సునాయాసంగా ముగించాడు. కానీ రెండవ గేమ్ ఆట మధ్యలో విరామం కావడానికి ముందు స్కోర్లు 9-9తో సమమయ్యాయి. ఆ తర్వాత అతడు వరుసగా 6 పాయింట్లు గెలుచుకుని భారీ ఆధిక్యాన్ని సంపాదించాడు. అయితే, లోహ్ తన ఆశలను కోల్పోకుండా, కొన్ని కఠినమైన పాయింట్లను సాధించి 17-18 వద్ద లోటును ఒకే పాయింట్‌కు తగ్గించాడు. కానీ ఆ తర్వాత లక్ష్య మళ్లీ ఊపును మార్చుకుని చివరి మూడు పాయింట్లను లాక్కొని మ్యాచ్‌ను గెలిచాడు. ప్రస్తుతం వరల్డ్ టూర్ ర్యాంకింగ్స్‌లో 13వస్థానంలో ఉన్న లక్ష్య ఈ ఫలితంద్వారా కొన్ని స్థానాలు ఎదగడానికి సహాయ పడుతుంది. లక్ష్య 3-2 తేడాతో హెడ్ టు హెడ్ ఆధిక్యంలో ఉన్నాడు. కాగా తదుపరి ఈ నెల 15న జరిగే సెమీఫైనల్‌లో హోమ్ ఫేవరెట్ కెంటా నిషిమోటోతో తలపడతాడు, ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఆరవ సమావేశం అవుతుంది.

# ఈక్విటీ సూచీలకు బీహార్ ఎన్నికల జోష్

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో ఈక్విటీ సూచీలు లాభాలతో ముగిశాయి. ఓట్ల లెక్కింపు రోజంతా కొనసాగడంతో, సూచీలు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 84.11 పాయింట్లు లాభపడి 84,562.78 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 30.90 పాయింట్లు పెరిగి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పుడు, బీహార్ ఎన్నికల ఫలితాలపై నెలకొన్న అనిశ్చితితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముందురోజు ముగింపు 84,478.67తో పోలిస్తే, సెన్సెక్స్ 84,060.14 వద్ద నష్టాలతో మొదలై, ఒక దశలో 400 పాయింట్లకు పైగా పడిపోయింది. ఎన్డీఏ భారీ మెజారిటీ సాధిస్తుందన్న అంచనాలు బలపడటంతో మార్కెట్లలో సానుకూల వాతావరణం ఏర్పడింది. రోజు కనిష్ఠ స్థాయి నుంచి సూచీ ఏకంగా 550 పాయింట్లకు పైగా పుంజుకుని లాభాల్లోకి మళ్లింది. భారత మార్కెట్లు ఈరోజు రోలర్‌కోస్టర్ సెషన్‌ను చవిచూశాయి. బెంచ్‌మార్క్ సూచీ నిఫ్టీ పదునైన కదలికలను ప్రదర్శించింది. మొదటి అర్ధభాగంలో కీలకమైన 26,000 స్థాయిని పరీక్షించినప్పటికీ, ఆ తర్వాత ఒత్తిడికి గురైందని మార్కెట్ నిపుణులు అంచనాలు వేసారు. రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన బీహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రోజంతా మార్కెట్లలో అస్థిరత కొనసాగింది. రంగాలవారీగా చూస్తే మిశ్రమ స్పందన కనిపించింది. ఐటీ, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి నెలకొనగా, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 135 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 95 పాయింట్లు, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 317 పాయింట్లు లాభపడ్డాయి. మరోవైపు, నిఫ్టీ ఐటీ 378 పాయింట్లు, నిఫ్టీ ఆటో 143 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ షేర్లలో టాటా మోటార్స్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఎస్‌బీఐ, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎయిర్‌పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, ఎన్టీపీసీ ప్రధాన లాభాల్లో నిలిచాయి. కాగా, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టాటా మోటార్స్ పీవీ, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా నష్టాలను చవిచూశాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీ 68 పాయింట్లు లాభపడింది. కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడింది. డాలర్ ఇండెక్స్ 99.20 వద్ద స్థిరంగా ఉండటంతో రూపాయికి స్పష్టమైన దిశానిర్దేశం లభించలేదు. అమెరికాలో షట్‌డౌన్ కారణంగా కీలక డేటా విడుదల కాకపోవడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల మిశ్రమ కార్యకలాపాలు, దేశీయ సంస్థల నిరంతర కొనుగోళ్ల కారణంగా రూపాయి ఒకేశ్రేణిలో కదలాడింది. ముడిచమురు ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. డబ్ల్యూటీఐ ధర 60 డాలర్లపైన నిలదొక్కుకుంటే, రానున్న రోజుల్లో రూపాయిపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం రూపాయి 88.45-88.95 శ్రేణిలో కదలాడొచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది విశ్లేషించారు.

## దిగివచ్చిన టోకు ధరల సూచీ, ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ, నవంబరు 14:** టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో మైనస్ 1.21శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులు, పప్పుదినుసులు, కూరగాయల ధరలు దిగిరావడంతో ద్రవ్యోల్బణం మొత్తం దిగివచ్చింది. వీటికితోడు తక్కువ ఇంధన ధరలు,తయారీ రంగ ఉత్పత్తులధరలు తగ్గడం కూడా ఇందుకు తోడయింది. టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 0.13శాతంగా ఉంది. గత ఏడాది అక్టోబరులో 2.75శాతంగా నమోదయింది. ముడి చమురు, సహజవాయువు, విద్యుత్, ఖనిజ వనరులు నూనెలు, తయారీరంగ బేసిక్ మెటల్స్ వంటి వాటిధరలు భారీగా దిగివచ్చాయి. టోకుధరల సూచీ ప్రకారం ఆహార ఉత్పత్తుల ధరలు అక్టోబరులో 8.31 శాతానికి చేరాయి. సెప్టెంబరులో 5.22శాతం ఉన్నవి అక్టోబరులో పెరిగాయి. ఉల్లి పాయలు, ఆలు గడ్డలు, కూరగాయలు, పప్పుదినుసులు వంటివి కొంత ధరలు తగ్గాయి. కూరగాయలు ధరలు అక్టో బరులో 34.97శాతంగా ఉన్నాయి.

సెప్టెంబరులో 24.41శాతం ఉంటే అక్టోబరులో 34.97శాతం గా ఉన్నాయి. పప్పుదినుసుల పరంగా 16.50 శాతం, ఆలుగడ్డలు, ఉల్లిపాయలపరంగా 39.88శాతం, 65.43శాతంగా ఉన్నాయి. ఇక తయారీ రంగ ఉత్పత్తులపరంగా 1.54శాతానికి దిగివచ్చింది. ఇంధనం విద్యుత్‌ల పరంగాచూస్తే ప్రతికూల ద్రవ్యోల్బణం ఉంది. 2.55 శాతంగా ఉంది. అంతకుముందునెలలో 2.58శాతం ఉంది. జిఎస్టీరేట్ల హేతుబద్ధీకరణ తర్వాతనే ద్రవ్యోల్బణం దిగివస్తోందని చెపుతున్నారు. రిటైల్, టోకు ధరల ద్రవ్యో ల్బణాలు తగ్గడంతో ఇపుడు ఆర్బీఐ వడ్డీరేట్లు తగ్గించాల్సిన తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి.

## క్షీణించిన విదేశీ కరెన్సీ ఖజానా

**ముంబయి, నవంబరు 14:** భారత విదేశీకరెన్సీ నిల్వల ఖజానా వరుసగా మూడో వారంలో కూడా స్వల్పంగా క్షీణించింది. 2.699 బిలియన్ డాలర్లు తగ్గి 687.034 బిలియన్ డాలర్లకు చేరింది. ఈనెల ఏడో తేదీతో ముగిసిన వారానికి సంబంధించి ఆర్బీఐ ఫోరెక్స్ నివేదిక విడుదల చేసింది. అంతకుముందు వారంలోనే 5.623 బిలియన్ డాలర్లుక్షీణించి 689.733 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రస్తుత వారంలోకూడా అదే



తీరు కనిపించింది. విదేశీ కరెన్సీ ఆస్తుల పరంగా 2.454 బిలియన్ డాలర్లు క్షీణించా 562.137 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువలంటే విదేశీ కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటివి అమెరికా డాలర్లతో మారకం విలువలను గమనిస్తారు. ఇక బంగారం నిల్వలు కూడా 195 మిలియన్ డాలర్లు క్షీణించి 101.531 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్‌రైట్స్(ఎస్‌డిఆర్)కూడా 51 మిలియన్ డాలర్లు క్షీణించి 18.594 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్‌వద్ద భారత్ రిజర్వు స్థాయి స్థిరంగా 4.772 బిలియన్ డాలర్లవద్దనే కొనసాగిందని ఆర్బీఐ వెల్లడించింది.



## టోల్‌ప్లాజా రోడ్డు కేసులో అనిల్ అంబానికి మరోసారి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ,నవంబరు 14:**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రిలయన్స్‌గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానికి మరోసారి సమన్లు జారీచేసారు. ఈనెల 17వ తేదీ ఫెమా కేసుకు సంబంధించి మళ్లీ ఈడీ అధికారులముందు హాజరుకావాలని ఆదేశించారు. వాస్తవానికి శుక్రవారం ఆయన హాజరుకావాల్సి ఉండగా ఈడీ కార్యాలయానికి వెళ్లలేకపోయారు. అయితే వర్చువల్‌గా వాంగ్మూలం ఇస్తామన్న అనిల్ అభ్యర్థనను ఈడీ తిరస్కరించింది. 66 ఏళ్ల అనిల్ అంబాని ఈడీ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెపుతున్నారు. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం పరిధిలో ఆయన నిధులు దుర్వినియోగం చేసారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. జైపూర్ రీన్‌గస్ హైవేప్రాజెక్టుకు సంబంధించి ఈ దర్యాప్తు సాగుతోంది. అంతకుముందు ఈడి ఈకేసులో 7500 కోట్ల విలువైన అనిల్ అంబాని ఆస్తులును జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలోజప్తుచేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా ఈ ప్రాజెక్టులో 40 కోట్లు నిధులు బదలాయించిందన్న ఆరోపణలతో ఉంది. నిధులు సూరత్ కేంద్రంగా ఉన్న డొల్లకంపెనీలకు బదలాయించి ఆపై దుబాయికి వెళ్లాయి. ఈ దర్యాప్తులోనే అంతర్జాతీయంగా హవాలా నెట్‌వర్క్ 600 కోట్లకుపైగా మళ్లింపు జరిగిందని ఆరోపణలునానయి. వివిధ వ్యక్తులను అరెస్టు చేసిన ఈడీ వారినుంచి సాక్ష్యాలు సేకరించింది. ఈ ఫెమాకేసు 15 ఏళ్లనాటిది. ఈ అంశం ఒక రోడునడ కాంట్రాక్టరుకు చెందినదిగా తెలుస్తోంది. 2010లో రిలయన్స్ ఇన్‌ఫ్రా ఇపిసి కింద జెఆర్‌టోల్‌రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టుపొందింది. దేశీయ కాంట్రాక్టు, ఎలాంటి విదేశీ కరెన్సీ నిధులు ఇందులోలేవు. జెఆర్‌టోల్‌రోడ్డు 2021కే పూర్తి అయింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాతోనే ఉంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాలో అంబాని బోర్డుసభ్యుడు కూడా కాదు. 15 ఏళ్లపాటు కంపెనీలో ఉన్నా ఆయన నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గామాత్రమే ఉన్నారు. 17వేల కోట్ల బ్యాంకు మోసాలకు సంబంధించి ముందు ఒకసారి ఈడీ ముందుకు హాజరయిన సంగతి తెలిసిందే.

## వెయ్యిలోపు ఉత్పత్తులపై ఫ్లిప్‌కార్ట్‌కు జీరో కమిషన్




**ముంబయి, నవంబరు 14:** ఈకామర్స్ రెండో అతిపెద్దసంస్థ ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ రేట్‌కార్డ్‌ను సవరించింది. మరిన్ని ఉత్పత్తులను తమ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చేందుకుగాను వెయ్యి రూపాయల విలువలోపు ఉన్న ఉత్పత్తులకు ఎలాంటి కమిషన్ తీసుకోవడంలేదని ప్రకటించింది. 1000 లోపు ఉత్పత్తులపై జీరోకమిషన్ విధానం అమలుచేస్తామని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. అంతేకాకుండా వ్యయ నిర్మాణక్రమాన్ని కూడా మరింత సరళీకృతం చేస్తామని, చిన్న మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను మరిన్ని ఈ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చుకునేదిశగా ఈ ఏర్పాట్లు చేసినట్లు సంస్థ ప్రకటించింది. తన పరిధిలోని షాప్సీ విభాగానికి కూడా ఈ సడలింపులు వర్తిస్తాయని వెల్లడించింది. అన్ని శ్రేణుల్లోని ధరల ఉత్పత్తులకు వెయ్యిలోపు వాటికి హైపర్ వాల్యూ సెగ్మెంట్‌లో కూడా వీటిని పరిగణన లోనికి తీసుకుని విక్రేతలకు సడలింపులు ఇచ్చినట్లుతేలింది. ఈ విధానం వల్ల ఇటు బయ్యర్లు, ఇటుఉత్పత్తిదారులకు కూడా ఎంతోమేలు జరుగుతుందని, 30శాతం వరకూ ఆదా అవుతుందని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ ఉపాధ్యక్షుడు సాకైత్ చౌదరి తెలిపారు.

## ఇన్ఫీ బైబాక్ రిటైల్ ఇన్వెస్టర్లకు పండగే..




**బెంగళూరు, నవంబరు 14:** దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ ప్రకటించిన రూ. 18,000 కోట్ల షేర్ బైబ్యాక్ రికార్డుతేదీ తేదీ క్రమంలో ఇన్ఫోసిస్ షేరు నష్టాల్లోకి వెళ్లింది. ఇన్ఫీఒక్కో షేరుకు 18 శాతం మేర అధికంగా చెల్లించి రూ.1800చొప్పున కొనుగోలు చేస్తోంది. ఇన్ఫోసిస్ చరిత్రలోనే అతిపెద్ద షేర్ బైబ్యాక్ కావడంతో ఇన్వెస్టర్లు ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలనే దానిపై నిపుణులు కీలక సూచనలు చేశారు. ఇన్ఫోసిస్ బైబ్యాక్ కోసం నవంబర్ 14ను రికార్డ్ తేదీగా నిర్ణయించారు. అంటే టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ నిబంధన ప్రకారం నవంబర్ 13 లోపు కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ బైబ్యాక్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హత ఉంటుంది. నవంబర్ 14 లేదా ఆ తర్వాత కొనుగోలు చేసిన షేర్లు బైబ్యాక్‌కు అర్హత ఉండదు. మొత్తం రూ.18,000 కోట్లు విలువైన 10 కోట్ల షేర్లను ఒక్కో షేరుకు రూ. 1,800 చొప్పున వెచ్చించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరపై సుమారు 18 శాతం అధికంగా చెల్లిస్తోంది. ఈ బైబ్యాక్ అనేది టెండర్ ఆఫర్ పద్ధతిలో జరుగుతుంది. అర్హులైన వాటాదారులు తమ షేర్లను కంపెనీకి విక్రయించడానికి అవకాశం ఉంటుంది. బైబ్యాక్ షేర్లలో 15 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు అంటే రూ.2 లక్షల కంటే తక్కువ విలువైన షేర్లు ఉన్నవారి కోసం రిజర్వ్ చేశారు. రిటైల్ ఇన్వెస్టర్లలకు యాక్సెప్టెన్సీ నిష్పత్తి, ఇతర కేటగిరీల కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రమోటర్ల నాన్‌పార్టిసిపేషన్. నందన్ నీలేకని, నారాయణ మూర్తి, సుధామూర్తి వంటి ప్రమోటర్లు ఈ బైబ్యాక్‌లో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నారు. దీని వల్ల కూడా రిటైల్ ఇన్వెస్టర్ల యాక్సెప్టెన్సీ నిష్పత్తి మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే 18 శాతం అధికంగా ఉండటం వలన బైబ్యాక్‌లో అంగీకరించిన షేర్ల వరకు రిటైల్ ఇన్వెస్టర్లకు తక్షణ ప్రీమియం లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14